# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 27 నవంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 66 | వెల: రూ.6 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరలో కార్యరూపం

### హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్




**హైదరాబాద్, నవంబర్ 26 (నినాదం):** చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ..మిగతా 2లో

# గ్రామాలకు పల్లె పండుగ 2.0

## రూ. 6787 కోట్లతో అభివృద్ధి.. ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్

'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు.

- అమరావతి, నవంబర్ 26 (నినాదం)





2



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అఖిల భారతీయ సంపర్క్ ప్రముఖ్ రామ్ లాల్‌జీతో ఉండవల్లి నివాసంలో లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ

## గ్రీవెన్స్‌పై ఎమ్మెల్యేల అలసత్వం

### 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు

#### నారా లోకేష్ సంచలన నిర్ణయం

**అమరావతి, నవంబర్ 26 (నినాదం):** తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో-ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో, 10 రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని, అంతకు ముందు అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో-ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక ..మిగతా 2లో



## 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే..

### 2029లో మళ్లీ మేమే వస్తాం

### వైసీపీ నేతలు రాసిపెట్టుకోండి

### రాజోలు గడ్డపై పవన్ సవాల్

ప్రజా క్షేత్రంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రావడం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నేతలపై మండిపడ్డారు. రాజోలులో పల్లె పండుగ 2.0 పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

- అమరావతి, నవంబర్ 26 (నినాదం)

వైసీపీ వాళ్ల బూతులు మారడం లేదు. వాళ్ల బుద్ధి మారడం లేదు. 2029లో మళ్లీ మేమే వస్తాం. అంతు తేలుస్తాం. అని సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకుల తీరుపై పిఠాపురంలో ఒకసారి మాట్లాడాను. మరోసారి చెబుతున్నాను.. నోరుంది కదా అని ఇష్టానుసారం పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. 2029లో మళ్లీ మేము వస్తామని కలలుకంటున్న వైసీపీ బ్యాచ్ కు రాజోలు గడ్డ నుంచి ఒకటే చెబుతున్నాం... మీరు రారు. అలాంటి ఆశలు పెట్టుకోకండి. అవి జరగవు. రాష్ట్రంలో మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. "జెన్ జి" యువత ఆలోచనల్లో చాలా మార్పు వచ్చింది. అబద్ధపు హామీలుతో వారిని మోసం చేయలేము. బీహార్ ఎన్నికల్లో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపినా ఆర్జేడిని ఓడించారు. మునుపటి తరంతో పోల్చుకుంటే జెన్ జి యువత చాలా భిన్నం. సంక్షేమ పథకాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటే కుదరదు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేసి చూపించాలి. ఉపాధి కల్పించాలి. సంక్షేమ పథకాలు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగైతేనే నిజమైన ..మిగతా 2లో



## రెండో రోజు జగన్ బిజీబిజీ

### పులివెందుల పర్యటన

#### ఉదయం నుంచి సాయంత్రం వరకు వరుస కార్యక్రమాలు

**కడప, నవంబర్ 26 (నినాదం):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పులివెందుల పర్యటన రెండవ రోజు బిజీబిజీగా సాగింది.. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యకర్తలను కలవటం× పరామర్శించటం.. భరోసా ఇవ్వటం.. అండగా ఉంటామని చెబుతూ పూర్తి చేశారు.. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా పలువురు పార్టీ నేతలకు సంబంధించిన వివాహ వేడుకలకు హాజరైన జగన్ వధూవరులను ఆశీర్వదించారు.. మార్గం మధ్యలో ప్రజలను ..మిగతా 2లో

## అమరావతిలో 'మాక్ శాసనసభ'

### అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు



అమరావతి, నవంబర్26 (నినాదం): చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చింది. నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ..మిగతా 2లో

## 28న అమరావతికి నిర్మలా సీతారామన్

### పలు నూతన భవనాలకు శంకుస్థాపన



**అమరావతి, నవంబర్ 26 (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు.. వివిధ సంస్థల ఆఫీసులు కూడా రెడీ అవుతున్నాయి.. ఇక, ఆర్బీఐ సహా పలు జాతీయ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు కూడా అమరావతిలో రానున్న రోజుల్లో తమ కార్యకలాపాల నిర్వహణ కోసం సిద్ధం అవుతున్నాయి.. వాటికి అనుగుణంగా ఇప్పుడు కొత్త భవనాలను నిర్మించనున్నారు.. 28న రాజధాని అమరావతిలో పర్యటించనున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. రాజధాని అమరావతిలో ఆర్‌బిఐ సహా 25 జాతీయ, ప్రయివేట్, ప్రభుత్వ రంగ బ్యాంక్‌లకు సంబంధించిన నూతన భవనాలకు ..మిగతా 2లో



## తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26 (నినాదం): రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజునే తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు అయింది. రుద్రంగి మండలంలోని రూపులా తండాలో సర్పంచ్ పదవికి జవహర్ లాల్ నాయక్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అక్కడ ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. 2

## కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం



### దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు 2

అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు

19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం

రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్

కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్

## అవినీతి అనకొండ రేవంత్



### మున్సిపాలిటీల విలీనం దారుణం

#### మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆర్

**వరంగల్, నవంబర్26 (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. అధికారాన్ని ..మిగతా 2లో




## రవి సినిమాలు పైరసీ చేయలేదు

### ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్!

### విచారణలో కీలక విషయాలు వెల్లడి

హైదరాబాద్,నవంబర్26 (నినాదం): తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. 2



## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరలో కార్యరూపం

**మొదటి పేజీ తరువాయి...**

ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది. సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు. దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

## 28న అమరావతికి నిర్మలా సీతారామన్

**మొదటి పేజీ తరువాయి...**

శంకుస్థాపన చేయనున్నారు.. అన్ని బ్యాంకులకు ఒకేసారి శంకు స్థాపన చేయనున్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్..ఇక, నిర్మలా సీతారామన్ పర్యటన నేపథ్యంలో.. జ=ణూ ప్రధాన కార్యాలయం వద్ద సభా వేదిక ఏర్పాటు చేయనున్నారు.. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారాయణ, నారా లోకేష్ హాజరుకానున్నారు. ఇప్పటికే వివిధ బ్యాంకులకు భూ కేటాయింపులు చేసింది జ=ణూ.. బ్యాంకులతో పాటు.. అధికారుల నివాస భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు.. ఇప్పటి వరకు కేవలం ఏపీ ప్రభుత్వం భవనాలు మాత్రమే నిర్మాణం జరుగుతుండగా.. ఇప్పుడు అన్ని ప్రధాన బ్యాంక్ కార్యాలయాల నిర్మాణం ప్రారంభం కాబోతుంది.. ఈ నేపథ్యంలో అమరావతిలో ఆర్థిక కార్యకలాపాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వం.. ముందుకు సాగుతోంది..

## గ్రీవెన్స్‌పై ఎమ్మెల్యేల అలసత్వం

**మొదటి పేజీ తరువాయి...**

అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది మంగళగిరి ప్రజా దర్బార్‌కు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచి పోకూడదన్నారు. వారికి ప్రాధాన్యత, గౌరవం ఇవ్వడం మా బాధ్యత. ఈ బాధ్యతను తానే తీసుకుంటానన్నారు. అని చెప్పుకొచ్చారు. జోనల్ కో-ఆర్డినేటర్లు డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథి కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని, పెన్షన్ పంపిణీ స్వచ్ఛ అంధ్రా కార్యక్రమాలు, క్యాడర్ రివ్యూలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై వివరణాత్మక రిపోర్టులు సమర్పించాలని, నాయకత్వం రివ్యూ చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కారం కావాలని నారా లోకేష్ భావిస్తున్నారు. అయితే చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. దానివల్ల వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలు చెప్పుకునేందుకు నారా లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నప్పుడు వస్తున్నారు.

## రవి సినిమాలు పైరసీ చేయలేదు

**మొదటి పేజీ తరువాయి...**

ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు. మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్‌ల ద్వారా చట్టవిరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్స్ , తమిళ్ ఎంవీ ద్వారా పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్ డీ క్వాలిటీలోకి మార్చి ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్‌ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్‌ను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎన్‌జలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజిస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు. కంటెంట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఈ మొత్తం వ్యవస్థను నడిపించేందుకు ఔట్ సోర్సింగ్ టీమ్ ఏర్పాటు చేసినట్లుగా నిర్ధారించారు. ఇలా వీళ్లెవరికీ రవితో సంబంధాలు లేవు. ఎవరెవరు, ఎక్కడి నుంచి ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపించాడు. ఐబొమ్మ వెబ్ సైట్‌లోకి వెళ్లి సినిమా లింక్‌పై క్లిక్ చేయగానే వెంటనే యూజర్స్ ను గేమింగ్ యాప్, బెట్టింగ్ యాప్‌లకు రీడైరెక్ట్ చేసేలా బప్పం, ఐబొమ్మ పైరసీ వెబ్ సైట్లను డిజైన్ చేశాడు. అలా యూజర్ ఎంగేజ్మెంట్ ఆధారంగా బెట్టింగ్, గేమింగ్ యాప్ కంపెనీలు రవికి డబ్బులు చెల్లించేవి. లక్ష వ్యూవర్స్‌కు ఇంత మొత్తంలో డబ్బు చెల్లించేలా ముందుగానే మాట్లడుకునేవాడు. అలా ఆయా కంపెనీల నుంచి వచ్చిన డబ్బును ఇండియాలో తన బ్యాంక్ అకౌంట్‌కు మళ్లించేవాడు. అలా వచ్చిన డబ్బును వచ్చినట్లు మంచినీళ్లలా విదేశీ పర్యటనల కోసం ఖర్చు చేసేవాడట. ఇలా పైరసీ సినిమాలు మాత్రమే కొనలేదుకానీ, మిగతా చట్టవిరుద్ధమైన గేమింగ్ యాప్ ప్రమోషన్‌లతో కోట్లు దండుకోవడం నిందితుడి కొంపముంచింది.

# గ్రామాలకు పల్లె పండుగ 2.0

**మొదటి పేజీ తరువాయి...**



బహిరంగసభలో మాట్లాడారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామన గుర్తుచేశారు. గత ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు.

## 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే

**మొదటి పేజీ తరువాయి...**

అభివృద్ధి. ఎక్కువ శాతం ప్రజలు సంక్షేమం అవసరం లేని పరిస్థితిలో ఉండాలన్నారు. స్వయం శక్తి మీద నిలబడే భారతదేశం కావాలి. ఎవరికి తలవంచని యువ భారతం కోరుకుంటున్నానన్నారు. సమాజం పట్ల... దేశం పట్ల... మన సంస్కృతి పట్ల బాధ్యతగా ఉంటేనే ఎవరికైనా ప్రశ్నించే హక్కు వస్తుంది. రాజ్యాంగ దినోత్సవం నాడు ఒకటే సందేశం ఇస్తున్నాను. యువత సమాజం పట్ల బాధ్యతగా నిలబడితేనే రాజకీయ నాయకులను నిలదీసే హక్కు ఉంటుంది. ప్రజాస్వామ్యాన్ని గౌరవించని నాయకులను ఉపేక్షించను. అది జనసేన నాయకులైనా సరే అని స్పష్టం చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారుని అన్నారు.

# అమరావతిలో 'మాక్ శాసనసభ'

**మొదటి పేజీ తరువాయి...**



ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హోరాహోరీగా సాగాయి. ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్ అధికార, ప్రతిపక్షాలకు సమానమని, సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు. దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు. స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హోం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు. అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు. అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత-సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులకు శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై మరుపురాని అనుభూతిని అందించింది.

# రెండో రోజు జగన్ బిజీబిజీ

**మొదటి పేజీ తరువాయి...**

కలుస్తూ సమస్యలను తెలుసుకుని అధైర్యపడొద్దని వారికి భరోసా ఇచ్చారు జగన్.. అనంతరం అరటి రైతుల వద్దకు వెళ్లిన జగన్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. రెండవ రోజు కూడా సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులను ఆయన కలిశారు.. పులివెందుల చుట్టుపక్కల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి యోగక్షేమాలు తెలుసుకుని భరోసా కల్పించారు..
బాహ్మణపల్లెలో అరటి తోటలను పరిశీలించిన అనంతరం అరటికి మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న రైతులతో జగన్ ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం మీడియాతో జగన్ మాట్లాడారు.. పంటల కోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంపై రైతుల్లో ఆందోళన నెలకొంది.. గత ప్రభుత్వ హయాంలో అరటి సాగులో కేంద్రం నుంచి అవార్డు తీసుకున్న రాష్ట్రం మనది.. అలాంటి పరిస్థితి నుంచి రాష్ట్రంలో రైతన్నల పరిస్థితి ఎందుకు ఇంతలా దిగజారింది.. 18 నెలల చంద్రబాబు హయాంలో 16 సార్లు రకరకాల విపత్తులు సంభవించాయన్నారు.. చంద్రబాబు హయాంలో ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చింది సున్నా.. ఒక్కసారైనా ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చారా? అని ప్రశ్నించారు.. ఏ రైతుకు కూడా 16 సార్లు విపత్తు సంభవించినా ఇన్సూరెన్స్ లేదు అని మండిపడ్డారు జగన్..అదే, వైసీపీ ప్రభుత్వం ఇన్సూరెన్స్ ద్వారా రైతును ఆదుకునే పరిస్థితి ఉండేది అన్నారు జగన్.. సబ్సిడీ విత్తనాలు లేవు. ఎరువులు బ్లాక్లో కొనుగోలు చేయాల్సి వచ్చింది.. తొలిసారి రైతులు యూరియాను బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సి వచ్చింది.. వైసీపీ హయాంలో రైతు భరోసా ద్వారా కష్టకాలంలో ఉన్న రైతన్నను ఆదుకున్నాం.. చంద్రబాబు ప్రభుత్వం అన్నదాత సుఖీభవలో ఇవ్వాల్సిన మొత్తం నిలిపివేశారని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వంలో అరటి పంటకు నష్టం వాటిల్లితే పట్టించుకునే నాథుడు లేదు.. గతంలో ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చేశాం.. అరటి మాత్రమే కాదు, మిర్చీ, పొగాకు, చీని, పసుపు ఇలా ప్రతీ పంటకు గిట్టుబాటు ధర లేదు.. చంద్రబాబు మనిషే కాదు.. చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతోంది.. త్వరలోనే చంద్రబాబు ప్రభుత్వం బంగాళాఖాతంలో కలుస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు జగన్.. మొత్తం మీద జగన్ పులివెందుల పర్యటనకు మంచి స్పందన లభించిందని పార్టీ శ్రేణులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..

## తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు

**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ఏకగ్రీవ నిర్ణయానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి మద్దతు తెలపడంతో పోటీ అవసరమే లేకుండా పోయింది. జవహర్ లాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎంపికైన వెంటనే తండా అంతటా టపాసులు కాల్చి వేడుకలు జరుపుకున్నారు.గ్రామస్థులంతా కలిసి సంబరాలు చేసుకుంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. తన విజయంపై స్పందించిన సర్పంచ్ జవహర్ లాల్ నాయక్.. గ్రామ ప్రజలు చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పంచాయతీ పరిధిలో అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తండా అభివృద్ధి, ప్రాథమిక సౌకర్యాల మెరుగుదల, ప్రజల కోరికలను నెరవేర్చడం తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.

# కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం

### కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్



న్యూఢిల్లీ,నవంబర్ 26 (నినాదం): దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం.ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ (=జ్రూవీ) పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

## అవినీతి అనకొండ రేవంత్

**మొదటి పేజీ తరువాయి...**

వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది' అన్నారు.'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకువచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూములిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. 'హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, బొందలగడ్డలకు, ఇల్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదాహరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూములను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి 'అవినీతి అనకొండ' అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక

**పార్టీకి ద్రోహం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**అభివృద్ధి మనది.. ప్రారంభం కాంగ్రెస్ పార్టీది**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం)** కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, పార్టీకి ద్రోహం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మాజీ మం త్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం, దీక్షా దివాస్ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి మనది ప్రారంభం కాంగ్రెస్ పార్టీదని, ఓట్ల కోసమే మహిళలకు చీరలు పంపిణీ చేశారని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలని ఆయన కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ లో 42శాతం బిసి లకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆశలు కల్పించి బిసి లకు నమ్మకద్రోహం చేసిందని, మొత్తంగా బిసిలకు 17శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని, కొన్ని జిల్లాలలో బిసిలకు 3నుంచి 4శాతం రిజర్వేషన్లు అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు కేసీఆర్ హ యాంలో జరిగిన అభివృద్ధి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో విఫలమైన విషయాలను స్పష్టంగా వివరించాలని కోరారు. ప్రతి ఓటరు ను కలసి మహిళకు రూ. 2500, వృద్ధులకు రూ. 4 వేల పించన్లు, రైతులకు బోనస్, రైతు భరోసా, రైతు రుణ మాఫీ, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, తులం బంగారం, కేసీఆర్ కిట్లు, ఆటో కార్మికులకు రూ. 15 వేలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రావడం లేదని ప్రజలకు గుర్తు చేయాలని కోరారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న నాయకులను అభ్యర్థులుగా ఎంపిక చేయాలని, కార్యకర్తల అభిప్రాయం మేరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని అన్నారు. మహిళకు చీరలు ఇచ్చి ఓటు వేయాలని ప్రభుత్వం అడుగుతుందని, ఈ మోసపూరిత మాటలు నమ్మొద్దని, హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరారు.

**దీక్షా దివాస్ ఘనంగా నిర్వహించాలి**

కేసీఆర్ ప్రాణాలు ఫణంగా పెట్టి దీక్ష పూనుకున్న నవంబర్ 29 రోజు దీక్షా దివాస్ ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాక ముందు జరిగిన ఉద్యమం, కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించిన విషయాలను ప్రజలకు, నవ యువకులకు తెలిపే విధంగా వేడుకలు ఉండాలని నిరంజన్ రెడ్డి కోరారు. దీక్షా దివాస్ స్ఫూర్తితో స్థానిక సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సమావేశంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, నాగం తిరుపతి రెడ్డి, వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్, పి.రమేష్ గౌడ్, కె.మాణిక్యం, వనం రాములు, వేణు యాదవ్, వెంకటస్వామి, బి.బాలరాజు, రాళ్ళ కృష్ణయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు కృష్ణా నాయక్, రఘుపతి రెడ్డి, సామ్యా నాయక్, కర్రెస్వామి, దిలీప్ రెడ్డి, సేనాపతి, గంధం పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె రవి, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, గులాం ఖాదర్ ఖాన్, స్టార్ రహీమ్, జాత్రు నాయక్, షేక్ జహంగీర్, దేవర్ల నరసింహ, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, చెన్నారం రమేష్, సాయి యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజ్యాంగ స్ఫూర్తితోనే సమర్థవంతమైన ప్రజాసేవ

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం) :** భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి సూచించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కార్యాలయంలో పోలీసులు, అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులను కల్పించడమే కాక సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చట్టాలను రూపొందించిందని పేర్కొన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ అనే పవిత్ర లక్ష్యాల కోసం ఉన్న పోలీస్ వ్యవస్థకు రాజ్యాంగమే మార్గదర్శకమని చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తి ఆధారంగా ప్రతి పోలీసు అధికారి విధులు నిర్వర్తించినప్పుడే సమాజ అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ మరింత బలపడుతుందని అన్నారు. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచే భారత ప్రజాస్వామ్య వ్యవస్థ వెనుక రాజ్యాంగమే ప్రధాన శక్తి అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ నాయక్, పోలీసు కార్యాలయం ఏఓ సునంద, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయాలతో మానసిక ప్రశాంతత

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు..**

**అంగరంగ వైభవంగా శ్రీ.ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట ..**



**సుల్తానాబాద్, నవంబర్ 26 (నినాదం):** దేవాలయాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు స్పష్టం చేశారు. బుధవారం సు ల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని శాస్త్రి నగర్లో సాయిరి పద్మ మహేందర్ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్య ప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు పూ ర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు తదుపరి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయరమ ణారావు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్ర మంలో అయ్యప్ప ఆలయ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వామి భ క్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యస్‌జీఎఫ్ రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్, నవంబర్ 26(నినాదం) :** ఈ నెల 27 నుండి 29 వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా లోని యస్ కె 8 స్పోర్ట్స్ అకాడమీ లో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 5 వ తరగతి కి చెందిన అనిత బిష్ణోయ్ అండర్-11(బాలబాలికల) విభాగంలో, 6 వ తరగతి కి చెందిన సునిత బిష్ణోయ్ అండర్-14 (బాల బాలికల) విభాగంలో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన బాల బాలికల ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అనిత, సునిత లు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వియుయం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు భవానీ, నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయుడు సరిగొమ్ముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేసెక్టమీ ఆపరేషన్లకు ప్రత్యేక వైద్య శిబిరాలు



**జమ్మికుంట, నవంబర్ 26(నినాదం) :** జనాభాను నియంత్రించడంలో పురుషులను భాగస్వామ్యం చేస్తూ డిఎంహెచ్ఓ ఆదేశానుసారం ఈ నెల 28 నుంచి డిసెంబర్ 4 వరకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట సివిల్ హస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ నెల28,29డిసెంబర్1న జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి లో , డిసెంబర్ 2,4 న, హుజురాబాద్ దవాఖానలో పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ప్రత్యేక వైద్య శిబిరం ఉందన్నారు. కేవలం 5నిమిషాలలో ఆపరేషన్ పూర్తి చేస్తామని ఎటువంటి సందేహాలు అవసరం లేదని పురుషులు నిర్భయంగా వచ్చి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఎల్బీనగర్‌లో ప్రభుత్వ అంబులెన్స్ నిర్లక్ష్యం: స్థానికుల ఆగ్రహం

**అత్యవసర అంబులెన్స్ మరమ్మతుల పేరుతో వారం రోజులుగా నిలిపివేతపై విమర్శలు**




**గోదావరిఖని నవంబరు 26 ( నినాదం):** గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన అత్యవసర అంబులెన్స్ ఎల్బీనగర్ లో గత వారం రోజులుగా నిలిపివేయబడటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. అత్యవసర సేవలకు ఉపయోగపడాల్సిన అంబులెన్స్‌ను స్వల్ప మరమ్మతుల పేరుతో రోజుల తరబడి పక్కకు పెట్టడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొందరగా పూర్తిచేయాల్సిన చిన్నపాటి వెల్డింగ్ మరమ్మతులు చేపి యాల్సి ఉండగా, ఎవరు పట్టించుకోవడంతో ఆలస్యమవుతున్నాయంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అత్యవ సర పరిస్థితి ఏ సమయంలోనైనా ఏర్పడే అవకాశం ఉండగా, అంబులెన్స్ సేవల్లో లేకపోవడం ప్రాణాపాయానికి దారితీయవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన వాహనాలు ఇలాగే నిర్లక్ష్యంగా పక్కకు పెట్టడం అనైతికమని, వెంటనే మరమ్మతులు పూర్తి చేసి అంబులెన్స్‌ను సేవల్లోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకుని ప్రజలు కోరుతున్నారు.

## మల్యాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**మల్యాల, నవంబరు26(నినాదం):** దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా బుధవారం మల్యాల బ్లాక్ చౌరస్తా లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మల్యాల మండలం అంబేద్కర్ సంఘ నాయకులు ఘనంగా రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.

## రిటైర్డ్ హైకోర్టు జడ్జితో రాజేష్ మృతిపై విచారణ జరపాలి

**అమాయకమైన దళితులను చంపి డబ్బు ఆశ చూపి తప్పించుకోవడం బాధాకరం**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ**





**కోదాడ(నినాదం):** దళిత యువకుడు రాజేష్ మృతి కేసులో కారకుల పై 306, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ పట్టణంలో రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. నాలుగు రోజులపాటు పోలీసులు చిలుకూరు, కోదాడ రూరల్ స్టేషన్లకు తిప్పి చిత్రహింసలు పెట్టడం మూలంగానే రాజేష్ మరణించాడని ఆయన ఆరోపించారు. దీనికి బాధ్యులైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి, సిఐ,డిఎస్పీ లపై కేసు నమోదు చేయాలన్నారు. అమాయక దళితులను చంపి, కేవలం డబ్బు ఆశ చూపడం ద్వారా నిందితులు చట్టం నుండి తప్పించుకోవాలని చూస్తున్నారని, ఇది అత్యంత బాధాకరమని అన్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి నిందితులను తప్పించేందుకు డబ్బు ఆశ చూపి కేసును నీరుగార్చారని అన్నారు. మా దళితుల ప్రాణాల విలువ కేవలం ఎనిమిది లక్షలు, ఇల్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగంతో లెక్క కట్టారని జరిగిన పరిణామాలు చూస్తుంటే దళితుల మాన, ప్రాణాలకు విలువ లేదనిపిస్తుంది అన్నారు. వర్గీకరణకు సహకరించిన మంత్రి ఉత్తమ్ అంటే తమకు గౌరవం ఉందని కానీ ఆయన సతీమణి శాసన సభ్యురాలు బాధితులకు అండగా నిలవకుండా నిందితులను కాపాడే ప్రయత్నం చేయడం అత్యంత బాధాకరమన్నారు. రాష్ట్ర డీజీపీని కలిసి రాజేష్ మృతి పై నివేదికను అందిస్తామని తెలిపారు. వెంటనే రిటైర్డ్ హైకోర్టు జడ్జి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, జిల్లా ఇన్చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ జిల్లా అధ్యక్షులు రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ చీమ శ్రీనివాసరావు, కర్ల నరసయ్య, బిజెపి పార్టీ జిల్లా కో కన్వీనర్ జిల్లా జనార్దన్ రావు, చెరుకుపల్లి శ్రీకాంత్, పగిడిపల్లి ప్రేమ్, ఏపూరి సత్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362266
కార్పొరేట్ ఆఫీస్: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరెగావ్ (ఈస్ట్), ముంబయి-400063, ఎంహెచ్.

**స్వాధీనతా ప్రకటన** (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)ను చూడుము)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్-అహ్మదాబాద్ యొక్క తేది: 24.03.2025 నాటి ఉత్తర్వులు అనుసరించి రికార్డు అయిన ప్రకారం 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** మరియు **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** మధ్య విలీనం సందర్భంగా తనఖా ఆస్తులకు సంబంధించి **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా విలీన కంపెనీ అయిన **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** కు బదిలీచేసి ఈ క్రింద షెడ్యూల్ ఎలో తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించి SARFAESI చర్యలను చేపట్టినారు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ తదనుగుణంగా **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్) వారి అధీకృత అధికారి** అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టములో సెక్షన్ 13(2) క్రింద **దిగువ తెలిపిన తేదిన జారీ చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారం సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు **(పేర్లు మరియు చిరునామా దిగువ తెలుపబడినవి)** అయిన మిమ్మల్ని కోరడమైనది.
కానీ దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13 (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్)** వారికి చెందవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | స్థిరాస్తి (తనఖాపెట్టిన ఆస్తులు) వివరణ | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ శ్రీ కృష్ణా మిల్క్ డెయిరీ, దాని యజమాని జొన్నల జంగయ్య ద్వారా యాదవ్, 2. శ్రీ జొన్నల జగయ్య యాదవ్ తండ్రి జొన్నల యాదయ్య 3. శ్రీమతి జొన్నల పార్వతమ్మ భర్త జొన్నల యాదవ్ LAN: ABFLHYDDSB0000136799 | డిఎన్ తేది: 11.09.2025 తేది: 08.09.2025 నాటికి రూ. 20,43,329.26 | అనాజ్‌పూర్ గ్రామపంచాయతి పరిధిలో రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్, మండలం అనాజ్‌పూర్ గ్రామం వద్దగల సర్వే నం. 533లో 200 చ.గ.లు లేదా 167.23 చ.మీ.ల. విస్తీర్ణం ప్లాట్ నం. 72 గల భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నం. 67 **ఉత్తరం:** ప్లాట్ నం. 73 **దక్షిణం:** ప్లాట్ నం. 71. ప్రస్తుతం ఉన్న నిర్మాణం మరియు భవనము తో పాటు. | 26.11.2025 (లాంఛనముగా స్వాధీనత) |

ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ
తేది: 27.11.2025
సం/-
అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

**Unity Small Finance Bank Limited**
UNITY Small Finance Bank
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, శాంతక్రజ్ (ఈ), ముంబయి-400098

**స్వాధీనతా ప్రకటన అనుబంధం-4 (స్థిరాస్తుల కొరకు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/ సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాలసిన బకాయి మొత్తం |
|---|---|
| 1. రాజేష్ ట్రేడింగ్ కంపెనీ రాజేష్ బంగాడ్ ద్వారా 2. బంగాడ్ వనిత, 3. రాజేష్ బంగాడ్ ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతోంది లోన్ ఖాతా నంబర్: USFBHYDLOAN000005013854 స్వాధీనం రకం మరియు తేదీ: భౌతిక స్వాధీనం & తేదీ 21-11-2025 | తేది: 09.06.2024 మరియు 06.06.2025 నాటికి రూ. 1,00,84,193.46 (రూపాయలు ఒక కోటి ఎనభై నాలుగు వేల నూట తొంభై మూడు మరియు పైసలు నలభై ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు |
| **తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తుల వివరణ:** రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవుపల్లి గ్రామం వద్దగల లాల్‌బహదూర్ కాలనీ, విస్తీర్ణం 150 చ.గ.లు, సర్వే నెం.160, 162, 163/1, 164 & 165/1 లో ప్లాట్ నెం.189/ఏ పై ఇం.నెం.8-1-206/189/ఏ గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: (తనఖా/ అమ్మకపు డాక్యుమెంట్ ప్రకారం) తూర్పు:** ప్లాట్లు నెం.189/ఏ యొక్క భాగము, **పడమర:** ప్లాట్ నెం.202/బి, **ఉత్తరం:** ప్లాట్ నెం.189/ఏ యొక్క భాగము, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు. | |
| 1. సాయి విఘ్నేష్ మోటార్ డ్రైవింగ్ స్కూల్, 2. శ్రీ కంపల్లి జగన్నాథం, 3. కంపల్లి పద్మమ్మ ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతోంది రుణ ఖాతా నంబర్: USFBHYDLOAN000005004116, స్వాధీనత రకము: భౌతికముగా స్వాధీనత & తేది.18.11.2025 | తేది: 10.02.2024 మరియు 16.07.2024 నాటికి రూ.12,37,458.48 (రూపాయలు పన్నెండు లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల యాభై ఎనిమిది మరియు పైసలు నలభై ఎనిమిది మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు |
| **తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తుల వివరణ:** ఎస్ఆర్ఓ నారపల్లి క్రింద మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ప్రతాప్ సింగారం గ్రామం మరియు జిపి వద్ద ప్లింత్ ఏరియా 120 చ.అ.లతో ఎ.సి.సి. రూఫ్ కలిగిన 112 చ.గ.లు లేదా 93.6 చ.మీ.ల విస్తీర్ణపు గ్రామ కంఠంలోని ఇం.నం.2-6/2 యావత్తు. **సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు:** మక్కల బాలయ్య ఇల్లు, **పడమర:** 20'-0" వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కమిటీ హాల్, **దక్షిణం:** మల్లేష్ ఇం.నం. 2-6/1. | |
| 1. వీరభద్ర ట్రేడర్స్ ప్రతినిధిగా గడ్డం ప్రదీప్ యాదవ్, 2. గడ్డం ప్రదీప్ యాదవ్, 3. బొల్లమైన విద్య ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతోంది రుణ ఖాతా నంబర్:- USFBHYDLOAN000005017323 స్వాధీనం రకం మరియు తేదీ: భౌతిక స్వాధీనం & తేదీ.20-11-2025 | తేది: 10.02.2024 మరియు తేది: 03.02.2025 నాటికి రూ. 1,35,11,408.84 (రూపాయలు ఒక కోటి ముప్పై ఐదు లక్షల పదకొండు వేల నాలుగు వందల ఎనిమిది మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు |
| **తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తుల వివరణ:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కవాడీగూడ వద్ద గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 486 చ.అ.లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 486 చ.అ.లు బిల్టప్ ఏరియాతో పాటు 54 చ.గ.లు లేదా 45.14 చ.అ.విస్తీర్ణం, మున్సిపల్ నెం.1-3-184 & 1-2-186, పిటిఐఎన్ నెం.1090103123) గల స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం:** ఇం.నెం.1-3-187, **దక్షిణం:** ఇం.నెం.1-3-185, **తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** ఇం.నెం.1-3-184 (భాగం). | |

తేది: 27.11.2025, ప్రదేశం: తెలంగాణ  సం/- అధీకృత అధికారి - యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**SHRIRAM FINANCE LIMITED**
SHRIRAM Finance
Registered Office: Sri Towers, Plot No. 14A, South Phase, Industrial Estate, Guindy, Chennai-600032.
Administrative office: 6th Floor (level 2), Building No. Q2, Aurum Q parc, Gen 4/1, TTC, Thane Belapur Road, Ghansoli, Navi Mumbai-400710.

**DEMAND NOTICE**

Whereas the borrowers/co-borrowers/guarantors/mentioned hereunder had availed the financial assistance from **Shriram Finance Limited (Formerly know as Shriram City Union Finance Limited, amalgamated with Shriram Transport Finance Company Limited, subsequently Shriram Transport Company Limited name Changed as Shriram Finance Limited)** We state that despite having availed the financial assistance, the borrowers/guarantors have committed various defaults in repayment of interest and principal amounts as per due dates. The account has been classified as Non-Performing Asset in accordance with the directives/guidelines issued by Reserve Bank of India, consequent to the Authorized Officer of SHRIRAM FINANCE LTD. under Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 & in exercise of powers conferred under Section 13(2) read with Rule 3 of Security Interest (Enforcement) Rules, 2002 issued Demand Notices on respective dates mentioned herein below under Section 13(2) of SARFAESI Act, 2002 calling upon the following borrowers /guarantors /mortgagors to repay the amount mentioned in the notices together with further interest at the contractual rate on the amount mentioned in the notices and incidental expenses, cost, charges etc. until the date of payment within 60 days from the date of receipt of notices.
The notices issued to them on their last known addresses have returned un-served and as such they are hereby informed by way of public notice about the same. The borrower's attention is invited to provisions of sub-section (8) of section 13 of the Act, in respect of time available, to redeem the secured assets.

| Name of the Borrowers(s)/Co-Borrower(s)/Guarantors | NPA DATE: 31.03.2020 | Date Of Demand Notice: 29.10.2025 |
|---|---|---|
| **(1) Venkataiah Deragulla, S/o. Narsimha D,** Age: 60 Years, Occ: Self Employee, R/o. **Address-I:** H.No: 8-18-303, Plot No: 215, Bhupeshgupta Nagar, Karmanghat, Hyderabad-500079, **ADDRESS-II:** 8-17-969/23, Malreddy Rangareddy Colony, T K R Engineer Collage, Karmanghat, Saroor Nagar, Rangareddi-500079, B/o. Proprietor of "Civil Work Contractor", 7673915491. **(2) Yadamma D, W/o. Venkataiah D,** Age: 55 Years, Occ: House Wife, R/o. H.No: 8-18-303, Plot No. 215, Bhupesh Gupta Nagar, Karmanghat, Hyderabad-500079, 7981532996. **(3) Arun Kumar Varikuppala, S/o. Narsimha V,** Age: 30 Years, Occ: Self Employee, R/o. H.No: 5-2-13/10, Saheb Nagar, Vanasthalipuram, Hyderabad-500070, B/o. Proprietor of "Sri Lakshni Multi Brand Car Cafe", At # Plot No. 5, Omkar Nagar, Vanasthalipuram, Near Magestic Court, Hyderabad, 8096881413. | Outstanding Amount: Rs. 32,09,415/- | Loan Amount: Rs. 13,00,000/- |

..........Barrowers/Co-borrower /Guarantors/Legal heirs

**LBNGRTF1812310009 - DESCRIPTION OF THE IMMOVABLE PROPERTY: SCHEDULE "A":** R/o. H.No. 5-79, Nallavelly Village, Yacharam Revenue Mandal, Ranga Reddy District, Under Mall Gram Panchayath and **Bounded as follows: Towards East:** Gutta, **Towards West:** Road Hyderabad to Nagarjuna Sagar Road, **Towards North:** As Per MOD: Plot of P. Punyavathi, (Present :Plot of Yadaiah), **Towards South:** As Per MOD: Plot Of M. Narsimha (Present: Jagadish).

In the circumstances as aforesaid, the notice is hereby given to the above borrowers, co-borrowers and/or their guarantors (where ever applicable) to pay the outstanding dues as mentioned above along with future interest and applicable charges within 60 days from the date of the publication of this notice failing which further steps will be taken after the expiry of 60 days of the date of this notice against the secured assets including taking possession of the secured assets of the borrowers and the mortgagors under Section 13(4) of Securitization and Re-construction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 and the applicable rules there under.
**Please note that under Section 13 (13) of the said Act, no Borrower shall, transfer by way of sale, lease or otherwise any of his secured assets referred to in the notice, without prior written consent of the secured creditor.**
Dated: 26.11.2025
Place: Hyderabad.
Authorized Officer
SHRIRAM FINANCE LTD.

यूनियन बैंक ऑफ इंडिया
Union Bank of India
भारत सरकार का उपक्रम A Government of India Undertaking
**అస్సెట్స్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్,**
**21 వీణ చాంబర్స్, మెజనైన్ ఫ్లోర్, దలాల్ స్ట్రీట్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ దగ్గర, ఫోర్ట్, ముంబయి-400001.**

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (SARFAESI యాక్ట్ క్రింద)**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ 9(1) నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.**
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్)కు బకాయి మొత్తాన్ని సంబంధిత మొత్తాలను క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) & హామీదారు(లు)ల నుండి వసూలు చేసుకొనుటకు **తేది: 30.12.2025న మ.12.00 గం॥ల నుండి సా.05.00 గం॥ల మధ్యలో "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే"** మరియు ఎటువంటి రికోర్స్ లేని ప్రాతిపదికన అమ్మబడును. రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము ఈ క్రింది విధముగా ఉన్నవి. అమ్మకము యొక్క నియమనిబంధనల వివరాల కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) వారి వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in**లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను రిఫర్ చేయగలరు. బిడ్డరు వెబ్‌సైట్: **https://baanknet.com** ను కూడా దర్శించవచ్చును. దిగువ తెలిపిన ఆస్తులు సంబంధిత రుణగ్రహీతల ఖాతాలో తెలిపిన మొత్తం+ వడ్డీ మరియు ఇతరుల ఖర్చులతో రాబట్టుకొనుటకు **తేది : 30.12.2025** న వెబ్‌సైట్ **https://baanknet.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం
వేలం తేది & సమయం : 30.12.2025న మ.12.00 గం॥ల నుండి సా.05.00 గం॥ల వరకు.

| లాట్ నం. | ఏ) రుణగ్రహీత పేరు బి) బ్రాంచ్ పేరు సి) ఆస్తి వివరణ డి) యజమాని/ల పేరు | ఏ) రిజర్వు ధర రూ. లలో బి) బయానా (ఇఎండి) (రూపాయలలో) | బకాయి మొత్తం, సంప్రదించవలసిన వ్యక్తి మరియు మొబైల్ నం. | తాకట్టు రుణ భారములు/ స్వాధీనతా రకము లాంఛనప్రాయముగా /భౌతికముగా |
|---|---|---|---|---|
| 1 | ఏ) మెస్సర్స్ సిల్వర్ స్పూన్ ఐఎన్‌సి బి) అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సి) విక్రయించబడే స్థిరా సెక్యూర్డ్ ఆస్తుల వివరణ : ముంబాయి-401303, పాల్గర్ వాసై (వెస్ట్) బొలింజ్, జె.పి.నగర్ దగ్గర, బొలింజ్- ఆగషి రోడ్, వివాసిటీ, బిల్డింగ్ నెం.ఎ1, గ్రౌండ్ ఫ్లోర్, షాప్ నెం.7 మరియు 8, విస్తీర్ణం 161.60 చ.అ.లు & 156.60 చ.అ.ల బిల్టప్ ఏరియా విస్తీర్ణం కలిగి ఉన్న ఆస్తి యావత్తు. డి) ప్రొప్రైటర్ ఎంఎస్ భానుశ్రీ లోహియా. | ఏ) రూ.48,70,000/- బి) రూ.4,87,000/- సి) రూ.48,700/- | తేది: 30.04.2025 నాటికి రూ.58,09,850.40 (రూపాయలు యాభై ఎనిమిది లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై మరియు పైసలు నలభై మాత్రమే) + 01.05.2025 నుండి ఈ తేది వరకు వర్తింపుతో వర్తించు వడ్డీ రేటు వంతున తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు లీగల్ మరియు ఇతర ఛార్జీలు మినహా. శ్రీ విజయ్ హెచ్ భగవత్‌కర్- మొబైల్ నెం.8689822227 కిషోర్ చంద్ర కుమార్- మొబైల్ నెం.7992466930 | అధీకృత అధికారికి తెలియదు/ లాంఛనప్రాయము గా స్వాధీనతా |

బిడ్డర్లు ఇ-వేలములో భాగముగా వారి బిడ్ల దాఖలు పూర్వమే ఇ-వేలం యొక్క సవివరమైన నియమనిబంధనలను మరియు ఇతర వివరాల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్ www.unionbankofindia.co.in ను దర్శించవలసిందిగా కోరడమైనది. బిడ్డరు వెబ్‌సైట్ : https://baanknet.com పోర్టల్ కూడా దర్శించవచ్చును.
కాగోరు బిడ్డర్లు ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు చెల్లుబాటగు ఇ-మెయిల్ ఐడి కలిగియుండవలెను. అమ్మకము యొక్క నియమనిబంధనలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని నిబంధనల ప్రకారం ఖచ్చితముగా ఉంటాయి.
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద 30 రోజుల చట్టబద్ధ అమ్మకపు నోటీసు**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద పైన తెలిపిన తేదీలలో ఇ-వేలము అమ్మకం నిర్వహణకు సంబంధించి పైన తెలిపిన సదరు రుణము యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లులకు ఇది నోటీసుగా కూడా పరిగణించవలెను.
అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు www.unionbankofindia.co.in లేదా https://baanknet.com లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను రిఫర్ చేయగలరు.
తేది: 27.11.2025
ప్రదేశం: ముంబయి
సం/-
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# మద్యంమత్తులో వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సిలింగ్

### ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



**ఖమ్మం, నవంబర్ 26(నినాదం):** మద్యం మత్తులో ప్రయాణం చేయడం ద్వారా తమ విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. నగరంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 39మంది వాహనదారులకు జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు ఆనంతరం వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు గురై ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నప్పటికి వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం,వాహనం ఎటువైపు వెళ్తుందనే ధ్యాస లేకపోవడం, ఒకరు చేసే తప్పు వేరొకరి ప్రాణాల మీదకు తెస్తోందని అన్నారు.రహదారి భద్రతా నియమావళిని పాటించకుండా నిబంధనలను బేఖాతరు చేస్తూ వాహనాలు నడుపుతున్న వారి వల్లనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు.

# పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి..

### ఆర్టిఐ కమిషనర్

కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టం అప్పీల్స్ పరిశీలన



ఖమ్మం ప్రతినిధి,నవంబర్ 26 (నినాదం) సమాచార హక్కు చట్టాన్ని పారద ర్శకంగా అమలు చేయాలని ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు.కలెక్టరేట్ లో ఆర్టిఐ కమీ షనర్, బుధవారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై వచ్చిన అప్పీల్లను పరిశీలించారు. అనం తరం కలెక్టరేట్ లో వివిధ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో సమావే శం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ గత 2 సంవత్స రాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో చాలా కేసులు పెండింగ్ ఉన్నాయని అ న్నారు. పెండింగ్ కేసులను త్వర గా పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యం తో జిల్లాల పర్యటన చేపట్టామని అన్నారు.ఆర్టిఐ చట్టంపై జిల్లా అధి కారులకు అవగాహన కల్పించా మని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహిం చాలని, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమ లు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు. సామాన్యుడి చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. జిల్లా అధికారులు సమా చార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా గా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి శాఖ తమకు వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకా లంలో డిస్పోజ్ చేస్తున్నామని అన్నా రు. ప్రతి అధికారి తమ శాఖ పరిధిలో సమాచార హక్కు చట్టం దరఖాస్తుల వివరాలతో కూడిన రిజిస్టర్ మెయింటైన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస రావు, సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో ఎస్సి, ఎస్టీ, బీసీలకు మద్దతు

### జనరల్ స్థానాల్లో పోటీ బీసీలకు సహకారం

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాధ్ గౌడ్




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 26 : (నినాదం):** పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఎస్సి, ఎస్టీ, బీసీ , మైనార్టీ అభ్యర్థు లకు తాము మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ గౌడ్ తెలిపా రు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయ కుండా బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో 22 శాతం రిజర్వేషన్ ఉండేదని, ఇప్పు డు 17 శాతానికి పరిమితం చేశా రన్నారు. దీనిని 42 శాతానికి పెంచాలన్నారు... ప్రభుత్వం 42 జీవో ద్వారా బీసీ లకు 22 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, వాస్త వానికి 11.7 శాతం అమలైందని అన్నారు. ఖమ్మం జిల్లాలో రఘునా థపాలెం, తిరుమలాయ పాలెం మండలాల్లో ఒక్క పంచా యతీ నీ బీసీ లకు కేటాయించ కుండా అన్యాయం చేశారన్నారు. ఈడ బ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ఎవ్వరూ అడగలేదని, దీనిపై ఎవ్వరూ కోర్టు కు వెళ్లలేదని అయినా అమలు చేస్తున్నారని అన్నారు. తమ పోరా టం రాజకీయ పార్టీలపై కాదని, కమ్మ, రెడ్లు, వెలమ సామాజిక వర్గా లపై ఉంటుందని అన్నారు.యువ తకు, ఆశావహులకు స్వాగ తం పలుకుతున్నామని, తమ పార్టీలో చేరాలని కోరుతున్నామని పేర్కొ న్నారు. ఈ సమావేశంలో తెలంగా ణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ ప్రజాపతి, ఉమ్మ డి జిలా సోషల్ మీడియా కన్వీనర్ సాయి చరణ్ పటేల్, టౌన్ నాయ కులు కుసుమ శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దాం...

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 26:(నినాదం):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జడ్పీ మీటింగ్ హాల్లో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటు పల్లి శ్రీనివాస రావు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించారు.వారు మాట్లా డుతూ భారత రా జ్యాంగం అందించిన విలువలు, సూత్రాలు, హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవ సరం ఉందని పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి రాజ్యాంగ మూల్యాలను కాపాడు కుంటూ ప్రతి పౌరుడు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగస్ఫూర్తి ని ప్రతి వ్యక్తి తన జీవితంలో ఆచర ణలో పెట్టాలి అని శ్రీనివాసరావు అన్నారు.టిఎన్జీవోస్ రాష్ట్ర కార్య దర్శి జెడ్ ఎస్ జైపాల్, రాజ్యాంగం కేవలం నిబంధనల గ్రంథం మాత్ర మే కాదు, ప్రతి భారతీయుడి గౌర వాన్ని కాపాడే శక్తి అని ప్రజాస్వా మ్యం బలపడాలంటే పౌరులు తమ హక్కులతో పాటు బాధ్యతల ను కూడా నిర్వర్తించాల న్నారు.ఈ కార్యక్రమం లో హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువును ఆశీర్వదించిన జాతీయ బిజెపి నాయకుడు పొంగులేటి

**ఖమ్మం, నవంబర్ 26(నినాదం):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవీందర్ గారి ఇంట పెళ్లివేడుకకు హాజరు నూతన వధువును ఆశీర్వదించిన బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి. బుధవారం ప్రముఖ గ్రానైట్ వ్యాపారస్తులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ – శశికల దంపతుల కుమార్తె చిరంజీవి ఐశ్వర్య వివాహ మహోత్సవమునకు భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రల ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి హాజరు అయ్యి నూతన వధువుని సంప్రదాయ పద్ధతిలో పెళ్లిసారె ను కానుకగా ఇచ్చి ఆశీర్వదించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలం తర్వాత మా ఆత్మీయ మిత్రులు , శ్రేయోభిలాషి ఇంట్లో జరుగుతున్న కళ్యాణ వేడుకకు హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందని , అలాగే వారి బంధుమిత్రులను కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలుకరించారు . తన ఇంట్లో జరుగుచున్న శుభాకార్యం కు మా కుటుంబ సభ్యుల్లో ఒకరైన పొంగులేటి సుధాకర్ రెడ్డి మా ఆహ్వానాన్ని మన్నించి నూతన వధువును ఆశీర్వదించడానికి వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని మా చిరకాల స్నేహం ఇలాగే ఎల్లపుడు ఉండాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను అని



పొదిల రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా నాయకులు వీరవెల్లి రాజేష్ , 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ , మండల నాయకులు పాలేపు రాము , మేడ సంపత్ లు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 26:(నినాదం):** సర్వజ్ఞ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజా స్వామ్య విలువలు, రాజ్యాంగ ప్రాముఖ్యతపై అవగాహన పెంచేం దుకు పాఠశాలలో ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా పాఠశాల డైరెక్టర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రజల హక్కులకు రక్షణ కవచం అని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వా మ్య రాజ్యాంగమై, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి అత్యున్నత విలువలను ప్రజలకు అందించిం దని వివరించారు.1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించ బడింది, 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందని విద్యార్థులకు తెలియజేశారు. రాజ్యాంగ పాఠా లను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థులు రాజ్యాంగంపై స్లోగన్లు, వ్యాసరచన, చర్చా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దేశభక్తి, ప్రజాస్వామ్య చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఉపాధ్యాయు లు అన్నారు.పాఠశాల నిర్వాహ కులు విద్యార్థుల్లో రాజ్యాంగ విలు వలపట్ల గౌరవాన్ని పెంపొందించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహి స్తామని తెలిపారు.

# పత్తి వరి కొయ్యలను కాల్చకుండా ఉంచుదాం

### –వాతావరణాన్ని, మన ఆరోగ్యాన్ని భూసారాన్ని పరిరక్షించుకుందాం.

### – పంట పొలాలను నిస్సారం చేయద్దు : డీఏఓ డి పుల్లయ్య

**ఖమ్మం, నవంబర్ 26(నినాదం):** పంట పొలాల్లో పత్తి మరియు వరి కొయ్యలను తగులబెట్టి సారవంతమైన భూమిని నిస్సారం చేయవద్దని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య రైతులకు సూచించారు. బుధవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలం చింతగుర్తి, పరికల బోడు తండా లో ఆయన సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన రైతులతో మాట్లాడారు. సాగుచేసిన పొలం లోవ్యర్థాలను తాగులబెడుతున్న రైతులకు అవగాహన కల్పించారు. ఇలా చేయడం వలన భూమిలో పంటలకు మేలు చేసే బాక్టీరియా నశించి పోతుందని వివరించారు. అనంతరం పత్తి, మిర్చి పంటలని పరిశీలించారు. వర్షాలకు పత్తి దెబ్బ తిని పోయిందంటూ రైతులు ఆయనకు ఎకరువు పెట్టారు. మిర్చి పై తక్కువ పేస్టీసైడ్స్ వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమమం లో ఆయన వెంట ఏఈఓ బాలాబత్తుల శిరిణ్మయి తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు ప్రభుత్వం మొండిచెయ్యి?

### బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు.

### బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారవు



**ఖమ్మం, నవంబర్ 26(నినాదం):** తెలంగాణలో రానున్న స్థాన క సంస్థల ఎన్నికలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ విధానం లోపభూయిష్టగా ఉందని దుయ్యబట్టరు . తెలంగాణాలో 50శాతంకి పైగా జనాభా ఉన్న బీసీ లకు కేవలం 17శాతం రిజర్వేషన్ కేటాయించి ఆరోపించారు . రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు అస లుకే మోసం చేసి తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక్క సర్పంచ్ స్థానానికి కూడా బీసీ కేటాయించకపో వడం, రాష్ట్రంలోని కొన్ని మండలాలో సర్పంచ్ స్థానాలలో ప్రాతినిధ్యం బీసీ లకు లేకపోవడం ఇదెక్కడి రిజర్వేషన్ విధానం అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు . ఇది ఇలానే కొనసాగితే రాష్ట్రంలో బీసీ లు మీకు తగిన బుద్ధి చెబుతారాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు .

# ఎన్నికలకు పూర్తి సహాయ సహకారాలు అందించాలి

### స్థానిక ఎన్నికల కోడ్ నియమావళిని రాజకీయ పార్టీలు పాటించాలి

### రాజకీయ పార్టీ ప్రతినిధులతో నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి నవంబర్ 26 ( నినాదం):** ఎన్నికల ప్రవర్తన నియమావళి, షెడ్యూల్ పై వివరణ, నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్,బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లు ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని 20 మండలాల్లోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు ఖచ్చితంగా ఎన్నికల నిబంధనలు పాటించాలని ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు.అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ. చ తప్పకుండ పాటించాలని సూచించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచి, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది,5 వేలు అంతకంటే ఎక్కువ జనాభా ఉండే గ్రామాల్లో సర్పంచిగా పోటీ చేసే అభ్యర్థి రూ.2.5 లక్షలు, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థికి రూ.50 వేలు వ్యయ పరిమితిగా రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించిందని, 10 వేల కంటే తక్కువ జనాభా ఉండే గ్రామాల్లో సర్పంచి అభ్యర్థి రూ.1.5 లక్షలు, వార్డు సభ్యుల అభ్యర్థికి రూ.30 వేలు పరిమితిగా నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అందుకు లోబడి ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలని కలెక్టరి సందర్భంగా పొలిటికల్ పార్టీల ప్రతినిధులకు సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వ్యయపరిమితిని ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హబీబ్, బోనాసి రామచందర్, వెంకటయ్య, బాలకృష్ణ ,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన చేసిన చోటనే అభివృద్ధి పనులు కొనసాగించాలి

### -రాజ్యాంగ దినోత్సవం వేడుకలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన కెడిపి నాయకులు



**కొడంగల్, నవంబర్, 26(నినాదం):** మెడికల్ కాలేజీ గురుకుల కాలేజీ కొడంగలోనే నిర్మించా లని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కెడిపి జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ప్రజాస్వామ్య భారతదేశంలో శంకుస్థాపనలు చేసిన చోట అభివృద్ధి పనులు కొనసాగించకుండా మరో ప్రాంతానికి తరలించడం సిగ్గుచేటు అన్నారు ప్రజాస్వామ్య బద్ధంగా శంకుస్థాపనలు చేసిన చోటనే పనులు ప్రారంభించాలని ఏ మండల అభివృద్ధి ఆ మండలంలోని జరగాలని డిమాండ్ చేశారు ఇండస్ట్రియల్ ఫార్మా కారిడార్ కోసం భూసేకరణ చేసిన ప్రాంతంలో విద్య వైద్య భవనాలు ఎలా నిర్మిస్తారని చెప్పారు ఈ కార్యక్రమంలో కెడిపి జేఏసీ నాయకులు కోకన్వీనర్ గంటి సురేష్ కుమార్ రమేష్ బాబు మాసాని వెంకటయ్య ఎస్ఎం గౌసన్ షాకీర్ శామప్ప , మల్కప్ప ఎస్ఎం గౌసన్ షాకీర్ మైబిలి మోహన్ బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనతపై కర పత్రాల ఆవిష్కరించిన డీఎంహెచ్‌వో




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం) :** ప్రపంచ రక్తహీనత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో డీఎంహెచ్ వో కార్యాలయంలో ప్రపంచ ఐరన్ లోప నివారణ దినోత్సవం పురస్కరించుకుని రక్తహీనత (ఎనీమియా) రకాలు, కారణాలు, లక్షణాలు నివారణ చర్యలు పైన "అవగాహన కరపత్రాలను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని రాజశ్రీ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ప్రజలు రక్త హీనత తో భాద పడుతున్నారని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ వారు సేవా ధృక్పథం తో ముందుకు వచ్చి రక్త హీనత పై కరపత్రాల ద్వారా అవగాహన కల్పిం చడం కోసం చేస్తున్నా సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా. విశాల్ ఆకుల, ప్రధాన కార్యదర్శి డా. హరీష్, స్వామిలు మాట్లాడుతూ డీఎంహెచ్ వో సహాకారం తో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య శిభిరాలు నిర్వహించి, ప్రజల్లో రక్త హీనత నివారణ గురించి అవగాహన కల్పించడానికి ఐఎంఏ ముందుం టారని అన్నారు. రక్తహీనతతో బాధపడు తున్న వారి శరీరంలోని అవయవాలు సరిగా పనిచేయకపోవడంతో వారికి అనేక అనారోగ్య సమస్యలు దరిచేరుతాయని,ఆకుకూరలు, ఖర్జూరం, బెల్లం, నల్ల నువ్వులు, తేనె, బాదం, జీడిపప్పులను తీసుకోవడం వల్ల కూడా రక్తహీనత సమస్య రాకుండా చూసుకోవచ్చునని, రక్తహీనత సమస్యకు చికిత్స కంటే నివారణ ఉత్తమ మార్గం రక్తహీనత సమస్య గల వారు ఎప్పటికప్పుడు శరీరంలోని రక్త స్థాయి పరీక్షలను చేయించుకుం టూ ఉండాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వ్యక్తులు వైద్యులను సంప్రదించి వారి సలహామేరకు తగు జాగ్రత్తలు పాటించడం వల్ల ఈ సమస్య బారిన పడకుండా ఉండవచ్చునన్నారు.కార్యక్రమంలో ఐఎంఏ నేషనల్ యాక్షన్ కమిటీ చైర్మన్ డా. ఈ.రవీంద్ర రెడ్డి, ఏఎస్పై రాష్ట్ర అధ్యక్షులు డా. టీ. జీవన్ రావు, డా. కొట్టూరు శ్రీశైలం, డా. అజ్జ శ్రీనివాస్, డా. రమణేశ్వర్, డా. మురళి కృష్ణా, డి ఎస్ ఓ నాగరాజు, డి హెచ్ ఈ ఘనపూర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న హత్యలు అరికట్టాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం) :** మహిళలపై జరుగుతున్న హత్యలను అరికట్టాలని ఐద్వ జిల్లా కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. నవపేట్ మండలంలో ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వ జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆకుల అనంత సోనీ అనే మహిళను హత్య చేసి పారిపో యిన పాండవుల సాగరను కఠినంగా శిక్షించాలన్నారు. జిల్లాలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. చట్టాలను అమలు చేయకపోవడం, విచ్చలవిడిగా మద్యం విక్రయించడం అన్నారు.
ఏ హత్య కేసులైనా హత్యాచారం కేసులైన మనం పరిశీలించినట్ల యితే. మద్యం మత్తులో చేసినవే ఉంటాయన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా చట్టాలను బలపరచాల న్నారు. విచ్చలవిడిగా మధ్యమ అమ్మకాలను ఆపాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న కాలంలో ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ




కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి నాయకుడు రమ, మండల అధ్యక్షురాలు కొండపల్లి పుష్ప, మండల కమిటీ సభ్యులు గంగమణి, విజయ పాల్గొన్నారు.

# స్వాముల అన్నదానానికి దాతల సహకారం అభినందనీయం

### అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు



**కోదాడ/అనంతగిరి (నినాదం):** తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీఅయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహి స్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు పేరుపేరునా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 51వ రోజు బుధవారం 150 పైగా అయ్యప్ప మాల దారులు పాల్గొని బిక్షను స్వీకరించారు.దాతలుగా మొఘలాయికోట వాస్తవ్యులు సింగా రెడ్డి నారాయణ రెడ్డి మనుమడు కార్తీక్ రెడ్డి జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించారు..సూర్యాపేట వాస్తవ్యులు లిగుగులోతు జైపాల్ కూతురు శాన్విశ్రీ జన్మదిన సందర్భంగా దాతలుగా వ్యవహారించారు.. కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి,యరసాని మన్మధ కుమార్,సంగబోయిన అంతయ్య,కొండపల్లి కిషన్ రావు, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కొమెర వెంకన్న,గాదం శ్రీను,పోలిశెట్టి నరసింహా రావు, సతీష్, పాలూరి లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు ఏర్పాట్లు సిద్ధం

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం)** జిల్లాలో మూడు విడతల్లో పంచా యతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీ సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వ హించడం జరుగుతుందని తెలిపా రు.మొదటి విడత డిసెంబర్ 11న 7 మండలాల్లోని 192 గ్రామాలు, 1740 వార్డులకు, రెండవ విడత డిసెంబర్ 14న 6 మండలాల్లోని 183 గ్రామాలు, 1686 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 7 మండలాల్లోని 191 గ్రామాలు, 1742 వార్డులకు ఎన్నికలు జరుగు తాయని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7.00 గంటల నుంచి మ ధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలిం గ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని తెలి పారు.మొదటి విడత పంచాయ తీలకు నవంబర్ 27న, రెండవ విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడవ విడత పంచాయ తీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజులపాటు నామినేషన్లకు, తర్వాతి రోజు నామి నేషన్ల పరిశీలన, చెల్లుబా టైన నామినేషన్ల ప్రకటన ఉంటుం దని, మరుసటి రోజు అప్పీళ్లను స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు.నామినేషన్ల ఉపసంహా రణ మొదటి విడత పంచాయతీ లకు డిసెంబర్ 3, రెండవ విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 9 మధ్యాహ్నం మూడు గంటల వరకు సమయం ఉంటుం దని, అదే రోజున పోటీ చేసే అభ్య ర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ప్రభు త్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకా రం జిల్లాలోని గ్రామ పంచాయతీ లు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచా యతీ సర్పంచ్ పదవి కోసం 166 ఎస్టి (మహిళలు 75, జనరల్ 91), 110 ఎస్సీ (మహిళలు 48, జనరల్ 62), 54 బీసి (మహిళలు 24, జనరల్ 30), 236 అన్ రిజర్వ్ క్యాటగిరి (మహిళలు 112, జనరల్ 124) లుగా రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నా రు. ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 7 లక్షల 95 వేల 138 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని, 708 పోలింగ్ లొకేషన్ ల 5168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, సర్పంచ్ ఎన్నికలకు 9 లక్షల 51 వేలు, వార్డు సభ్యుల ఎన్నికలకు 9 లక్షల 51 వేల బ్యా లేట్ పత్రాలు సిద్ధం చేశామని, 4894 జంబో, 852 మీడియం బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 566 రిటర్నింగ్ అధికారులు, 3442 పోలింగ్ అధికారులు, 4217 ఇతర పోలింగ్ అధికారులు, 15 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,15 స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు, 76 జోనల్ అధికారులు, 25 టిఓటీ, 241రూట్ అధికారులు నియమించామని, 20 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, 191 రిసెప్షన్ కేంద్రాలను, 566 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1858 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేశామని, 648 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ తెలిపా రు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదు నమోదు చేయాలనుకునే వారు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ పేర్కొ న్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటిం చిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమో దు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగిం చాలంటే ముందుగా ఎం.సి. ఎం.సి. అనుమతి తీసుకోవాలనిఅన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేం దుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూ ర్ణ సహకారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# అమరావతిలో 'మాక్ శాసనసభ'

### అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు





**అమరావతి, నవంబర్26(నినాదం):** చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' అద్భుతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చింది. నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాడోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభ కార్యక్రమాలు హోరాహోరీగా సాగాయి. ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కె. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్ అధికార, ప్రతిపక్షాలకు సమానమైన సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు. దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు. స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హెల్త్, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించిన సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయని ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు. అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు. అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత-సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులను సభ ఆమోదం తెలిపింది. మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులను శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై మరుపురాని అనుభూతిని అందించింది.

# గ్రీవెన్స్‌పై ఎమ్మెల్యేలు అలసత్వం

### 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు నోటీసులు

### నారా లోకేష్ సంచలన నిర్ణయం



**అమరావతి, నవంబర్26(నినాదం):** తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ జోనల్ కో-ఆర్డినేటర్లతో మంగళవారం మంగళగిరిలోని పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. పార్టీపై నిర్లక్ష్యం, కార్యకర్తలను పట్టించుకోని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్, గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించని 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులకు ఫార్మల్ నోటీసులు జారీ చేయాలని జోనల్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేల్లో నిర్లక్ష్యం వద్దని నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలందరికీ న్యాయం చేయడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో, 10 రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని, అంతకు ముందు అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు కార్యకర్తలను, ప్రజలను విస్మరిస్తున్నారని లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డేస్ నిర్వహించకపోవడం, ప్రజా దర్బార్‌లు ఏర్పాటు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యమన్నారు. ఇలాంటి 23 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు గుర్తించామని.. వారికి జోనల్ కో-ఆర్డినేటర్లు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ఇది ముందస్తు హెచ్చరిక అని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది మంగళగిరి ప్రజా దర్బార్‌కు రావడం ఎందుకని ప్రశ్నించిన లోకేశ్, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో వారాంతాపు గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించాలని, మంత్రులు కూడా టీడీపీ కార్యాలయం గ్రీవెన్స్ సెషన్లలో పాల్గొనాలని సూచించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడిన కార్యకర్తలను మరచిపోకూడదన్నారు. వారికి ప్రాధాన్యత, గౌరవం ఇవ్వడం మా బాధ్యత. ఈ బాధ్యతను తానే తీసుకుంటానన్నారు. అని చెప్పుకొచ్చారు. జోనల్ కో-ఆర్డినేటర్లు డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారథి కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని, పెన్షన్ పంపిణీ స్వచ్ఛ అంధ్రా కార్యక్రమాలు, క్యాడర్ రివ్యూలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై వివరణాత్మక రిపోర్టులు సమర్పించాలని, నాయకత్వం రివ్యూ చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు నియోజకవర్గ స్థాయిలోనే పరిష్కారం కావాలని నారా లోకేష్ భావిస్తున్నారు. అయితే చాలా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. దాని వల్ల వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలు చెప్పుకునేందుకు నారా లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నప్పుడు వస్తున్నారు.

# పులివెందుల పర్యటన రెండో రోజు వైఎస్ జగన్ బిజీబిజీ..

### ఉదయం నుంచి సాయంత్రం వరకు వరుస కార్యక్రమాలు..






**కడప, నవంబర్26(నినాదం):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పులివెందుల పర్యటన రెండవ రోజు బిజీబిజీగా సాగింది.. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యకర్తలను కలవటం× పరామర్శించటం.. భరోసా ఇవ్వటం.. అండగా ఉంటామని చెబుతూ పూర్తి చేశారు.. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా పలువురు పార్టీ నేతలకు సంబంధించిన వివాహ వేడుకలకు హాజరైన జగన్ వధూవరులను ఆశీర్వదించారు.. మార్గం మధ్యలో ప్రజలను కలుస్తూ సమస్యలను తెలుసుకుని అధైర్యపడొద్దని వారికి భరోసా ఇచ్చారు జగన్.. అనంతరం అరటి రైతుల వద్దకు వెళ్లిన జగన్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. రెండవ రోజు కూడా సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులను ఆయన కలిశారు.. పులివెందుల చుట్టుపక్కల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి యోగక్షేమాలు తెలుసుకుని భరోసా కల్పించారు..

బ్రాహ్మణపల్లెలో అరటి తోటలను పరిశీలించిన అనంతరం అరటికి మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న రైతులతో జగన్ ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం మీడియాతో జగన్ మాట్లాడారు.. పంటల కోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంపై రైతుల్లో ఆందోళన నెలకొంది.. గత ప్రభుత్వ హయాంలో అరటి సాగులో కేంద్రం నుంచి అవార్డు తీసుకున్న రాష్ట్రం మనది.. అలాంటి పరిస్థితి నుంచి రాష్ట్రంలో రైతన్నల పరిస్థితి ఎందుకు ఇంతలా దిగజారింది.. 18 నెలల చంద్రబాబు హయాంలో 16 సార్లు రకరకాల విపత్తులు సంభవించాయన్నారు.. చంద్రబాబు హయాంలో ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చింది సున్నా.. ఒక్కసారైనా ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చారా? అని ప్రశ్నించారు.. ఏ రైతుకు కూడా 16 సార్లు విపత్తు సంభవించినా ఇన్సూరెన్స్ లేదు అని మండిపడ్డారు జగన్..అదే, వైసీపీ ప్రభుత్వం ఇన్సూరెన్స్ ద్వారా రైతును ఆదుకునే పరిస్థితి ఉండేది అన్నారు జగన్.. సబ్సిడీ విత్తనాలు లేవు. ఎరువులు బ్లాక్లో కొనుగోలు చేయాల్సి వచ్చింది.. తొలిసారి రైతులు యూరియాను బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సి వచ్చింది.. వైసీపీ హయాంలో రైతు భరోసా ద్వారా కష్టకాలంలో ఉన్న రైతన్నను ఆదుకున్నాం.. చంద్రబాబు ప్రభుత్వం అన్నదాత సుఖీభవలో ఇవ్వాల్సిన మొత్తం నిలిపివేశారని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వంలో అరటి పంటకు నష్టం వాటిల్లితే పట్టించుకునే నాథుడు లేదు.. గతంలో ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చేశాం.. అరటి మాత్రమే కాదు, మిర్చి, పొగాకు, చీని, పసుపు ఇలా ప్రతీ పంటకు గిట్టుబాటు ధర లేదు.. చంద్రబాబు మనిషే కాదు.. చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతోంది.. త్వరలోనే చంద్రబాబు ప్రభుత్వం బంగాళాఖాతంలో కలుస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు జగన్.. మొత్తం మీద జగన్ పులివెందుల పర్యటనకు మంచి స్పందన లభించిందని పార్టీ శ్రేణులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..

# 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే..

### 2029లో మళ్లీ మేమే వస్తాం


### రాజోలు గడ్డపై పవన్ సవాల్



**అమరావతి, నవంబర్26(నినాదం):** ప్రజా క్షేత్రంలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రావడం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వైసీపీ నేతలపై మండిపడ్డారు. రాజోలులో పల్లె పండుగ 2.0 పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వైసీపీ వాళ్ల బూతులు మారడం లేదు. వాళ్ల బుద్ధి మారడం లేదు. 2029లో మళ్లీ మేమే వస్తాం. అంతు తేలుస్తాం. అని సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకుల తీరుపై పిఠాపురంలో ఒకసారి మాట్లాడాను. మరోసారి చెబుతున్నాను.. నోరుంది కదా అని ఇష్టానుసారం పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. 2029లో మళ్లీ మేము వస్తామని కలలుకంటున్న వైసీపీ బ్యాచ్ కు రాజోలు గడ్డ నుంచి ఒకటే చెబుతున్నాం… మీరు రారు. అలాంటి ఆశలు పెట్టుకోకండి. అవి జరగవు. రాష్ట్రంలో మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. "జెన్ జీ" యువత ఆలోచనల్లో చాలా మార్పు వచ్చింది. అబద్ధపు హామీలుతో వారిని మోసం చేయలేము. బీహార్ ఎన్నికల్లో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపినా ఆర్జేడిని ఓడించారు. మునుపటి తరంతో పోల్చుకుంటే జెన్ జీ యువత చాలా భిన్నం. సంక్షేమ పథకాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తామంటే కుదరదు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేసి చూపించాలి. ఉపాధి కల్పించాలి. సంక్షేమ పథకాలు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగైతేనే నిజమైన అభివృద్ధి. ఎక్కువ శాతం ప్రజలు సంక్షేమం అవసరం లేని పరిస్థితిలో ఉండాలన్నారు. స్వయం శక్తి మీద నిలబడే భారతదేశం కావాలి. ఎవరికి తలవంచని యువ భారతం కోరుకుంటున్నానన్నారు. సమాజం పట్ల… దేశం పట్ల… మన సంస్కృతి పట్ల బాధ్యతగా ఉంటేనే ఎవరికైనా ప్రశ్నించే హక్కు వస్తుంది. రాజ్యాంగ దినోత్సవం నాడు ఒకటే సందేశం ఇస్తున్నాను. యువత సమాజం పట్ల బాధ్యతగా నిలబడితేనే రాజకీయ నాయకులను నిలదీసే హక్కు ఉంటుంది. ప్రజాస్వామ్యాన్ని గౌరవించని నాయకులను ఉపేక్షించను. అది జనసేన నాయకులైనా సరే అని స్పష్టం చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారుని అన్నారు.

# దూసుకొస్తున్న సెన్యార్ తుఫాన్

- తుఫాన్‌గా బలపడిన తీవ్ర వాయుగుండం
- ఏపీకి వర్ష సూచన..
- పలు జిల్లాలకు అలర్ట్
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వార్నింగ్
- తుఫాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు



**అమరావతి, నవంబర్26(నినాదం):** నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదుగా అల్పపీడనం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ తీవ్రఅల్పపీడనంగా మారే అవకాశం ఉందంది. ఆ తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. మలక్కా జలసంధి ప్రాంతంలో సెన్యార్ తుపాన్ గా బలపడిన తీవ్రవాయుగుండం. ఈ తుపానుకు 'సెన్యార్'గా నామకరణం చేశారు. 24 గంటల తర్వాత క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. విశాఖపట్నం, కొనసీమ, ఉత్తర తమిళనాడు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెం.మీ. వర్షపాతం నమోదు కావొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తమిళనాడులో పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించారు. మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్రవాయుగుండం కొనసాగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ ఈరోజు తుపానుగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని హెచ్చరించింది.అల్పపీడనం, తుపాను ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు (నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2) కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వరి కోతలు జోరుగా సాగుతున్న క్రమంలో వెంటనే కుప్పలు వేసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ సూచించింది.పండిన ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని, తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి సూచించింది. రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలని అన్నదాతలకు సూచించింది.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**


ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ వెంకట సుబ్బారావు నైనారపు ...రుణగ్రహీత, 2. శ్రీమతి దుర్గా నైనారపు ...సహ-రుణగ్రహీత,** నివాసం: ఇంటి నెం. 2-50, వీరభద్రవరం గ్రామం, టి. నరసాపురం మండలం, వెలగపాడు, వీరభద్రవరం, రూరల్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534451. **రుణ ఖాతా నెం. AP/VWD/ELRU/A000000154.** | 19-08-2025 రూ. 9,10,269/- | 26.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఏలూరు జిల్లా, ఎస్ఆర్ఓ కామవరపుకోట, టి. నరసాపురం మం॥, వీరభద్రపురం గ్రామం, వెలగపూడి గ్రామ పంచాయతీ, డోర్ నెం. 2-11 దగ్గర, ఆర్ఎస్. నెం. 240/1లో 180 చ॥గ॥లు లేదా 149.580 చ॥మీ॥ల విస్తీర్ణములోని భూమి మరియు ఆర్.సి.సి. భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గెడ్డం జగన్నాథం మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: బొట్ల పుల్లయ్య కు చెందిన ఆస్తి, ఉత్తరం: నైనారపు గంగరాజుకు చెందిన ఆస్తి. | | |
| 2 | **1. శ్రీమతి వేముల భవాని ...రుణగ్రహీత, 2. శ్రీ వేముల నాగరాజు ...సహ-రుణగ్రహీత,** నివాసం: 1-62, సత్తెనపల్లి, మెయిన్ రోడ్, రూరల్, ఆంధ్రప్రదేశ్ - 522403. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000678.** | 19-08-2025 రూ. 5,03,628/- | 26.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పెదకూరపాడు సబ్-జిల్లా, పెదకూరపాడు మండలం, ముస్సాపురం గ్రామ పంచాయతీ పరిధి, ముస్సాపురం గ్రామం, డి.నెం. 117 ఎడి (ఎల్.పి. నెం. 742), డోర్ నెం. 1-62, అసెస్‌మెంట్ నెం. 463, 145.2 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో 480 చ॥అ॥ల ఆర్‌సిసి భవనముతో అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చంద్రగిరి సామ్రాజ్యం ఇల్లు, దక్షిణం: పంచాయతీ బజార్, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: గంట పాపయ్య ఇల్లు. | | |
| 3 | **1. శ్రీ సురేష్ చిలక ...రుణగ్రహీత, 2. శ్రీమతి సీతా చిలక ...సహ-రుణగ్రహీత,** నివాసం: డోర్ నెం: 1/79, విప్పర్ల ((గ్రామం), క్రోసూర్, మెయిన్ రోడ్, సత్తెనపల్లె, ఆంధ్రప్రదేశ్-522410. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000368.** | 22-08-2025 రూ. 6,61,042/- | 26.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు ఉప జిల్లా, క్రోసూరు మండలం, విప్పర్ల గ్రామ పంచాయతీ పరిధి, విప్పరాల గ్రామం, డి.నెం. 198, అసెస్‌మెంట్ నెం. 232తో డోర్ నెం. 2-32, 239.16 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో 576 చ॥అ॥ల ఎ.సి.సి. గృహముతో అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్, 52-6 అడుగులు, దక్షిణం: పంచాయతీ బజార్, 41 అడుగులు, పడమర: యేసుపోగు లూర్థురాణి ఇల్లు, 52 - 6 అడుగులు, ఉత్తరం: పాటిబండ్ల సారయ్య ఇల్లు, 41 అడుగులు. | | |
| 4 | **1. శ్రీకాంత్ తురక ...రుణగ్రహీత, 2. శ్రీ తురక ఫ్రాన్సిస్ ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 6-190, గంజివానిపాలెం, మొప్పిదేవి, కృష్ణ, ఆంధ్రప్రదేశ్ - 521125. **రుణ ఖాతా నెం. AP/VWD/GDVD/A000000151.** | 19-08-2025 రూ. 6,06,984/- | 25.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కృష్ణా జిల్లా, చల్లపల్లి ఎస్.ఆర్.ఓ. పరిధి, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామ రెవెన్యూ ఏరియా, గంజివానిపాలెం గ్రామ పంచాయతీ ఏరియా - మోపిదేవి తాలూకా హామ్లెట్, ఆర్. సర్వే నెం: 592/2, డోర్ నెం: 6-90, 145.4 చ॥గ॥ల విస్తీర్ణంలో ఆర్.సి..సి. డాబా గృహము, ఎ.సి.సి. లాట్రిన్, బాత్రూమ్ మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: (సి-షెడ్యూల్ ఆస్తి): ఉత్తరం: దోవరి సుబ్బారావు స్థలం 32.6 అడుగులు, దక్షిణం: తురక ప్రభుదాసు స్థలం 34.0 అడుగులు, తూర్పు: పంచాయతీ రోడ్డు 38.3 అడుగులు, పడమర: చింతా అలీబాబు స్థలం 40.3 అడుగులు. | | |
| 5 | **1. శ్రీ రాజీవ్ పాలపర్తి ....రుణగ్రహీత, 2. శ్రీమతి మంగా పాలపర్తి ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 4-27, గుర్వాయిపాలెం, కైకలూరు, కలిదిండి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్- 521344. **రుణ ఖాతా నెం. AP/VWD/GDVD/A000000204.** | 19-08-2025 రూ. 7,32,380/- | 26.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, ఎస్.ఆర్.ఓ. పరిధి, గురవాయిపాలెం గ్రామం పంచాయతీ, కలిదిండి గ్రామం తాలూకా, ఆర్. సర్వే నెం: 1106/2లో 193.6 చ॥గ॥ల విస్తీర్ణంతో డోర్ నెం: 3-117, అసెస్‌మెంట్ నెం: 416, ఆర్‌సిసి రూఫ్ గృహముతో పాటు స్థలం యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: ఉత్తరం: ఏ-షెడ్యూల్ అంటే పాలపర్తి చిట్టి మాణిక్యాలరావు స్థలం & ఇల్లు, దక్షిణం: ముత్యం విమల బాబు స్థలం, తూర్పు: రాజా వీధి, పడమర: భూపతి వరలక్ష్మి భూమి. | | |
| 6 | **1. శ్రీ ప్రదీప్ యంపోంగు ...రుణగ్రహీత, 2. శ్రీమతి రజిత యంపోంగు ...సహ-రుణగ్రహీత,** నివాసం: ఇంటి నెం. 1-175, బస్ స్టాండ్ వెనుక వైపు, తడువో (గ్రా॥), అచ్చంపేట (మం॥) సత్తెనపల్లె, ఆంధ్రప్రదేశ్ - 522409. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000214.** | 11-08-2025 రూ. 8,62,642/- | 25.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూర్ ఉప జిల్లా, అచ్చంపేట మండలం, తాడువాయి గ్రామ పంచాయతీ ఏరియా, తాడువాయి గ్రామం, డి. నెం. 53, డోర్ నెం. 1-197, అసెస్‌మెంట్ నెం. 197, 260 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఆర్‌సిసి డాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు - 34'9", దక్షిణం: మంద క్రిస్తు రాజుకు చెందిన ఇల్లు - 67', పడమర: మంద ఫ్రాన్సిస్‌కు చెందిన ఇల్లు - 34'9', ఉత్తరం: పాతూరి జయ రాజుకు చెందిన ఇల్లు - 67'. పైన పేర్కొన్న సరిహద్దులలో 260 చ॥గ॥లులేదా 218.4 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఆర్‌సిసి డాబా ఇల్లు, ఆర్‌సిసి 900 చ॥అ॥లు. | | |
| 7 | **1. శ్రీ నున్న సాంబశివ రావు ....రుణగ్రహీత, 2. శ్రీమతి నాగ లక్ష్మి నున్న ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 2-120-1, ఇనపూరు, పామిడిముక్కల, అర్బన్, ఆంధ్రప్రదేశ్ - 521247. **రుణ ఖాతా నెం. AP/VWD/BENZ/A000000962.** | 11-08-2025 రూ. 13,57,191/- | 25.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కృష్ణా జిల్లా, ఉయ్యూరు ఎస్ఆర్ఓ, పామిడిముక్కల మండలం, ఇనపూరు గ్రామ పంచాయతీ, ఇనపూరు గ్రా॥లోని ఆర్ఎస్ నెం. 15/2 వద్ద 96.8 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి, దానిలోని నిర్మాణాలు డోర్ నెం. 2-243, అసెస్‌మెంట్ నెం. 243 (ఇంటి పన్ను రసీదుల ప్రకారం) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దూడల శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి, దక్షిణం: దూడల పట్టాభి రామయ్యకు చెందిన ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: నున్న సాంబశివరావుకు చెందిన 2వ ఐటం ఆస్తి. | | |
| 8 | **1. శ్రీ నాగ ఫణీంద్ర బేతపూడి ...రుణగ్రహీత, 2. శ్రీమతి భవానీ బేతపూడి ....సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 5-87, నరసన్నపాలే, చిగురుకోట, ముదినేపల్లి మండలం, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 521345. **రుణ ఖాతా నెం. AP/VWD/GDVD/A000000255.** | 19-08-2025 రూ. 6,11,894/- | 25.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, ముదినేపల్లి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, చిగురుకోట గ్రామ పంచాయతీ, చిగురుకోట గ్రామం, ఆర్. సర్వే నెం: 372/3ఎ2, డోర్ నెం: 5-8, అసెస్‌మెంట్ నెం: 699, 145.2 చ॥గ॥ల విస్తీర్ణంలో గడ్డి పైకప్పు ఇంటితో పాటు స్థలం యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: ఉత్తరం: దాత ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్డు, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: అర్జా హరిబాబు ఆస్తి. | | |
| 9 | **1. శ్రీమతి నాగ మల్లీశ్వరి దుబ్బాక ....రుణగ్రహీత, 2. శ్రీ శ్రీధర్ దుబ్బాక ...సహ-రుణగ్రహీత,** నివాసం: ఇంటి నెం. 23ఎ-3-59, ఏలూరు, డీ-మార్ట్ పక్కన, రూరల్, పెదవేగు, ఆంధ్రప్రదేశ్ - 534002. **రుణ ఖాతా నెం. AP-VWD-ELRU-A000000459.** | 19-08-2025 రూ. 8,48,023/- | 25.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఏలూరు జిల్లా, ఏలూరు సబ్-డివిజన్, పెదవేగి మండలం, జానంపేట గ్రామ పంచాయతీ పరిధి, జగన్నాథపురం రెవెన్యూ గ్రామం, తాలూకా, గ్రామకంఠం, ఆర్. సర్వే నెం: 143-1, ప్రకాష్ నగర్ గ్రామం, సమీప డోర్ నెం. 2-134, 97.00 చ॥గ॥ల ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సొంటి శ్రీనివాసరావు & సొంటి నాగేశ్వరరావుల స్థలం, తూర్పు: రోడ్డు, పడమర: నక్క మణి స్థలం. | | |
| 10 | **1. శ్రీ మురళీ మోహన్ కాటూరు ...రుణగ్రహీత, 2. శ్రీమతి కొండేటి అరుణ కుమారి ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 1-72, ఆర్.ఎస్. నెం. 89/2, తాడేపల్లి, చల్లపల్లి, ఘంటసాల మండలం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521132. **రుణ ఖాతా నెం. AP/VWD/GDVD/A000000225.** | 19-08-2025 రూ. 6,15,013/- | 25.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కృష్ణా జిల్లా, మొవ్వ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధి, ఘంటసాల మండలం, తాడేపల్లి గ్రామ పంచాయతీ, తాడేపల్లి గ్రామం, ఆర్. సర్వే నెం: 89/2ఎ, డోర్ నెం: 1-72, 242.00 చ॥గ॥ల విస్తీర్ణములో ఆర్.సి.సి. డాబా, ఎ.సి.సి. ఎల్ & బి, ఎ.సి.సి. షెడ్ యావదాస్తి. సరిహద్దులు మరియు కొలతలు: ఉత్తరం: కొండేటి మాణిక్యం స్థలం, దక్షిణం: కొల్లూరి పోతురాజు స్థలం, తూర్పు: కొమ్ముకూరి శ్రీనివాసరావు స్థలం, పడమర: పంచాయతీ రోడ్డు. | | |
| 11 | **1. శ్రీ జొన్నల వెంకట రెడ్డి ...రుణగ్రహీత 2. శ్రీమతి జొన్నల సామ్రాజ్యం ...1వ సహ-రుణగ్రహీత 3. శ్రీ రవి కుమార్ మలినేని ...2వ సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 11-109, దశినా బజార్, నంబూర్ పోస్ట్, పెదకాకిని మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522508. **రుణ ఖాతా నెం. AP/VWD/IBPT/A000000094.** | 10/07/2025 రూ. 40,12,420/- | 25.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామ పంచాయతీ ఏరియా, నంబూరు గ్రామం, డి.నెం. 402/బి3, ఎ. 0.38 సెంట్ల విస్తీర్ణంలో ఎ. 0.06 సెంట్లు లేదా 290.4 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో ఆర్‌సిసి డాబా గృహము డోర్ నెం. 7-24/1, అసెస్‌మెంట్ నెం. 5938 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు - 30.3 అడుగులు, దక్షిణం: పాటిబండ్ల రాజయ్య మరియు ఇతరుల ఆస్తి - 87 అడుగులు, పడమర: మనుకొండ చిన్న బ్రహ్మ రెడ్డి ఆస్తి - 30.3 అడుగులు, ఉత్తరం: జొన్నల భూషి రెడ్డి ఆస్తి - 87 అడుగులు. | | |
| 12 | **1. శ్రీ అనిల్ కుమార్ కొరివి ...రుణగ్రహీత, 2. శ్రీమతి శ్రీలక్ష్మి కొరివి ...సహ-రుణగ్రహీత,** నివాసం: 1-206, కొమెరపూడి, ఆర్‌సిఎం చర్చి పక్కన, రూరల్ సత్తెనపల్లె, ఆంధ్రప్రదేశ్ - 522438. **రుణ ఖాతా నెం. AP/GNT/GNTR/A000000464.** | 19-08-2025 రూ. 10,36,302/- | 25.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పల్నాడు జిల్లా - నరసరావుపేట ఆర్.డి. - సత్తెనపల్లి ఎస్.డి. - సత్తెనపల్లి మండలం - కొమెరపూడి గ్రామ పంచాయతీ పరిధి - కొమెరపూడి గ్రామం, డి.నెం. 436/ఎ - 123.66 చ॥గ॥ల విస్తీర్ణము - డోర్ నెం. 1-206 - అసెస్‌మెంట్ నెం. 1352 స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొరివి సుభాషిణి ఇల్లు, దక్షిణం: బజార్, పడమర: కాలువ, ఉత్తరం: కొరివి నీలాంబరం ఇల్లు. | | |
| 13 | **1. శ్రీ అఖిలేష్ జూపల్లి ...రుణగ్రహీత, 2. శ్రీమతి అస్మా ఫర్వీన్ షేక్ ...సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 32-40, 1వ లేన్, హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గర, ఎంఆర్ఓ ఆఫీస్ ఎదురుగా, రాగన్నపాలెం, చిలకలూరిపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 522616. **రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000589.** | 19-08-2025 రూ. 9,18,079/- | 25.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రస్తుతం పల్నాడు జిల్లా, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట, చిలకలూరిపేట, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, బ్లాక్ నెం. 32, అసెస్‌మెంట్ నెం. 1020019952, డోర్ నెం. 32-40, డి.నెం. 809/ఎ/సి వద్ద 59.72 చ॥గ॥లు లేదా 49.93 చ॥మీ॥ల విస్తీర్ణములోని భూమి మరియు గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన 350 చ॥అ॥ల ఆర్.సి.సి. భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వద్దని చిన్నా కు చెందిన ఆస్తి - 12.6 అడుగులు, దక్షిణం: గుంటి చిన్నా కు చెందిన ఆస్తి - 43 అడుగులు, పడమర: మున్సిపల్ బజార్ - 12.6 అడుగులు, ఉత్తరం: ఆస్తి బొల్లాపల్లి దేవసహాయం - 43 అడుగులు. | | |
| 15 | **1. శ్రీ హరి శంకర్ కర్రా ....రుణగ్రహీత, 2. శ్రీమతి కర్రా అరుణ ....సహ-రుణగ్రహీత,** నివాసం: డి.నెం. 1-121, అవనిగడ్డ, అవనిగడ్డ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్ - 521121. **రుణ ఖాతా నెం. AP/VWD/GDVD/A000000102.** | 18-03-2025 రూ. 9,61,346/- | 25.11.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కృష్ణా జిల్లా, అవనిగడ్డ ఉప జిల్లా, అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామ పంచాయతీ పరిధి, అవనిగడ్డ గ్రామం, ఆర్.ఎస్. నెం. 32/1ఎ/178, 194 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో 726 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి డాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: డోర్ నెం. 1-121: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: వాసుపల్లి నాగ మల్లేశ్వరమ్మ స్థలం, ఉత్తరంం కర్రా వెంకటప్పయ్య స్థలం. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 1830/2007 తేది: 03-08-2007, ఎస్ఆర్ఓ అవనిగడ్డ 2634/1939 తేది: 24-11-1939 ఎస్ఆర్ఓ. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 27.11.2025 (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# గ్రామాలకు పల్లెపండుగ 2.0

### రూ. 6787 కోట్లతో అభివృద్ధి : ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి, నవంబర్26(నినాదం):** 'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. బహిరంగసభలో మాట్లాడారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలోమీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామన ి గుర్తుచేశారు.గత ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు.

# రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు !

గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నప్పటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతో పాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మరోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేల లోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇదిలా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్ధంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం ప్రక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్ధం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల ప్రక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగ నుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుండటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారానికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా గ్రామాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

సంపాదకీయం

# ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం

### విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు బోర్డు కొత్త మార్గదర్శకాలు

### 30 వరకు నామినల్ రోల్స్ లో తప్పులు సరిచేసుకునే అవకాశం

### తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపనున్న ఇంటర్ బోర్డు

### విద్యార్థులకు అలర్ట్.. బోర్డు కొత్త మార్గదర్శకాలు..!

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇంటర్ బోర్డు పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో, ప్రతీ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో విద్యార్థుల వ్యక్తిగత వివరాలు, విద్యా సంబంధిత వివరాలు తప్పుగా నమోదు కావడం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. పేరు, తండ్రి పేరు, గ్రూపు, మాధ్యమం, భాషా సబ్జెక్టులు వంటి కీలక అంశాల్లో తేడాలు రావడం వల్ల పరీక్ష సమయాన విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటారు.గతంలో పరీక్ష కేంద్రాల్లోనే విద్యార్థులు ఓఎంఆర్ పత్రాల్లో తప్పులు సవరించుకునే అవకాశం ఉండేది. చాలా సందర్భాల్లో తెలుగు స్థానంలో హిందీ ముద్రించబడడం, గ్రూప్ మారడం, తల్లిదండ్రుల పేర్లు తప్పుగా రావడం వంటి సమస్యల్ని అప్పటికప్పుడు సరిచేసుకునే అవకాశం ఉండేది. అయితే ఈసారి పరీక్ష కేంద్రాల్లో అలాంటి అవకాశం ఉండదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. దీనికి బదులుగా, ఈ విద్యా సంవత్సరం నుంచి పరీక్షలకు ముందుగానే వివరాల సవరణకు అవకాశం కల్పించనుంది. ఇందుకోసం డీఐఈవోలకు మరియు కాలేజీ ప్రిన్సిపాళ్లకు బోర్డు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి కాలేజీ ప్రిన్సిపాళ్లు నామినల్ రోల్స్‌ను చూపించి, అందులో ఉన్న అన్ని వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా కాలేజీలకు పిలిపించి వివరాలను క్రాస్ చెక్ చేయించి సంతకాలు తీసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ ద్వారా ఓఎంఆర్ పత్రాల్లో వచ్చే పొరపాట్లను ముందుగానే పూర్తిగా నివారించవచ్చని బోర్డు భావిస్తోంది. అంతేకాక, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కాలేజీల్లో చదువుతున్న దాదాపు 10 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్షల ఫీజులు, గడువులు, నామినల్ రోల్స్ పరిశీలన, ప్రాక్టికల్స్ షెడ్యూల్ వంటి సమాచారాన్ని ఎస్ఎంఎస్‌ల రూపంలో పంపించాలనే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పరీక్షల ఫీజు చెల్లించిన విద్యార్థులకు నవంబర్ 30 వరకు తమ నామినల్ రోల్స్‌లో ఉన్న పొరపాట్లను సవరించుకునే అవకాశం కల్పించింది. ఫీజు గడువు ముగిసిన తరువాత కూడా మరోసారి సవరణ అవకాశం ఇవ్వనున్నట్లు బోర్డు తెలిపింది. ప్రస్తుతం 92!! మంది విద్యార్థులు ఇప్పటికే పరీక్ష ఫీజులు చెల్లించడంతో, వివరాల ధృవీకరణ ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ విధంగా, ఇంటర్ బోర్డు విద్యార్థుల వివరాలను ఖచ్చితంగా సరిచేసుకునే అవకాశం అందించి, పరీక్షల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే నివారించడానికి చర్యలు చేపట్టింది.


## రిజర్వేషన్ గందరగోళంలో

# పంచాయతీ ఎన్నికలు

### చట్టం—న్యాయం—రాజకీయాల సంఘర్షణ

### 42 నుంచి 23 శాతానికి: ప్రభుత్వం వెనుకడుగు, బీసీల ఆగ్రహం, ఎన్నికల గందరగోళం

**తెలంగాణ పంచాయతీ ఎన్నికలు 2025 రాష్ట్ర రాజకీయాలను ఒకే దెబ్బకు కుదిపేశాయి. ఎన్నికల ప్రక్రియ సాధారణ పద్ధతిలో సాగాల్సిన చోట రిజర్వేషన్ల అమలు విధానం, కోర్టుల తీర్పులు, ప్రభుత్వ జీవోలు, బీసీ వర్గాల అసంతృప్తి, ఎన్నికల షెడ్యూలు అనుకోని వేళ విడుదల అన్నీ కలిసి ఒక సంక్లిష్ట స్థితి సృష్టించాయి. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ప్రకటించిన శాతం, వాటి అమలులో ఉన్న లోపాలు, హైకోర్టు—సుప్రీంకోర్టు సంఘటనలు, డెడికేషన్ కమిటీ నివేదిక—— ఈ ఎన్నికలను కేవలం స్థానిక సంస్థల ఎన్నికలుగా కాకుండా సామాజిక—రాజకీయ—న్యాయపరమైన ఉద్విగ్న పరీక్షగా మార్చాయి.**



2025లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక సంస్థల్లో బీసీలకు పెరిగిన ప్రాతినిధ్యం ఇవ్వాలన్న హామీతో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయించింది. ఇందుకు GO Ms.No.9 తేదీ 26-09-2025 ప్రాతిపదికగా మారింది. ఈ జీవో రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసల కన్నా ప్రశ్నలని ఎక్కువగా తెచ్చి పెట్టింది. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ రిజర్వేషన్ పరిమితిని దాటడానికి ప్రభుత్వం చూపిన ఆధారాలు స్పష్టంగా కనిపించలేదు. ముఖ్యంగా సుప్రీంకోర్టు 2010లో ఇచ్చిన తీర్పు ప్రకారం "ట్రిపుల్ టెస్ట్" తప్పనిసరి. అంటే ఓబిసిల సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనం పై ప్రత్యేక అధ్యయనం, ఆ అధ్యయనాన్ని అధికారికంగా ప్రకటించడం, దాని ఆధారంగా ప్రతీ నియోజకవర్గంలో రిజర్వేషన్లను క్రమపద్ధతిలో అమలు చేయడం—— వీటిని ప్రభుత్వం పూర్తిగా పాటించలేదనే సందేహాలు మొదటి దశ నుంచే హైకోర్టులో వినిపించాయి.

ఈ నేపథ్యంలో హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషనర్ల అభిప్రాయం ప్రకారం బీసీల జనాభా శాతం గురించి ప్రభుత్వం పేర్కొన్న గణాంకాలు శాస్త్రీయ పద్ధతిలో సేకరించ బడలేదు. ప్రభుత్వం ఆధారపడిన సామాజిక—ఆర్థిక—విద్యా సర్వేను సరిగ్గా నిర్వహించ లేదని, సేకరించిన డేటా బలహీనమని, ఆ డేటాను ప్రజలకు వివరంగా వెల్లడించక పోవడం అనుమానాలను మరింత పెంచిందని వాదించారు. దీంతో హైకోర్టు 2025 అక్టోబర్ 9న GO Ms.No.9 అమలును స్టే చేస్తూ పంచాయతీ ఎన్నికలు పాత రిజర్వేషన్ విధానం ప్రకారం నిర్వహించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం బీసీ వర్గాల్లో తీవ్రమైన ప్రతిస్పందన కలిగించింది. ప్రభుత్వం ఈ స్టేను నిలిపి వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించినా సుప్రీంకోర్టు "హైకోర్టు విచారణ కొనసాగుతోంది; మేము జోక్యం చేసుకోలేం" అని పేర్కొనడంతో ప్రభుత్వం వెనుదిరగాల్సి వచ్చింది. ఇది 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రభుత్వ హామీపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసింది.

రిజర్వేషన్ల అమలులో లోపాలు బయటపడ్డ కొద్దీ ప్రభుత్వం త్వరగా మరో జీవో GO Ms.No.46 తేదీ 28-10-2025 జారీ చేసి బీసీ రిజర్వేషన్‌ను తిరిగి 23 శాతానికి పరిమితం చేయాల్సి వచ్చింది. ఇదే సమయంలో డెడికేషన్ కమిటీ నివేదిక మరింత గందరగోళాన్ని సృష్టించింది. బీసీ జనాభా 50 శాతం దాటిందని కమిటీ పేర్కొన్నప్పటికీ ఆ నివేదికను ప్రజలకు పూర్తిగా వెల్లడించక పోవడం, డేటా సేకరణ స్వతంత్రతపై ప్రశ్నలు లేవనెత్తబడడం, రిజర్వేషన్ ఖరారు చేసే జిల్లా-వారీ పద్ధతిలో అనేక అసమానతలు కనిపించడం వంటివి కోర్టుల దృష్టినీ, ప్రజల అనుమానాలనూ ఆకర్షించాయి. పంచాయతీ వారీగా రిజర్వేషన్లను ఖరారు చేసే సమయంలో గత ఎన్నికలలో చోటుచేసుకున్న లోపాలను పునరావృతం చేసినట్లు అనేక ప్రాంతాల ప్రజలు విమర్శించారు. ఒక గ్రామంలో బిసి ఓటర్లు అధికంగా ఉన్నా, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల్లో ఒక్కటి కూడా బీసీలకు కేటాయించ బడక పోవడం, ఓసీల జనాభా లేని గ్రామాలలో ఆ కేటగిరీకి రిజర్వు కావడం, పేదరిక రేఖ కింద ఉన్న బీసీ వర్గాలకు ప్రాతినిధ్యం తగ్గడం వంటి సమస్యలు విస్తృతంగా వెల్లడి అయ్యాయి. గతంలో ఎస్సీ లకు కేటాయించ బడిన స్థానాలు రొటేషన్ కారణంగా జనరల్ స్థానాలు కాగా ఆ స్థానాల్లో అధిక సంఖ్యలో ఎస్సీలు ఉన్న కారణంగా వారే గెలిచే అవకాశాలు అనివార్యం కాగా, అలాగే జనరల్ స్థానాలలో కూడా అందరూ పోటీ చేసే అవకాశాలు కల్పించ బడిన క్రమంలో ప్రధానంగా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్న మాట వాస్తవం

ఇలాంటి పరిస్థితుల్లో హైకోర్టు తుది తీర్పు రావాల్సిన రోజులు దగ్గర పడుతుండగానే ఎన్నికల సంఘం అక్టోబర్ చివరి వారంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌తో మొత్తం 12,769 గ్రామ పంచాయతీలు, సుమారు 6 లక్షల ప్రజాప్రతినిధుల స్థానాలకు ఎన్నికలు జరగాల్సిన స్థితి ఏర్పడింది. హైకోర్టు తుది తీర్పు వెలువడక ముందే నోటిఫికేషన్ ఇవ్వడంతో బీసీ వర్గాల్లో అసంతృప్తి మరింత పెరిగింది. ఒకవైపు ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ అమలవుతుందన్న ఆశతో ఉన్న బీసీ వర్గాలు, మరోవైపు కోర్టుల తీర్పులు, ప్రభుత్వ వెనుకడుగు——కలగలిపి బీసీలు తమకు తగిన న్యాయం జరగలేదని భావించే వారయ్యారు. రిజర్వేషన్ల ఖరారు పద్ధతిలో ఉన్న లోపాలు కూడా గట్టిగా వెలుగులోకి వచ్చాయి. డెడికేషన్ కమిటీ నివేదికను కోర్టులో సమర్పించినప్పుడు అందులోని అనేక గణాంకాలు పునర్విమర్శ చేయాల్సిన స్థితి కనిపించిందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించినట్లు న్యాయవర్గాల్లో చర్చ.

పూర్వాపరాలు పరిశీలిస్తే ఈ వివాదానికి మూలం 1994లోని పంచాయతీ రాజ్ చట్టం సవరణల్లో ఉంది. కాలక్రమేణా రిజర్వేషన్ల శాతం పెరుగుతూ 50 శాతం పైనికి వెళ్లినప్పుడు 2010లో సుప్రీంకోర్టు దీనిపై స్పష్టమైన పరిమితి విధించింది. అదే 50 శాతం హద్దు. దీనిని దాటేందుకు ప్రత్యేక సామాజిక అధ్యయనం తప్పనిసరి. కానీ తెలంగాణ ప్రభుత్వం చేసిన సర్వే పూర్తి శాస్త్రీయ ప్రమాణాలు పాటించ లేదనే అభిప్రాయం రూపు దిద్దుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో బీసీ వర్గాల సంఖ్య 55-60 శాతం ఉందని రాజకీయ నాయకులు చెప్పినప్పటికీ అధికారిక సర్వేలో ఆ సంఖ్యను ధృవీకరించే పద్ధతులు స్పష్టంగా చూపబడలేదు. ఈ లోపంపై హైకోర్టు కూడా అసంతృప్తి వ్యక్తం చేసింది.

మొత్తంగా చూస్తే రిజర్వేషన్ల ఖరారు విధానం పటిష్ఠంగా అమలు కాకపోవడం వల్ల బీసీ వర్గాలకు తీరని నష్టం జరిగింది. వారికి లబ్ధి చేకూరాల్సిన చోట న్యాయపరమైన స్పష్టత లేకపోవడం, రాజకీయ హామీలు అమలులో వెనుకంజ వేయడం, సర్వేలు పూర్తి శాస్త్రీయత లేకపోవడం, ఎన్నికల షెడ్యూలు విడుదల సమయంలో న్యాయపరమైన అయోమయం నెలకొనడం—— ఈ ఎన్నికలను అత్యంత క్లిష్టమైన దశకు తీసుకు వచ్చాయి. హైకోర్టు తుది తీర్పు ఏ రూపంలో వచ్చినా భవిష్యత్తులో రిజర్వేషన్ నిర్మాణంపై, గ్రామీణ స్వయం పాలనలో బీసీ వర్గాల ప్రాతినిధ్యంపై, ప్రభుత్వాల నిర్ణయాధికారంపై పూర్తిస్థాయి ప్రభావం చూపడం ఖాయం. ప్రజలు, రాజకీయ పార్టీలు, న్యాయ వర్గాలు—— హైకోర్టు తీర్పు కోసం అత్యంత ఉత్కంఠతో ఎదురు చూడక తప్పని స్థితిలో...ప్రస్తుత ఎన్నికల నిర్వహణ తొందరపాటు చర్యగా భావిస్తున్నాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

### రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో

# ఎన్నికలు నిలిపివేత

కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల సంఘం ఆదేశాలు
మిగతా గ్రామాల్లో మొదలైన సర్పంచ్ హడావిడి

కరీంనగర్, నినాదం:

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు నిలిపివేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రాంచంద్రాపూర్‌కు అనుబంధంగా ఉన్న కుర్మపల్లి కొత్త పంచాయతీగా ఏర్పాటు కాగా, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని రాంచంద్రాపూర్ గ్రామస్తులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎన్నికల సంఘం ఈ రెండు గ్రామాల్లో ఎన్నికలు నిలిపివేసింది. జిల్లాల వారీగా మూడు విడుతల్లో జరిగే మండలాలు కరీంనగర్ జిల్లాలో మొదటి విడుత గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ ఉన్నాయి. రెండో విడుతలో చిగురుమామిడి, తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూర్, శంకరపట్నం, మూడో విడుత వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుస్నాబాద్, సైదాపూర్(వీ) ఉన్నాయి. ఇక జగిత్యాల జిల్లాలో □రిదటి విడుత మేడిపల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఉన్నాయి. రెండో విడుతలో జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, సారంగాపూర్, రాయికల్, బీర్పూర్, మల్యాల, కొడిమ్యాల ఉన్నాయి. మూడో విడుతలో ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో మొదటి విడుత మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, కాల్వశ్రీరాంపూర్ ఉన్నాయి. రెండో విడుతలో పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం, జూలపల్లి, మూడో విడుతలో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడతలో రుద్రంగి, వేములవాడ రూరల్, వేములవాడ, కోనరావుపేట,చందుర్తి, రెండో విడతలో బోయినపల్లి, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, మూడో విడుత గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో అభ్యర్థుల సందడి మొదలయ్యింది. బుధవారం నామినేషన్లు మొదలు కావడంతో తొలిదశ గ్రామాల్లో హడావిడి కనిపించింది.

## తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు

రాజన్న సిరిసిల్ల, : రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజునే తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు అయింది. రుద్రంగి మండలంలోని రూపులా తండాలో సర్పంచ్ పదవికి జవహర్ లాల్ నాయక్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అక్కడ ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ఏకగ్రీవ నిర్ణయానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి మద్దతు తెలపడంతో పోటీ అవసరమే లేకుండా పోయింది. జవహర్ లాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎంపికైన వెంటనే తండా అంతటా టపాసులు కాల్చి వేడుకలు జరుపుకున్నారు.గ్రామస్థులంతా కలిసి సంబరాలు చేసుకుంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. తన విజయంపై స్పందించిన సర్పంచ్ జవహర్ లాల్ నాయక్.. గ్రామ ప్రజలు చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పంచాయతీ పరిధిలో అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తండా అభివృద్ధి, ప్రాథమిక సౌకర్యాల మెరుగుదల, ప్రజల కోరికలను నెరవేర్చడం తన ప్రధాన లక్ష్యమని వెల్లడిరచారు.

# హిందీ సాహిత్య దిగ్గజం హరి వంశ్ రాయ్

### నవంబర్ 27.. హరివంశ్ రాయ్ బచ్చన్ జయంతి

డాక్టర్ హరివంశ్ రాయ్ బచ్చన్ ( 1907 నవంబరు 27 – 2003 జనవరి 18) 20 వ శతాబ్దం ప్రారంభంలో హిందీ సాహిత్యంలోని నయీ కవితా సాహిత్య ఉద్యమం లోని భారతీయ కవి. హిందీ సాహిత్యంలో సాటిలేని వారసత్వాన్ని మిగిల్చిన సాహిత్య దిగ్గజం ఆయన. 20వ శతాబ్దపు ఛాయావాద ఉద్యమం మార్గదర్శకునిగా పరిగణించబడే హరివంశ్ రాయ్ బచ్చన్ గురించి ప్రస్తావించ కుండా హిందీ సాహిత్యం గురించి ప్రస్తావించడం సాధ్యం కాదు. 60 సంవత్సరాల పాటు సాగిన సాహిత్య జీవితంతో, బచ్చన్ 30కి పైగా కవితలు రాశారు. ప్రతి ఒక్కటి శక్తివంతమైన చిత్రాలతో, సమ కాలీన సామాజిక, రాజకీయ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉన్నాయి.

హరివంశ్ రాయ్ బచ్చన్ బ్రిటిష్ ఇండియా లోని యునైటెడ్ ప్రావి న్సెస్ ఆఫ్ ఆగ్రా లోని ప్రతాప్ గఢ్ జిల్లాకు చెందిన బాబు పట్టి గ్రామం లో కాయస్థ కులంలోని శ్రీవాస్తవ వంశానికి చెందిన అవధి భారతీయ హిందూ కుటుంబంలో నవంబర్ 27, 1907న జన్మించారు.

ఆయన ముందు శ్యామాను వివాహం చేసుకోగా, ఆమె త్వరగా మరణించడంతో మళ్లీ తేజీ బచ్చన్‌ను వివాహం చేసుకున్నారు. అనేక ప్రసిద్ధ కవితలు వ్రాసారు. సిల్సిలా (1981), ఆలాప్ (1977) మరియు ఫిర్ భీ (1972) అనే బాలీవుడ్ చిత్రాలలో గీత రచయి తగా కూడా పనిచేశారు.

1941 నుండి 1957 వరకు, అలహా బాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల విభాగంలో అధ్యాపకునిగా బోధించారు. ఆ తరువాత రెండు సంవత్సరాలు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన సెయింట్ కాథరీన్ కళా శాలలో ప్రఖ్యాత ఐరిష్ రచయిత డబ్ల్యూ.బి.యీట్స్ రచనలపై పి.హెచ్.డి చేసారు. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో పి హెచ్ డి చేసిన మొదటి భారతీయునిగా గుర్తింపు పొందారు.

హరివంశ్ రాయ్ హిందీ కవిత్వం రాసేటప్పుడు సాధారణంగా సాంప్ర దాయంగా ఉపయోగించే శ్రీవాస్తవ వంశ పేరుకు బదులుగా "బచ్చన్" (బాలుడు) అనే కలం పేరును ఉపయోగించారు. భారత దేశానికి తిరిగి వచ్చిన తరువాత, అలహా బాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల సాహిత్యం బోధించారు. అలహా బాద్‌లోని ఆల్ ఇండియా రేడియోలో కూడా పని చేశారు. బచ్చన్ అనేక హిందీ భాషలలో (హిందూస్థానీ, అవధి) నిష్ణాతులు. దేవనాగరి లిపిలో రాసిన కవితల్లో హిందూస్థానీ పదజాలం విస్తృతంగా వాడారు. ఒమర్ ఖయ్యామ్ చేత పర్షియన్, ఉర్దూ కవిత్వం పట్ల ప్రభావితమయ్యారు.

బచ్చన్ తన ప్రారంభ రచన మధుశాల ద్వారా అనూహ్య గుర్తింపు పొందారు. సామాన్యుడి దృక్కోణంలో రాసిన ఆయన కవితలు దేశంలోని అసంఖ్యాక సామాన్యులకు స్వరం వినిపించాయి. బచ్చన్ కవిత్వం స్వేచ్ఛ కోసం సామాన్యుని కోరిక, జీవితం, మరణం, ప్రేమ, వాంఛ మొదలైన అనేక ఇతివృత్తాలతో ముడి పడి ఉంది. హరివంశ్ రాయ్ అనేక కవితలు ఆయన వ్యక్తిగత జీవితం, విషాదాల నుండి ప్రేరణ పొందాయి. బచ్చన్ రచించిన చాలా కవితలలో ప్రేమికుడి వేదన ప్రధానమైన ఇతివృత్తాలలో ఒకటిగా నిలిచింది. మధుశాల అనేది 135 పద్యాల కవిత్వం, ఇది హరివంశరాయ్ బచ్చన్‌ను ఎనలేని గుర్తింపు తెచ్చి పెట్టింది. ఆంగ్లం, మలయాళం, బెంగాలీ మరియు మరాఠీలోకి అనువదించ బడింది. హరివంశ్ రాయ్ బచ్చన్ రచించిన అత్యంత ప్రజాదరణ పొందిన కవితలలో ఇది ఒకటి. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే వారికి ప్రేరణగా బచ్చన్ అగ్నిపథ్' అనే కవితను రాశారు.

1969లో సాహిత్య అకాడమీ అవార్డుతో బచ్చన్ ను సత్కరించారు. 1976 లో హిందీ సాహిత్యానికి చేసిన సేవకు గాను పద్మ భూషణ్ పురస్కారాన్ని అందు కున్నారు. ఆయన భార్య తేజీ బచ్చన్ సామాజిక కార్యకర్త. హరివంశ్ రాయ్ కుమారుడు, మనుమడు పరిచయం అక్కరలేని ప్రఖ్యాత హిందీ నటులు అమితాబ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్. హిందీ సాహిత్యంలో తనదంటు ప్రత్యేక ముద్ర వేసుకున్న బచ్చన్ దీర్ఘ కాలిక అనారోగ్యానికి గురై, 2003 జనవరి 18న తనువు చాలించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
**9440595494**



# ఒత్తిడిని తగ్గించేందుకు...



త్వరగా నిద్ర లేవడం: ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా ప్రభావంతో చాలా మంది రాత్రి లేట్‌గా పడుకొని ఉదయం లేట్‌గా లేస్తున్నారు. కానీ ఇది అస్సలు మంచిది కాదు. రాత్రి త్వరగా పడుకొని ఉదయం త్వరగా నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. శరీరానికి శక్తి లభిస్తుంది. ఒత్తిడి తగ్గుతుంది.

లోతైన శ్వాస: ఉదయం నిద్రలేచిన వెంటనే 5 నిమిషాలు శ్వాస వ్యాయామాలు చేయండం అలవాటు చేసుకోవాలి. ఇది ఆక్సిజన్ సరఫరాను పెంచుతుంది. అలాగే నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తుంది. మొత్తంమీద, ఇది ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో పాటు మీరు రోజంతా యాక్టీవ్‌గా ఉండేందుకు దోహదపడుతుంది.

ధ్యానం, యోగా: ఉదయం నిద్రలేవగానే ధ్యానం లేదా యోగా చేయడం అలవాటు చేసుకోండి. ఇది మానసిక ప్రశాంతతను పెంచడంలో, ఒత్తిడిని తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. అంతేకాదు మనలోని చెడు ఆలోచలనలను దూరం చేస్తుంది. మీరు జీవింతంపై ఫోకస్ పెట్టేందుకు సహాయపడుంది.

సంగీతం వినడం: ఉదయం నిద్ర లేచిన వెంటనే మీకు ఇష్టమైన సంగీతాన్ని వినండి. ఇది మీ మనస్సుకు ఎంతో హాయినిస్తుంది. అప్పుడు మీ శరీరంలో ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది, ఇది సంతోషకరమైన హార్మోన్, ఇది మీ ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే మిమ్మల్ని ప్రశాంతంగా ఉంచుతుంది

సూర్యరశ్మిని పొందండి: ఉదయం నిద్ర లేచిన తర్వాత వ్యాయామం పూర్తి చేసుకొని కొంత సమయం ఎండలో గడపండి. ఇది మీకు తగినంత విటమిన్ డి పొందడానికి, మీ మానసిక స్థితిని మెరుగుపరచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. అలాగే, రోజును సానుకూల ఆలోచనలతో ప్రారంభించండి. పోషకమైన అల్పాహారం తీసుకోండి. ఈ అలవాట్లను మీరూ క్రమం తప్పకుండా పాటిస్తే.. కచ్చితంగా మీరు రిజల్ట్స్ చూస్తారు.

# రోజుకొకటి తింటే అమృతమే..
## కానీ వీరికి సీతాఫలం విషంతో సమానం..

వేసవికాలంలో మామిడిపండ్ల కోసం ఎంతగా ఎదురు చూస్తారో.. శీతాకాలంలో లభించే సీతాఫలాల కోసం కూడా అంతే వేచి చూసే వారు ఉంటారు.. సీతాఫలాలు రుచిలోనే కాదు%ా% ఆరోగ్యానికి కూడా ఎంతగానో మేలు చేస్తాయి.

వీటిలోని పోషకాలు.. శరీరానికి ఎంతో మేలు చేస్తాయి.. అంతేకాకుండా ఆరోగ్యాన్ని కాపాడతాయి.. సీతాఫలంలో విటమిన్ సి, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

అందుకే.. సీతాఫలాన్ని అమృత ఫలంగా పేర్కొంటారు. దీని రుచి మధురంగా ఉండటంతోపాటు.. దీనిలోని ఔషధగుణాలు పలు సమస్యలను నివారించేందుకు సహాయపడతాయి.. అయితే, సీతాఫలాన్ని అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, వాంతులు, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా, దీని విత్తనాలు విషపూరితమైనవి.. కాబట్టి వినియోగంలో జాగ్రత్త అవసరం. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు సీతాఫలాన్ని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటున్నారు ఆరోగ్యనిపుణులు.. ఈ పండు తినడం ఎవరికి మంచిది కాదు.. దాని దుష్ప్రభావాలు ఏమిటో తెలుసుకుందాం..

సీతాఫలాన్ని ఎవరు తినకూడదు?

అలెర్జీలు ఉన్నవారు: కొంతమందికి సీతాఫలం తిన్న తర్వాత దురద, దద్దుర్లు, చికాకు లేదా ఇతర అలెర్జీ లక్షణాలు కనిపించవచ్చు. అలాంటి లక్షణాలు కనిపిస్తే, సీతాఫలం తినకుండా ఉండటం మంచిది.

జీర్ణ సమస్యలు ఉన్నవారు: సీతాఫలంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి, దానిని ఎక్కువగా తినడం వల్ల ఉబ్బరం, కడుపు నొప్పి, విరేచనాలు లేదా కడుపు నిండిన భావన వంటి జీర్ణ సమస్యలు వస్తాయి.

అధిక ఐరన్ సమస్యలు ఉన్నవారు: సీతాఫలం ఐరన్ కు మంచి మూలం. అయితే, అధికంగా తీసుకుంటే, అది శరీరంలో ఇనుము స్థాయిలను పెంచుతుంది.. ఇది కడుపు నొప్పి, వికారం, మలబద్ధకం, కడుపు పొర, వాపు, పూతలు వంటి సమస్యలను కలిగిస్తుంది.

విషపూరిత విత్తనాల ప్రమాదం..

సీతాఫలం గుజ్జు ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ, దాని విత్తనాలు విషపూరితమైనవి. అందువల్ల, పండ్లను తినేటప్పుడు, విత్తనాలను తొలగించి, వాటిని మింగకుండా జాగ్రత్త వహించండి.



సీతాఫలం ఆరోగ్య ప్రయోజనాలు:

సీతాఫలం పోషకాలకు నిలయం.. ఇందులో విటమిన్ సి, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం.. పొటాషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. విటమిన్ సి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది.. ఇంకా ఇది ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడం ద్వారా శరీరాన్ని రక్షిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి.. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

సీతాఫలం ఆరోగ్యకరమైన పండు అయినప్పటికీ, దానిని తినేటప్పుడు మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా అతిగా తినే వారు జాగ్రత్తగా ఉండాలి. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, సీతాఫలాన్ని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించండి.

# గుండె వైఫల్యానికి ముందు కనిపించే 5 సంకేతాలు..!

సాధారణంగా గుండె వైఫల్యం అకస్మాత్తుగా సంభవిస్తుందని ప్రజలు నమ్ముతారు. అయితే, నిజం ఏమిటంటే గుండె వైఫల్యం అకస్మాత్తుగా వచ్చే సంఘటన కాదు.. ఇది నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్న సమస్య అని వైద్య నిపుణులు చెబుతున్నారు. చాలా మంది ప్రారంభ సంకేతాలను గుర్తించరు.. ఎందుకంటే అవి తరచుగా తేలికపాటివి.. అందుకే.. తరచుగా విస్మరిస్తారు. వాటిని సాధారణ అలసట లేదా వృద్ధాప్య ప్రభావాలుగా తప్పుగా భావిస్తారు. అయితే, గుండె వైఫల్యంలో ఈ చిన్న మార్పులను ముందుగానే గుర్తించినట్లయితే, చికిత్స ముందుగానే ప్రారంభించవచ్చు.. అలాగే.. పెద్ద సమస్యలను నివారించవచ్చు. కాబట్టి, గుండె వైఫల్యానికి ముందు కనిపించే ఐదు సంకేతాలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం..



గుండె వైఫల్యానికి అత్యంత సూక్ష్మమైన సంకేతం ఆకస్మికంగా బరువు పెరగడం. ఇది శరీరంలో ద్రవం నిలుపుదల వల్ల వస్తుంది. గుండె సరిగ్గా రక్తాన్ని పంప్ చేయలేనప్పుడు, కాళ్ళు, ఉదరం %-% శరీరంలోని ఇతర భాగాలలో వాపు ఏర్పడుతుంది.. కొన్ని రోజుల్లోనే బరువు వేగంగా పెరుగుతుంది. అయితే, ముందస్తుగా గుర్తించడం వల్ల చికిత్స త్వరగా ప్రారంభించడానికి సహాయపడుతుంది.

పడుకున్నప్పుడు దగ్గు లేదా ఊపిరి ఆడకపోవడం గుండె సమస్యలకు సంకేతం కావచ్చు. పడుకున్నప్పుడు శరీరంలో ద్రవం నిలుపుదల ఊపిరితిత్తుల వైపు కదులుతుంది.. వాయుమార్గాలను చికాకు పెడుతుంది. దగ్గును ప్రేరేపిస్తుంది.. కావున ఇలా జరుగుతుంది. దీనిని చిన్నపాటి.. దగ్గుగా తోసిపుచ్చకూడదు. గుండె పనితీరు తగడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా ప్రభావితమవుతుంది. చాలా మందికి ఆకలి లేకపోవడం, తక్కువ మొత్తంలో తిన్న తర్వాత కడుపు నిండినట్లు అనిపించడం లేదా వికారం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ సంకేతాలు గుండె శరీరమంతా రక్తాన్ని సరిగ్గా పంప్ చేయడం లేదని కూడా సూచిస్తున్నాయి. అలాంటి సమస్యలను తేలికగా తీసుకోకండి. గుండె శరీరానికి తగినంత రక్తాన్ని సరఫరా చేయలేనప్పుడు, అది నేరుగా మెదడును ప్రభావితం చేస్తుంది. దీని వలన గందరగోళం, చిన్న చిన్న విషయాలను మర్చిపోవడం లేదా ఏకాగ్రత కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిని సాధారణ అలసటగా తోసిపుచ్చకూడదు. రాత్రిపూట తరచుగా మేల్కొలుపులు రావడం, పడుకున్నప్పుడు శ్వాస ఆడకపోవడం లేదా దిండును పైకి లేపి నిద్రపోవాల్సిన అవసరం రావడం ఇవన్నీ గుండెపై ఒత్తిడి పెరిగిందని తెలిపే ప్రారంభ సంకేతాలు.. ఈ సమస్య శరీరంలో ద్రవం నిలుపుదల వల్ల కలిగే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో ముడిపడి ఉంటుంది. అందువల్ల, ఈ సమస్యను తేలికగా తీసుకోకూడదు.. ఎందుకంటే ఇది గుండె వైఫల్యం వంటి సమస్యలకు దారితీస్తుంది. ఈ లక్షణాలను గమనిస్తే.. వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి చికిత్స పొందడం మంచిది.

# గాడిద పాలు లీటరుకు రూ.7000..
## ఈ పాలలో అంత ప్రత్యేకత ఏముంది?

ఈ రోజు జాతీయ పాల దినోత్సవం. ప్రతి రోజు ఉదయాన్ని కాఫీ, టీ తాగాలంటే పాలు కావాల్సిందే. ప్రతి ఇళ్లల్లో ప్రతి రోజు ఆవుపాలు, గేదే పాలు తాగుతుంటారు.

కానీ లీటరుకు 7,000 రూపాయల వరకు ధర పలికే పాలు ఇచ్చే జంతువు గురించి మీకు తెలుసా? ఈ జంతువు గాడిద. దీనిని సాధారణంగా భారాన్ని మోసే జంతువుగా ఉపయోగిస్తారు. లేకపోతే ఈ జంతువు పనికిరానిదిగా పరిగణిస్తారు. మరి దాని పాలు ఎందుకు అంత ఖరీదైనవి? ఆ పాలలో అంత ప్రత్యేకత ఏముంది?

గాడిద పాలు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. గాడిద పాలను సౌందర్య ఉత్పత్తులను తయారు చేయడానికి ఉపయోగిస్తారని మీకు తెలియకపోవచ్చు . మీడియా నివేదికల ప్రకారం.. గాడిద పాలను అందాన్ని పెంచడానికి ఉపయోగిస్తారు. అందుకే సౌందర్య ఉత్పత్తులను తయారు చేసే కంపెనీలు ఈ పాలను ఉపయోగిస్తాయట.

వ్యాపారం ఎంత పెద్దది?

ప్రపంచవ్యాప్తంగా గాడిద పాలకు చాలా డిమాండ్ ఉందని మీకు తెలుసా ? లీటరు పాల ధర 5,000 నుండి 7,000 రూపాయల మధ్య ఉంటుంది. ఈ రోజుల్లో ఈ వ్యాపారం పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా బెంగళూరు, హైదరాబాద్ వంటి ఐటీ హబ్‌లలో పెరుగుతోంది. గాడిద పాలను నేరుగా అమ్మడం ద్వారా ఆదాయం పొందవచ్చు. అయితే ప్రాసెస్ చేసిన తర్వాత ఉత్పత్తి ధర గణనీయంగా పెరుగుతుంది . గాడిద పాలతో తయారు చేసిన జున్ను కిలోగ్రాముకు 65,000 రూపాయల వరకు అమ్ముడవుతుండగా, దాని పొడి ధర కిలోగ్రాముకు 1 లక్ష రూపాయల వరకు పెరుగుతుంది. అందుకే గాడిదను ఎప్పుడు కూడా తక్కువ అంచనా వేయవద్దు. దీని పాలతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. అందుకే వీటికి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది.

**ఎక్కడ ఉపయోగిస్తారు?**





ఇది సౌందర్య ఉత్పత్తులను తయారు చేసే కంపెనీల గురించి . దీనికి తోడు, గాడిద పాలలో అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ప్రోటీన్ మరియు యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి, పేగులో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను పెంచుతాయి , ఇది జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. లాక్టోస్ అసహనంతో బాధపడేవారు మరియు ఆవు లేదా గేదె పాలు తాగలేని వారు ఈ జంతువు పాలు తాగవచ్చు. గాడిద పాలలో రక్తంలో చక్కెర , రక్త ప్రసరణ మరియు వాపు వంటి సమస్యలకు సహాయపడే పోషకాలు ఉన్నాయి.

# మారుతి ఆల్టో కంటేగా..
## కేవలం రూ.3.5 లక్షలకే సరికొత్త 5 సీట్ల కారు

భారతీయ మార్కెట్లో అనేక సరసమైన, మెరుగైన కార్లు ఉన్నాయి. మారుతి ఆల్టో కే10 అత్యంత ప్రజాదరణ పొందిన కార్లలో ఒకటి. దీని ధర నాలుగు లక్షల రూపాయల కంటే తక్కువ. కానీ ఆల్టో కే10 కంటే చౌకైన మరొక కారు ఉంది. ఇది కూడా మారు తి సుజుకి నుండి వచ్చింది. మారుతి ఎస్-ప్రె స్సో భారతదేశంలో సరసమైన కారు. ఈ మారుతి సుజుకి కారు ధర 3.5 లక్షల రూపాయల నుంచి ప్రారంభమ వుతుంది.

**మారుతి ఆల్టో కంటే చౌకైన కారు:**
మారుతి ఆల్టో ఎక్స్-షోరూమ్ ధర రూ.369,600 నుండి ప్రారంభమవు తుంది. ఇంకా తక్కువ ధర కలిగిన మారుతి ఎస్-ప్రెస్సో రూ.349,900 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమ వుతుంది. ఎస్-ప్రెస్సో ఏడు రంగులలో లభిస్తుంది. ఇది 5,500 rpm వద్ద 49 కేడబ్ల్యు శక్తిని ఉత్పత్తి చేసే అధునాతన డ్యూయల్-జెట్, డ్యూయల్-VVT ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ లేదా AGSట్రాన్స్‌మిషన్‌తో జత చేసింది.

**మారుతి ఎస్-ప్రెస్సో భద్రతా లక్షణాలు:**
మారుతి ఎస్-ప్రెస్సోలో యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్‌తో కూడిన ఎలక్ట్రానిక్ బ్రేక్ డిస్ట్రిబ్యూషన్ కూడా ఉంది. ప్రయాణికుల భద్రత కోసం డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు ఉన్నాయి. ఈ మారుతి కారులో హిల్ హోల్డ్ అసిస్ట్‌తో రివర్స్ పార్కింగ్ సెన్సార్లు కూడా ఉన్నాయి. ఈ కారు ఆటో గేర్ షిఫ్ట్ టెక్నాలజీని కూడా అందిస్తుంది. మారుతి ఎస్-ప్రెస్సో భారత మార్కెట్లో ఎనిమిది వేరియంట్లలో లభిస్తుంది. టాప్ మోడల్ ధర రూ.524,900 (ఎక్స్-షోరూమ్).



**5 లక్షల రూపాయల శ్రేణిలో ఉత్తమ ఎంపిక:**
మారుతి ఎస్-ప్రెస్సోకు చెందిన అతిపెద్ద ప్రత్యర్థి అదే బ్రాండ్ నుండి వచ్చిన మారుతి ఆల్టో కే1010. ఆల్టో ఎక్స్-షోరూమ్ ధర రూ.3.70 లక్షల నుండి ప్రారంభమవుతుంది. రెనాల్ట్ క్విడ్ కూడా కంపెనీ అత్యంత చౌకైన కారు క్విడ్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 4.30 లక్షల నుండి ప్రారంభమై రూ. 5.99 లక్షల వరకు ఉంటుంది. టాటా టియాగో ఎస్-ప్రెస్సో కంటే కొంచెం ఖరీదైనది. కానీ ఇది రూ.5 లక్షల ధరల శ్రేణిలో మంచి కారు కూడా. టాటా టియాగో ఎక్స్-షోరూమ్ ధర రూ. 4.57 లక్షల నుండి ప్రారంభమై రూ.7.82 లక్షల వరకు ఉంటుంది.

# ఈ 5 బైక్‌లు యాక్టివా ధర కంటే తక్కువే.. మైలేజీ లీటరుకు 73 కి.మీ!

స్కూటర్ల గురించి చర్చించినప్పుడల్లా మొదట గుర్తుకు వచ్చే పేరు హోండా యాక్టివా. ఈ స్కూటర్ ప్రజలపై తనదైన ముద్ర వేసుకుంది. దీనిని అందరూ దీన్ని ఇష్టపడతారు. కానీ మీరు స్కూటర్ల కంటే బైక్‌లను ఇష్టపడితే హోండా యాక్టివా కంటే తక్కువ ధరలకు లభించే ఐదు మోటార్‌సైకిళ్ల గురించి మీకు తెలుసా? యాక్టివా కంటే తక్కువ ధరకు మీరు TVS, బజాజ్, హోండా, హీరో వంటి ప్రధాన బ్రాండ్‌ల నుండి బైక్‌లను కనుగొంటారు.

హోండా యాక్టివా ధర:

110cc ఇంజిన్ కలిగిన హోండా యాక్టివా STD (బేస్ వేరియంట్) ధర రూ. 74,619 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ), DLX వేరియంట్ ధర రూ. 84,272 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ), స్మార్ట్ వేరియంట్ ధర రూ. 87,944 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ)గా ఉంది.

బజాజ్ ప్లాటినా 100 బైక్ ధర: ఈ ప్రసిద్ధ బజాజ్ ఆటో బైక్ ధరలు రూ.65,407 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) నుండి ప్రారంభమవుతాయి. 99.59 CC, 4-స్ట్రోక్, సింగిల్-సిలిండర్ ఇంజిన్‌తో నడిచే ఇది 8.2 PS శక్తిని, 8.3 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. BikeDekho ప్రకారం.. ఈ బైక్ లీటరుకు 70 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు.

టీవీఎస్ Radeon ధర: ఈ TVS మోటార్స్ బైక్ 109.7CC, 4-స్ట్రోక్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది 8.08 bhp, 8.7 Nm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ధరలు రూ.55,100 (ఎక్స్-షోరూమ్) నుండి రూ.77,900 (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటాయి. BikeDekhoప్రకారం.. ఈ బైక్ లీటరుకు 73.68 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది.



హోండా షైన్ 100 ధర: ఈ ప్రసిద్ధ హోండా బైక్ ధర రూ.63,441 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ). 98.98 cc, 4-స్ట్రోక్ SI ఇంజిన్‌తో నడిచే ఇది 8.05 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. బైక్‌వేల్ ప్రకారం.. ఈ బైక్ లీటరుకు 65 kmpl మైలేజీని అందిస్తుంది.

హీరో HF డీలక్స్ ధర: హీరో మోటోకార్ప్ నుండి వచ్చిన ఈ ప్రసిద్ధ బైక్ ధర రూ.55,992 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ). టాప్ వేరియంట్ ధర ?68,485 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ). 8.05 Nm టార్క్ ఉత్పత్తి చేసే 97.2 CC, ఎయిర్-కూల్డ్, 4-స్ట్రోక్ ఇంజిన్‌తో ఆధారితం. బైక్‌వేల్ ప్రకారం, ఈ బైక్ లీటరుకు 65 kmpl వరకు గరిష్ట వేగాన్ని కూడా సాధించగలదు. TVS స్పోర్ట్ ధర: ఈ ప్రసిద్ధ TVS మోటార్స్ బైక్ ధర రూ.55,100 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ), రూ. 57,100 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) మధ్య ఉంటుంది. 109.7 ccఇంజిన్‌తో నడిచే ఇది 6.03 bhp, 8.7 Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. BikeDekho ప్రకారం.. ఈ బైక్ లీటరుకు 70 km వరకు మైలేజీని ఇవ్వనుంది.

## సంస్కృతిని ఛిద్రం చేస్తున్న
# 'కో-లివింగ్' వ్యాపారం!



భారతీయ సంస్కృతికి, సహనం, ధర్మానికి నిలువెత్తు నిదర్శనంగా నిలచిన భాగ్యనగరం హైదరాబాద్‌లో, ఇప్పుడు ఆధునికత, ఆర్థిక స్వాతంత్ర్యం అనే ముసుగులో విదేశీ పోకడలు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. వేల సంవత్సరాల నుండి మన సమాజాన్ని నిలబెట్టిన 'కుటుంబ వ్యవస్థ' అనే మూలస్తంభం, కేవలం అద్దె పంచుకోవడం (Rent-sharing) అనే అత్యంత ప్రాపంచిక ఆర్థిక సూత్రం ముందు కుప్పకూలిపోతోందా? అనే గందరగోళం ప్రతి సాంప్రదాయవాది మనసును తొలిచేస్తోంది. ధర్మాన్ని పాటించడం కంటే, అర్థాన్ని (డబ్బు) సంపాదించడమే పరమావధిగా మారిన ఈ తరుణంలో, యువతరం తాము పొందుతున్న 'స్వాతంత్ర్యం' నిజమైన 'మోక్షమా' (విముక్తా) లేక 'కామ' (కోరికలు) మరియు 'పాశ్చాత్య సంస్కృతి' (Western Culture) యొక్క బానిసత్వమా? అనే సందిగ్ధతలో కొట్టుమిట్టాడుతోంది.

ప్రాచీన గురుకుల వ్యవస్థ, ఆదర్శ గృహస్థ ధర్మం వంటి నియమావళి నుండి వచ్చిన మన యువత, ఇప్పుడు గోప్యత, స్వేచ్ఛ అనే పేరుతో కేవలం చదరపు అడుగులను (%ానఋతీవ టవవ%) మాత్రమే పంచుకునే ఈ 'కో-లివింగ్' (%జశీ-ాఱఙఱఅస్త్ర%) వసతి గృహాలలోకి మళ్లుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల బ్యాంక్ బ్యాలెన్స్ (ఆర్థిక విజయం) చూసి సంతోషిస్తున్నారు, కానీ వారు నివసిస్తున్న స్థలంలో 'శీల బ్యాలెన్స్' (%జ్ప్రఱఋశ్రీ ఋశ్రీఱఅఎవ%) ఎంత ఉందో ఆలోచించకపోవడం విషాదం. యుక్తవయసులో వివాహం కాని అమ్మాయి, అబ్బాయి ఒకే గదిలో, ఎలాంటి సామాజిక బాధ్యత, పెద్దల పర్యవేక్షణ లేకుండా జీవించడం అనేది ఒక తాత్కాలిక 'జీవనశైలి'గా మారినా, అది వారి జీవితానికి, వారి కుటుంబం యొక్క లిలి'ఇజ్జత్' (గౌరవం)లిలికు శాశ్వతమైన 'కళంకం' కాదా?

ఒకవైపు ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పే ఆలయాలు, మరోవైపు ఈ నైతిక పతనాన్ని ప్రోత్సహించే వ్యాపార కేంద్రాలు... ఈ రెండు విరుద్ధ శక్తుల మధ్య భాగ్యనగరం సతమతమవుతోంది. ఈ 'కో-లివింగ్' పోకడ, యువత వ్యక్తిగత ఎదుగుదలకు తోడ్పడుతుందా, లేక వారి వ్యక్తిత్వాన్ని, నైతికతను క్షీణింపజేస్తుందా? డబ్బు సంపాదించి, దానిని 'బరితెగింపు'కు లైసెన్స్‌గా వాడుకునే ఈ ధోరణిని చూసి, తరాలుగా గౌరవంగా బ్రతికిన తల్లిదండ్రులు పడుతున్న లిలి'వ్యథ'లిలిను మాటల్లో వర్ణించడం అసాధ్యం. ఈ గందరగోళ పరిస్థితిపై తక్షణమే మేధావులు, పాలకులు, ముఖ్యంగా తల్లిదండ్రులు కళ్లు తెరవాల్సిన సమయం ఆసన్నమైంది.

**కొత్త పోకడ.. పాత సరిహద్దులు చెరిపివేత**

ఇంతకాలం నగరంలో విద్యార్థులు మరియు ఉద్యోగుల కోసం బాయ్స్ హాస్టల్స్, గర్ల్స్ హాస్టల్స్, వర్కింగ్ మెన్ %డ% ఉమెన్స్ హాస్టల్స్ అనే స్పష్టమైన నివాస వ్యవస్థ ఉండేది. ఈ వ్యవస్థ కనీసం భద్రత, పర్యవేక్షణ విషయంలో సామాజిక నియంత్రణను పాటిస్తూ వచ్చింది. కానీ, ఇప్పుడు ఈ కో-లివింగ్ హాస్టల్స్ ఆ సరిహద్దులన్నింటినీ పూర్తిగా చెరిపివేశాయి. కో-లివింగ్ అనే పేరుతో, వివాహం కాని యువతీయువకులు, వారు అపరిచితులైనా, సుపరిచితులైనా సరే, ఎలాంటి సామాజిక బాధ్యత లేకుండా ఒకే గదిలో కలిసి ఉండటం సాధారణమై పోయింది. ఈ సులభమైన వసతి, యువత విచ్చలవిడితనానికి పరోక్షంగా ప్రోత్సాహాన్ని ఇస్తోందని విమర్శకులు దుయ్యబడుతున్నారు.

**తల్లిదండ్రుల మౌనం... అంతర్లీన ఆమోదమా?**

పిల్లలు ఆర్థికంగా స్థిరపడడం, సొంత కాళ్లపై నిలబడడం అనేదీ ప్రతి తల్లిదండ్రుల కల. కానీ, ఈ ఆర్థిక స్వాతంత్రం అనేది నైతిక విలువలను కాలరాసే 'బరితెగింపు'గా మారినప్పుడు తల్లిదండ్రులు మేల్కోవాల్సిన అవసరం ఉంది. అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లల డబ్బు సంపాదనకే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప, వారు నగరంలో ఎక్కడ ఉంటున్నారు, ఎలా ఉంటున్నారు అనే విషయంలో పర్యవేక్షణను పూర్తిగా విస్మరిస్తున్నారు. తమ పిల్లలు సంపాదిస్తున్నారన్న ఆనందంలో, వారు తమ శీలాన్ని కోల్పోతున్నారనే చేదు నిజాన్ని విస్మరిస్తున్నారు.

?తమ పిల్లల కారణంగా కుటుంబ గౌరవం పోగొట్టుకుంటున్న తల్లిదండ్రులు పడుతున్న వేదన ఎవరికీ అర్థం కానిది. వారి దయనీయమైన పరిస్థితి వర్ణనాతీతం. ఈ కో-లివింగ్ సంస్కృతి పట్ల తల్లిదండ్రులు వహిస్తున్న మౌనం పరోక్షంగా ఈ విధ్వంసానికి అంగీకారాన్ని తెలుపుతోందని సామాజిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. పిల్లల ఆర్థిక విజయాన్ని కాంక్షించినట్లే, వారి ధార్మిక, నైతిక బంధనాలకు కూడా తల్లిదండ్రులు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం వచ్చింది.

**ప్రభుత్వ జోక్యం, నియంత్రణ తక్షణ అవసరం**

ఇలాంటి ఆధునిక పోకడలు భారతీయ సంస్కృతి, మన తరతరాల కుటుంబ సాంప్రదాయాలకు తీవ్రమైన విఘాతం కలిగిస్తున్నాయి. వ్యక్తిగత స్వేచ్ఛ ముసుగులో జరుగుతున్న ఈ సామాజిక పతనానికి అడ్డుకట్ట వేయడం తక్షణ అవసరం. అందుకే, తక్షణం ఇలాంటి కో-లివింగ్ హాస్టల్స్ వ్యాపారంపై ప్రభుత్వం తగు నియంత్రణా చర్యలు తీసుకోవాలని, హాస్టల్స్ నిర్వహణకు సంబంధించి స్పష్టమైన చట్టాలు, నిబంధనలు రూపొందించాలని సమాజం మరియు తల్లిదండ్రులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ పోకడ దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు కూడా విస్తరించి, భారతీయ సమాజపు మూలాలను పెకిలించి వేస్తుందనే భయం ఉంది.

**వెంక గారి భూమయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

### వివాహ వ్యవస్థపై కోలుకోలేని దెబ్బ

భారతీయ సమాజంలో అత్యంత పవిత్రంగా భావించే వివాహ వ్యవస్థపై ఈ కో-లివింగ్ పోకడ కోలుకోలేని దెబ్బ తీస్తోంది. యుక్తవయసులో అపరిచితులైనా, స్నేహితులైనా సరే ఒకే గదిలో కలిసి ఉండటం అనేది, భవిష్యత్తులో వారి వైవాహిక జీవితంపై ప్రభావం చూపుతుంది. 'సంస్కారము', 'శీలము' అనేవి వివాహ బంధానికి మూలాధారాలు. ఈ మూలాలను నిర్లక్ష్యం చేస్తూ, తాత్కాలిక సౌలభ్యం కోసం ఇలాంటి వసతిని ఎంచుకోవడం ద్వారా, యువత తమ భవిష్యత్తు జీవితాన్ని, ముఖ్యంగా వివాహం చేసుకునే సమయంలో తమ భాగస్వామి కుటుంబ గౌరవాన్ని తాకట్టు పెడుతున్నారనే ఆందోళన బలంగా ఉంది. ఇలాంటి సామాజిక పోకడలు పరువు, గౌరవానికి అత్యంత విలువ ఇచ్చే కుటుంబాలలో అవమానం మరియు మానసిక వేదనకు కారణమవుతున్నాయి.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అల్వాల్, నవంబర్ 26( నినాదం):** నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం మనదేశంలో సంవిధాన్ దివస్ అని జరుపుకుంటారు ఇది దేశ పురోగతికి మార్గ నిర్దేశం చేయడంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు అల్వాల్ లోని బాలికల ఉన్నత పాఠశాలలో ఈరోజు గద్దర్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ సూర్య కిరణ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటూ ఇటీవల 22న భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల విజేతలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు వి ఎస్ ఎన్ మూర్తి సిద్ధోజి రావు మల్లారెడ్డి మురళీకృష్ణ టి ఇంద్రజ జాకబ్ ఆశ శ్రీరాములు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**సిద్దిపేట నవంబర్ 26 (నినాదం):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామానికి చెందిన వివాహంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆత్మీయ కానుకను అందించి నూతన దంపతులను ఆశీర్వదించారు మాజీ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూకుట రాజిరెడ్డి. మాజీ సర్పంచ్ అజీజ్ నాయిని రవీందర్ రెడ్డి పుప్పాల నారాయణ గోనెపల్లి రాములు గౌడ్ గోనెపల్లి తిరుపతి గౌడ్ పరకాల రాకేష్ గౌడ్ గంగిశెట్టి దుద్దెడ లక్ష్మయ్య గౌడ్ శ్రీనివాస్, గట్టుబాలరాజు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కొడంగల్, నవంబర్, 26(నినాదం):** బొంరాస్ పేట్ మండలం లోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒక రోజు పాఠశాలను నిర్వహించారు. విజయలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా, వెంకటేష్ ఎంఈఓ గా, గణేష్ డిఈఓ గా వ్యవహరించారు. అనంతరం వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వెంకట్ రెడ్డి, చైర్మన్ వసంత, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు వెంకట్రాములు గౌడ్, అంజిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పర్శయ్య



**సిద్దిపేట, నవంబర్ 26(నినాదం):** మిరుదొడ్డి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా లింగుపల్లి గ్రామానికి చెందిన పెద్దలింగన్నగారి పర్శయ్య ఎన్నికయ్యారు. రైతు బిడ్డ అయిన పర్శయ్యకు పదవి రావడంతో పల్లె రైతులు అభినందనలు తెలుపుతున్నారు. రైతు బిడ్డలే మార్కెట్ కమిటీలు చైర్మన్, డైరెక్టర్లుగా ఉంటేనే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించినందుకు పర్శయ్య ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నియంతృత్వ ధోరణిలో రేవంత్ పాలన

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబరు 26 (నినాదం):** ఎటువంటి ప్రజాభిప్రాయం లేకుండా శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో కలుపుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నగరంలోని తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకత్వంలో నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సారథ్యంలో మోస్ట్ లివబుల్ సిటీగా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకొని శరవేగంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్ నగరం కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక వెనుకబడింది. ప్రభుత్వము హైదరాబాద్ నగరాన్ని తమ ఖజానా నింపే బంగారు బాతుగానే చూస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలో ఎటువంటి చర్యలు చేపట్టక ఘోరంగా విఫలమైందని విమర్శించారు. జీహెచ్ఎంసి పరిధిని ఔటర్ రింగ్ రోడ్డు వరకు చేయదలుచుకున్నట్లు తీసుకున్న నిర్ణయములో ప్రభుత్వ బాధ్యతారాహిత్యం, అర్థరహితమని అర్థమవుతుందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో 2000 – 2016 ఇష్టం వచ్చినట్టు మున్సిపాలిటీలను విలీనం చేసి తప్పు చేసింది. ఇష్టం వచ్చినట్టు మున్సిపాలిటీలను ఏర్పాటుచేసి ప్రజలకు మౌలిక వసతులు కల్పించలేక ఘోరంగా విఫలమైంది. గత కాంగ్రెస్ పాలనలో 15 రోజులకు ఒకసారి మంచి నీరు సరఫరాతో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారు. తెలంగాణ



రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పెద్దలు కేసీఆర్ తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కంకణ బద్ధులై గోదావరి జలాలను నగరానికి తెచ్చి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కెసిఆర్, కేటీఆర్ కే దక్కుతుందన్నారు. 2016 లో మౌలిక వసతుల కల్పనలో, శాంతిభద్రతల అదుపుతో చక్కటి నగరంగా హైదరాబాద్ నగరం గుర్తింపు తెచ్చుకున్నదని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో చేసిన తప్పులను మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సరి చేసుకుంటూ వచ్చామని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మళ్లీ అదే తప్పు చేస్తున్నారు. భవిష్యత్తులో రానున్న మా ప్రభుత్వంలో మళ్ళీ మేమే సరి చేసుకుంటూ రావాలా...? అని ప్రశ్నించారు. శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో కలపడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, శివారు మున్సిపాలిటీల విలీనం ద్వారా అధిక పన్ను వసూలు చేపట్టి ఎలా ప్రజల నుంచి డబ్బులు దండుకోవాలా? ఎలా ఢిల్లీకి పంపించాలా అనే దురాలోచన తప్పితే ప్రజలకు మేలు చేస్తారన్న ఆలోచన లేదని ఎద్దేవా చేశారు.

పరిపాలనా సౌలభ్యం కోసం పది కార్పొరేషన్లను, 17 మున్సిపాలిటీలను ఏర్పాటుచేసిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. శివారు మున్సిపాలిటీలు హైదరాబాదులో విలీనం చేయడం పూర్తి అశాస్త్రీయమని ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకపోవడం, ఎమ్మెల్యేలు, ఎంపీల అభిప్రాయం తీసుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత చర్యలకు నిదర్శనమని పేర్కొన్నారు. వాస్తవానికి చిన్న మున్సిపాలిటీలతో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చన్నారు. శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో కలిపితే సమస్యల పరిష్కారానికి ఎవరు కమిషనర్ తో సమస్యలపై మాట్లాడాలి...? ఎవరు మేయర్ ని కలవాలి అని ప్రశ్నించారు. కెసిఆర్ నాయకత్వంలో అధికార వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యమని పది జిల్లాల నుంచి 33 జిల్లాలను చేసి, కొత్త మండలాలను, రెవెన్యూ డివిజన్లను, పోలీస్ కమిషనరేట్లను పరిపాలరావు వికేంద్రీకరణ ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేశామని వివరించారు. వికేంద్రీకరణను వదిలి కేంద్రీకరణ వైపుగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం పైరవీకారులకు, బడా వ్యాపారులకు లాభం చేకూర్చే నిర్ణయమే తప్ప పేద ప్రజలకు ఎటువంటి మేలు చేకూరదని విమర్శించారు. ఇప్పటికే మున్సిపాలిటీలలో శానిటేషన్ విభాగంలో సిబ్బంది చేయాల్సిన పనిని కూడా హైడ్రా చేస్తుందని హైడ్రా కమిషనర్ అంటున్నారు. శివారు మున్సిపాలిటీల విలీనంపై స్టేక్ హోల్డర్, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. లేకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ ఎల్ పి, విప్, ఎమ్మెల్యే కే పి వివేకానంద హెచ్చరించారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





## యువనేత బొంగునూరు కిషోర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం129 డివిజన్ న్యూ శివాలయ నగర్ లో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బికెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా పేద మధ్య తరగతి ప్రజలు నివసించే ప్రాంతాలలో ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. బికెఆర్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న ఉచిత వైద్య శిబిరాలకు ప్రజల నుండి మంచి ఆదరణ లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో బికెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు మరెన్నో సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని కిషోర్ రెడ్డి వివరించారు. బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత వైద్య శిబిరాలకు సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందం పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరుష శైలం యాదవ్, నరసింహారెడ్డి, ఏ ఆర్ సాదు యాదవ్, గజ జగన్ ముదిరాజ్, రచ్చ నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మౌనిష్ యాదవ్, డివిజన్ యూత్ అధ్యక్షులు శివ, తేజ, సందీప్ రెడ్డి, నాని, నరేష్, మహేష్, సమీర్, హరీష్, హరిదాస్, వెంకన్న, శ్రీనివాస్, కాలనీ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల మహోన్నత శక్తి "రాజ్యాంగం"

### సంస్కృతి స్కూల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**చేవెళ్ల, నవంబర్ 26(నినాదం):** ప్రజల మహోన్నత శక్తి భారత రాజ్యాంగం అని సంస్కృతి స్కూల్ ప్రిన్సిపాల్ రెహానా పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ పామెన వార్డులోని సంస్కృతి స్కూల్లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెహానా పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగ నిర్మాణ చరిత్రను వివరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో దాదాపు మూడు సంవత్సరాలపాటు సాగిన రాజ్యాంగ రూపకల్పన ప్రక్రియ చివరకు 1949 నవంబర్ 26న పూర్తై, 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన విషయాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అంబేద్కర్ దూరదృష్టితో రూపొందించిన భారత రాజ్యాంగం సమాన హక్కులు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సోదరభావానికి పునాది వేసిందని ఆమె తెలిపారు. పౌర హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా పాటించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని రెహానా విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో పౌర జాగృతి పెంపొందించే లక్ష్యంతో చట్టపాలన, సమాజంలో బాధ్యతాయుత ప్రవర్తన, దేశ ఆస్తుల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలను ప్రసంగాలకు ఆహ్వానించి, రాజ్యాంగ దినోత్సవం నేపథ్యంపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేసేలా అవకాశం కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### జలమండలి ఎండిని మర్యాదపూర్వంగా కలిసిన కార్పొరేటర్లు



**అల్వాల్, నవంబర్ 26 (నినాదం):** జలమండలి ఎండి అశోక్ రెడ్డి గారిని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ చంద్రనాథ్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, మర్యాద పూర్వకంగా కలసి యు జి డి పనులకు నిధులు మంజూరు చేయాలని మంజీర వాటర్ ఈస్ట్ ఆనంద్ డివిజన్ మరియు మచ్చ బొల్లారం ఏరియాలలో కొన్ని కాలనీ లలో మరియు స్లమ్ ఏరియాలలో పేజర్ రావడం లేదని వాటర్ పేజర్ పెంచాలని కోరడం జరిగింది.

# ప్రజాస్వామ్యానికి పునాది రాజ్యాంగం

## సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

**చేవెళ్ళ నవంబర్ 26 (నినాదం):** ప్రజాస్వామ్యానికి పునాది భారత రాజ్యాంగం అని వివిధ ప్రజాసంకల్ నాయకులు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని, బుధవారం చేవెళ్ళ పట్టణ కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగం, పునాది అని భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా అతిపెద్ద గొప్ప రాజ్యాంగమని, మానవ విలువలు కలిగిన రాజ్యాంగం అని అన్నారు. భారతదేశంలో రాజ్యాంగం సర్వోన్నతమైనదని, దేశంలోని అన్ని వ్యవస్థలు, సంస్థలు భారత రాజ్యాంగ పరిధికి లోబడే పనిచేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత భారతీయులందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, సమతాసైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్,



ఆలిండియా జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్, సమతాసైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు రామస్వామి, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచనపల్లి రాంచందర్, ఆలిండియా అంబేద్కర్ జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్, మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి గణేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తలారి శ్రీనివాస్, భీమ్ రాజు, సున్నపు నర్సింలు, నాయకులు వినోద్ గౌడ్, సాలే శ్రీకాంత్, గోపాల్ రెడ్డి, కలీమ్, నరేందర్, షరీఫ్, మొండివాగు ఖదీర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలకు మైలురాయి ఇందిరమ్మ ఇండ్ల పథకం

## జెయంసి మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్

## హాజరైన మాజీ డిప్యూటీ మేయర్

**జవహర్‌నగర్, నవంబర్ 26 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వానికి మరో కీర్తి కిరీటం, ప్రభుత్వ పథకాలకు మైలురాయి ఈ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ డివిజన్ కెసిఆర్ నగరవాసి పడకంటి గౌతమికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం కింద ఇల్లు మంజూరవ్వగా బుధవారం ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, డిప్యూటీ మేయర్లు శాంతి కోటేష్ గౌడ్, రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తలు హాజరై కొబ్బరికాయ కొట్టి భూమి పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రారంభించిందని ఈ పథకాలు రాష్ట్ర అభివృద్ధికి తద్వారా తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నాయని ఈ పథకాలలో ముఖ్యమైన పథకం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మన జవహర్ నగర్ ప్రజలకు పెద్ద సంఖ్యలో మంజూరవడం ముదావమన్నారు. ఇందిరమ్మ కలలు కన్న ఇందిరమ్మ రాజ్యం త్వరలోనే సహకారమవుతుందన్న నమ్మకం ఉందన్నారు. సంక్షేమ పథకాలలో తెలంగాణ ప్రభుత్వం మిగతా అన్ని రాష్ట్రాల అంటే



ముందు వరసలో ఉండడం తెలంగాణ కీర్తి పతాకానికి మైలురాయి అన్నారు. అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో పేద ప్రజలే ఎక్కువగా నివసిస్తున్నారని వారికి కనీస అవసరాలు అయిన కూడు ,గుడ్డ, నీరు, గూడు ఇవి మానవునికి కనీస అవసరాలు అన్నారు. ప్రభుత్వం మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు ఎక్కువ నిధులు కేటాయించి పట్టణీకరణ అభివృద్ధికి కంకణం కట్టుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారింగుల శంకర్ గౌడ్, కల్లేపల్లి సదానంద్, డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, సామాజిక సేవకుడు బూడిద వెంకటేష్, భాషపల్లి రమేష్ చారి, మారోజు రమేష్ బాబు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేణు, అంజయ్య, పాత్రికేయులు ఆకుల నరసింహ, సత్యనారాయణ, పందిరి శ్రీనివాసులు, తూటి శ్రీనివాసులు, మధు గౌడ్, నాగరాజు, కాలనీవాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరికీ ఉంది

## మల్కాజ్గిరి డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సెల్ సభ్యులు శరణగిరి దుంపల

**అల్వాల్, నవంబర్ 26 (నినాదం):** 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అల్వాల్ లోతుకుంటలో విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బుధవారం. పూలమాలవేసి నివాళులర్పించిన మల్కాజ్గిరి డివిజనల్ ఎస్సీ ఎస్టి విజిలెన్స్ కమిటీ సభ్యులు శరణ గిరి దుంపల పూలమాలవేసి నివాళు లర్పించారు. పటిష్టమైన రాజ్యాంగం రచన కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లనే సాధ్యమైందని ఆయన చెప్పారు. దాన్ని కాపాడుకోవాల్సిన భారతదేశ పౌరులు అందరి పైన ఉందని తెలిపారు . కార్యక్రమంలో లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు, ఆస శ్రవణ్ కుమార్, సురేష్ రజక, రమేష్ పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం ఒక సబ్జెక్టుగా బోధించాలి

**కొడంగల్, నవంబర్, 26(నినాదం):** భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఎక్కడలేని విధంగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మేధస్సు కి యావత్ భారతదేశం రుణపడి ఉందని గుర్తు చేశారు భారత ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఇంకా పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదని ఈ భారత రాజ్యాంగాన్ని ఒక పాఠ్య పుస్తకముగా, ఒక ప్రత్యేక సబ్జెక్టుగా దేశమంతటా విద్యార్థులకు బోధించాల్సిన అవసరం ఉందని దీనిపైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రజాస్వామ్య దేశంలో ఇంకా అసమానతలు పూర్తి తొలగిపోలేదని సమానత్వం అందడం లేదని అనేక రకాల వర్గ



భేదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఇది ప్రజాస్వామ్యానికి మచ్చా అని చెప్పి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు యు రమేష్ బాబు ఇసుమప్ప గంటి సురేష్ కుమార్ మాసాని వెంకటయ్య ఎస్ఎం గౌసన్, షాకీర్ ,శామప్ప , మల్కప్ప,బసవరాజు, మోహన్ , మైబిలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలను పరిశీలించిన ఎమ్మెల్యే

**అల్వాల్, నవంబర్ 26 (నినాదం):** మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి దుండిగల్‌లోని అరుంధతి ఆస్పత్రిను మల్కాజ్గిరి నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు. ఆస్పత్రిలో ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి, రాష్ట్రం నలుమూలలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచికూడాప్రజలుసేవలనువినియోగించుకుంటున్న విధానాన్ని సమీక్షించారు. అత్యాధునిక సౌకర్యాలతో, పేద ప్రజలకు పూర్తిగా ఉచితంగా వైద్యసేవలు అందించడం అరుంధతి ఆస్పత్రి ప్రత్యేకతగా ఉందని నాయకులు పేర్కొన్నారు. మల్కాజ్గిరి ప్రజలు ఈ సేవలను మరింతగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్ధం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్,



డోలి రమేష్, చిన్న యాదవ్,అమీనుద్దీన్, భాగ్యానంద్ రావు, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, నవాబ్, దినేష్ తదితరులు. అరుంధతి ఆస్పత్రి సేవలు పేద ప్రజలకు వరం వంటివని నాయకులు అభిప్రాయపడ్డారు.

## రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ పున:నిర్మాణంలో

## పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ షాపూర్ నగర్ గుండు (విజయ్) ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పుణ: నిర్మాణ చేపడుతున్న సందర్భంగా వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా నిలవాలని, అందుకు ఆలయాల పరిసరాలను దేవాలయాన్ని పరిశుభ్రతగా ఉంచడంతోపాటు భక్తి ఉట్టిపడే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, గురువా రెడ్డి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చర్లపల్లి కాలనీల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం

### నేమూరి మహేష్ గౌడ్



**కాప్రా, నవంబర్ 26 ( నినాదం) :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ రోడ్ నెంబర్ 1 లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ కాలనీల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషికి డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, పండాల శివకుమార్ గౌడ్, కాలనీ అధ్యక్షులు యావపురం రవి, కరుణాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సాదిక్, వెంకటేష్, శ్రీశైలం, నరేంద్ర గౌడ్, వంశి రెడ్డి, సరా అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ, కనకరాజు గౌడ్, బుచ్చన్న గారి శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా బోర్డు ఏర్పాటు



**అల్వాల్, నవంబర్ 26 (నినాదం):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ జొన్నబండ పరిధిలోని కాశీపురం కాలనీ పార్క్ లో హైడ్రా సీఐ మల్లేశ్వర్ ఆధ్వర్యంలో హైడ్రా బోర్డు ఏర్పాటు చేసారు . ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పార్కు అన్యాక్రాంతం కాకుండా కాలనీ లోని పార్కు ను కాపాడుకోవడం కోసం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసామని దానికి తక్షణమే స్పందించి అల్వాల్ సీఐ మల్లేశ్వర్ కి చెప్పి బోర్డు ఏర్పాటు చేయించినందుకు రంగ నాథ్ గారికి ,హైడ్రా సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా అల్వాల్ సీఐ మల్లేశ్వర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మన్మధ రెడ్డి, కాలనీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, అలాగే కాలనీ ప్రతినిధులు మహిపాల్ రావు, రమేశ్, రామ్ రెడ్డి, సతీష్ శర్మ, శ్రీలత, స్వేత, కల్యాణి, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా రథసారధికి
# ఘన సన్మానం చేసిన వోడితల ప్రణవ్



**జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం):**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడిగా చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం ఎన్నికైన సందర్భంగా కరీంనగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం వారిని శాలువాతో,పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హుజూరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని దాన్ని మరింత జనంలోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ జిల్లా నాయకులు సాయిని రవి హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ జమ్మికుంట మండల అధ్యక్షుడు పరశురామారావు ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ మైనార్టీ నాయకులు ఎండి అప్సర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా
# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో బుధవారం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగమని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించాలనీ, దేశ గౌరవాన్ని పెంపొందించాలని అన్నారు. రాజ్యాంగ ఏర్పాటుకు అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్. కె. మాధవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదెలు కుమార్, డాక్టర్ కె. గణేష్, కె ఉమాకిరణ్, ఎల్ రవీందర్, పి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్. మమత, డాక్టర్ పి. సుష్మ, డాక్టర్ పి. రవిప్రకాశ్, సాయికుమార్, అరుణ్ రాజ్, దీనా, అనూష విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్‌లో ఘనంగా
# రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన**
**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 26(నినాదం):**భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలో చాలా గొప్పనైనదని, ఇతర దేశాలకు ఆదర్శనీయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కుని ఏర్పాటు, చేసినటువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని విషయాలు సంక్షేమానికి పెద్ద పీట వేస్తాయని ప్రజలందరికీ కనీస అవసరాలను కల్పించడంలో కీలకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ప్రభుత్వం నిర్వర్తించాల్సినటువంటి బాధ్యతలను రాజ్యాంగంలో చక్కగా తెలియపరచడం జరిగినదని వాటన్నిటిని కూడా ప్రభుత్వాలు వివిధ సందర్భాలలో తప్పనిసరిగా అమలుపరిచి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు.భారత రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా సంవిధాన్ దినోత్సవంగా జరుపుకుంటారని ఇదే రోజున జాతీయ చట్ట దినోత్సవం కూడా జరుపుకుంటారని చెప్పారు. రాజ్యాంగాన్ని దత్తత తీసుకున్న నేడు భారత రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియపరుస్తామని, ప్రధానంగా రాజ్యాంగం ప్రాధాన్యత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని, రాజ్యాంగం ప్రాధాన్యత ఆశయాలను గురించి తెలియపరచడం జరుగుతుందని అన్నారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద వర్గాలకు ఎటువంటి హాని జరగకుండా వారి సంక్షేమమే పరమావధిగా భావించి ప్రత్యేకమైన ప్రణాళికలను, విషయాలను రాజ్యాంగంలో పొందుపరచాలని పూర్తి చేశారు. ప్రజలందరూ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని భారత రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**అంబేద్కర్‌కు ఘన నివాళులు**



**జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం):**భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని బుధవారం జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో సీనియర్ న్యాయవాది మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట తాహసిల్దార్ వెంకట్ రెడ్డి అందరితో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు అల్లం చంద్రయ్యని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెం సారంగపాణి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మారుపాటి సూర్య, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ బుడిగె శ్రీకాంత్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాచపల్లి రమేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొట్టె ప్రభుదాస్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు నాగేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ దొడ్డె సంధ్య, సేవ దళ్ మండల అధ్యక్షుడు పవన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండి సలీం, మాజీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఎగ్గని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం, గుల్లి జఫనియా, దొడ్డె నవీన్, పంజాల అజయ్ గౌడ్, కోడుగుటి మొగిలయ్య, గంగారపు మహేష్, పాతకాల అనిల్, పాతకాల ప్రవీణ్, మైస సురేష్, ఎగిత అశోక్, ఎండి చాంద్ పాషా, తిరుపతి శ్రీనివాసు, మడిపల్లి అశోక్, అల్లం చంద్రయ్య, దొడ్డె శ్రీకాంత్, యాట్ల అశోక్, రోమల రాజకుమార్, పొనగంటి రవీందర్, పొన్నగంటి విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు మరియు విద్యుదయ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పుట్టిందే ప్రజలను నట్టేట ముంచడానికే

**చెక్ డ్యాం లు నిర్మాణం మూన్నాళ్ల ముచ్చటగా మారాయి..**
**నాణ్యత లోపంతోనే చెక్ డ్యాములు ధ్వంసం...**
**తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్పై నిందలు..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు**



**కరీంనగర్, నవంబర్ 26 (నినాదం):**బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే ప్రజలను నట్టేట ముంచడానికి అని 300 కోట్ల రూపాయలతో నిర్మించిన చెక్ డ్యాములు మూనాళ్ళ ముచ్చటగా మిగిలాయని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మండిపడ్డారు.కరీంనగర్ లో బుధవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయ రమణరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ., కోట్లాది రూపాయలతో కరీంనగర్ నుండి మంథని ముత్తారం వరకు నిర్మాణం చేపట్టిన 8 చెక్ డ్యాం లలో నాణ్యత లేక కూలిపోతుంటే బిఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని అన్నారు.వాగులపై చెక్ డ్యాములు నాణ్యత లేకుండా కట్టారని మంథని నుండి కరీంనగర్ వరకు నిర్మించిన చెక్ డ్యాములలో నాణ్యత లేదని డిజైన్ కరెక్టు లేదని మలహర్, మండలం నుండి శ్రీరాంపూర్, ముత్తారం, ఓదెల, సుల్తానాబాద్, కరీంనగర్ వరకు నిర్మించిన చెక్ డ్యాములు డిజైన్ చేసి కాంట్రాక్టు పిలిచి నిర్మాణం చేపట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అవి కూలిపోవడంతో బావా బామ్మర్దులు ఇద్దరు అబద్ధాలు నెత్తి నెత్తుకొని రోజు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎనిమిది చెక్ డ్యాములు నిర్మాణం చేపడితే గుంపుల, తనుగుల, జమ్మికుంట మధ్యలో ఉన్న డ్యాం 2020లోనే కూలిపోయాయని అప్పుడు భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నది హరీష్ రావు కాద అని అన్నారు. రైతుల కోసం కట్టింది కాదని కేవలం ఇసుక దొంగలుగా మారేందుకు బిఆర్ఎస్ వారేసని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ మండలం మీర్జాంపేట(పోచంపల్లి)లో నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ నాలుగు సంవత్సరాల క్రితమే కూలిపోయిందని పేర్కొన్నారు. రూపు నారాయణ పేట, వీణవంక చెక్ డ్యాం లు సైతం కూలి పోయాయని పేర్కొన్నారు. మడక, మల్లారెడ్డి పల్లె లో ఉన్న చెక్ డాం కూలిపోయిందని సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి, నీరుకుల్ల, గొల్లపల్లి, ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి లోని వి సైతం కూలిపోయిందని పేర్కొన్నారు. సిరిసిల్లలో దళితులను కొట్టి జైలులో పెట్టించి ఇసుకను ఎత్తుకు పోయింది మీ కుటుంబమేనని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణం అద్భుతమని చెప్పుకుంటున్న మీరు టూరిజం ప్లాంట్ అంటూ చెప్పుకొచ్చారని అది ప్రస్తుతం కూలిపోయిందని పేర్కొన్నారు. చెక్ డాం పేల్చి వేశారని మీరు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని నిరూపించకుంటే హరీష్ రావు రాజకీయాల నుండి తప్పుకుంటావా అని సవాల్ విసిరారు. హుస్సేన్ మియా వాగులో నిర్మించిన చెక్ డ్యాములు సైతం మూడు కూలి పోయాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న 2009 -14 లో గంగారం దగ్గర 14 కోట్లతో నిర్మాణం చేసిన చెక్ డాం ఎన్ని వరదలు వచ్చినా అలాగే ఉందని అన్నారు. 9 ఏళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని ప్రజలు అంతా గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కర్ర కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు,కర్ర రాజశేఖర్,ఆకుల నర్సన్న,గోపగాని సరయ్య గౌడ్,మూల ప్రేమ్ సాగర్, ఆళ్ల సుమన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో అన్ని వర్గాలను మోసం చేసిన ప్రభుత్వం

**మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, నవంబర్ 26(నినాదం) :** రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా వారు ఇచ్చిన హామీలను ఎండగడుతూ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజల మధ్యలోకి వెళ్లి ప్రజలకు వివరించి భారతీయ జనతా పార్టీ తయారుచేసిన కరపత్రాల పంపిణీ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఎన్నికల హామీలన్నీ కూడా తుంగలో తొక్కిందని మహిళా సోదరమణులకు ఇస్తామన్న నెలకు 2500 రూపాయలు కానీ వృద్ధులకు వికలాంగులకు ఇస్తాము అన్న పెన్షన్ 2000 నుంచి 4000 , 3000 నుంచి 6000 ఇస్తామన్నా విషయంలో గానీ ప్రతి చదువుకునే మహిళా విద్యార్థులకు ఇస్తామన్న స్కూటీలు గానీ అంతేకాకుండా మిగతా ఏ హామీలు కూడా నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అదేవిధంగా అనేక రకంగా బస్ చార్జీలు పెంచే విషయంలో కావచ్చు , రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించలేని పరిస్థితి పండించిన పంటలను కొనలేని పరిస్థితి గ్రామాలకు పట్టణాలకు ఒక్క రూపాయి కూడా ప్రత్యేక నిధులను విడుదల చేయకుండా మరియు ఎలక్షన్లు జరపకుండా ప్రజలను స్థానిక సంస్థలను వంచించిన పరిస్థితి ఇవన్నీ కూడా ప్రజలకు వివరిస్తూ ప్రజలకు తెలియజేయడం జరిగింది ప్రజలు ఈ సందర్భంగా చాలా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిన విషయాలను ప్రజలు వివరించడం జరిగింది కాబట్టి తప్పకుండా ఎప్పుడు ఏ సందర్భం వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ సరైన బుద్ధి చెప్పే విధంగా ప్రజలు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని చెప్పి ఈ సందర్భంగా చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొందల ప్రవీణ్, ఉపేందర్, పండుగ నాగరాజు, శ్రీనివాస్ గాంధీ,రాజ్ ప్రభాకర్,కుంభం అనిల్,హమీద్,బాలు, బీమారి సత్యం,శ్రీకాంత్,మేకల కిరణ్,మహేందర్ మరియు పెద్ద ఎత్తున బిజెపి అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## గురుకులాల విద్యార్థులకు స్నానాలకు వేడి నీరు అందించాలి

**గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్**



**కరీంనగర్, నవంబర్ 26(నినాదం):**తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, జనరల్ గురుకులాల విద్యార్థులకు ఈ చలికాలంలో వెంటనే గురుకులాల సెక్రటరీలు ప్రిన్సిపాల్స్ లకు ఆదేశాలు ఇచ్చి పిల్లల స్థానాలకు వేడి నీరు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ, గురుకులాల పూర్వ విద్యార్థి మొగురం రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి , ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ఆయా గురుకులాలకు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి పిల్లల స్నానాలకు వేడి నీళ్లు అందించేలా చూడాలని కోరారు.చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున పిల్లలు గజ గజ వణుకు స్నానాలు చేసే పరిస్థితి ఉన్నందున వెంటనే ప్రభుత్వం స్పందించి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు

## న్యాయమూర్తులకు జాతీయ చిహ్నాం బహూకరించరిన న్యాయవాది దూడపాక శ్రీనివాస్



**జమ్మికుంట, నవంబర్ 26 (నినాదం):**జాతీయ న్యాయ దినోత్సవం, రాజ్యాంగ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మూడు సింహాల చిహ్నాంతో భారత రాజ్యాంగం లోగోతో కూడిన హుజురాబాద్ న్యాయమూర్తుల పేర్లతో ఎంబ్రాయిడరీ మెషిన్ పై వేసిన ఫోటో ఫ్రేమ్ జమ్మికుంట కొత్తపల్లికి చెందిన న్యాయవాది దూడపాక శ్రీనివాస్ కోర్టులో జడ్జి చాంబర్లో జ్ఞాపికగా అందజేశారు. ఆ జ్ఞాపిక అందజేసినందుకు గాను సీనియర్,జూనియర్ సివిల్ జడ్జీలు పి.బి. కిరణ్,పద్మ సాయి అడ్వకేట్ శ్రీనివాస్ ను అభినందించారు. జాతీయ చిహ్నాన్ని ఎంబ్రాయిడరీ మిషన్ ద్వారా బట్టపై డిజైన్ గా వేసి అందించడం గొప్ప అనుభూతిని కలిగించిందని న్యాయవాది శ్రీనివాస్ తెలిపారు. బార్ ఉపాధ్యక్షులు నూతాల శ్రీనివాస్,సూపరింటెండెంట్ గోపీనాథ్ సీనియర్ అడ్వకేట్లు వంగల పవన్, మొలుగూరి సదయ్య, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మొదలైన పంచాయతీ ఎన్నికల హడావిడి



**వెల్గటూర్, నవంబర్ 26(నినాదం):** దాదాపుగా రెండేళ్ల నిరీక్షణ తర్వాత ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది.దీంతో పల్లెల్లో అధికారం చేయించాలని ఉవ్విళ్లూరుతున్న ఆశావహుల ఆనందానికి అవధులు లేవు.నోటిఫికేషన్ జారీ చేయడంతో తమకు అనుకూలంగా ఉన్న సర్పంచ్ స్థానాల్లో పోటీకి ఉత్సాహవంతులు పోటీ కోసం అస్త్రశస్త్రాలు సంధించడానికి అన్ని రకాలుగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.పల్లెల్లో ఏ నలుగురు కలిసినా, చౌరస్తాల వద్ద,టీ కోట్లలో.. ఎక్కువగా స్థానిక ఎన్నికలే ముచ్చట్లే వినిపిస్తున్నాయి.సర్పంచ్ అభ్యర్థి ఎవరు,ఎంతమంది ఉంటున్నారు, ఎవరికి అనుకూలం,ఎవరికి ప్రతికూలం లాంటి ముచ్చట్లే ఎక్కువగా వినిపిస్తున్నాయి. మహిళా రిజర్వేషన్ల లో గ్రామాల్లో పేరున్న నాయకులు,తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు తమ అర్ధాంగులను పోటీలో దించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.కొన్ని గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు ఎవరనే విషయంపై కొంత స్పష్టత వచ్చినప్పటికీ.. మరికొన్ని ప్రాంతాల్లో ఒక్కో పార్టీ నుండి ఇద్దరు,ముగ్గురు బరిలో ఉండేందుకు పోటీ పడుతున్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీలతో సంబంధం లేకుండా జరుగుతాయనేది కేవలం కాగితాల పైనే ఉంటుంది.వాస్తవానికి పార్టీల మధ్య పోరుగానే ఎన్నికలు జరుగుతాయి. అభ్యర్థులను ఆయా పార్టీల పెద్ద నాయకులే నిర్ణయిస్తారనేది జగమెరిగిన సత్యం.పార్టీ అగ్ర నాయకులు నిర్ణయించిన అభ్యర్థికి స్థానిక నాయకులు విధిగా తమ మద్దతు తెలపాల్సి ఉంటుంది.గత కొన్నేళ్లుగా సర్పంచ్ కి పోటీ చేసేందుకు మానసికంగా సిద్ధమైన నాయకులు,అలక పాన్పు ఎక్కిన నాయకులు ఎంత మేరకు విధేయతగా పని చేస్తారో చూడాలి మరి.

# నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అంజన్ కుమార్

**పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం తీసుకున్న అంజన్ కుమార్**



**కరీంనగర్, నవంబర్ 26(నినాదం):** వైద్యుల అంజన్ కుమార్ నిజామాబాదులోని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బుధవారం రోజున నియామక పత్రాన్ని పొందినారు.అనంతరం మధ్యాహ్నం 12గం 30నిముషాలకు డిసిసి కార్యాలయంలో తనకు కేటాయించిన చాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అంజన్ కుమార్ పార్టీ శ్రేణుల సమక్షములో పదవీ బాధ్యతల స్వీకరణ పత్రంపై సంతకం చేసినారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్రంలోని 36 జిల్లాలకు నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ముఖ్యంగా నా ఎదు గుదలకు సహకరించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , మేడిపల్లి సత్యం , ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రతినిత్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులకు, ఇతర కార్పొరేషన్ చైర్మన్ లకు ముఖ్య నేతలకు, డిసిసి అధ్య క్షులు పదవి అభి ప్రాయ సేకర ణలో భాగంగా నాకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపే రునా కృతజ్ఞ తలు తెలియజేస్తూ, పాదాభి వందనాలు చేస్తున్నానని, కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యక ర్తలతో ఏకమై సమన్వయంతో పనిచేస్తానని అన్నారు.కార్యకర్త స్థాయి నుండి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష స్థాయి వరకు ఎదగడం అనేది కేవలం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమవు తుందని, ఈ నియామకంతో తమ భవిష్యత్తు పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మనోధైర్యం పెరిగిందని, బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ దళిత సామాజిక వర్గాలకు సమన్యాయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యచరణ ప్రారంభించిందని, అందరి సహకారంతో కరీంనగర్ నగరపాలక సంస్థలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని నాకు ఇంతటి గురుదర బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.పదవి బాధ్యతలు స్వీకరించిన వైద్యుల అంజన్ కుమార్ కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యనారాయణ గౌడ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, సిరాజ్ హుస్సేన్, మడుపు మోహన్, చర్ల పద్మ, బోనాల శ్రీనివాస్, లింగంపల్లి బాబు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, రోళ్ళ సతీష్, అబ్దుల్ రెహమాన్, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, సాయిని తిరుపతి, చారగొండ బుచ్చిరెడ్డి, సరిల్ల ప్రసాద్, మల్లికార్జున రాజేందర్, ఆకుల ప్రకాష్,గంట కళ్యాణి శ్రీనివాస్,పడిశెట్టి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చకచకా విద్యుత్ పనులు

**మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవతో**
**రూ 4.03 కోట్ల నిధులు మంజూరు**
**దశాబ్దాల ఇబ్బందికి స్వస్తి**







**నినాదం. ధర్మపురి ప్రతినిధి :** ధర్మపురి నియోజకవర్గప్రజల భద్రత, సౌకర్యాల కల్పనపై మంత్రి లక్ష్మణ్ కుమార్ అనుసరిస్తున్న విధివిధానాలపై "నినాదం" ప్రత్యేక కథనం. ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని 140 గ్రామాలతో పాటు ధర్మపురి పురపాలికలో దశాబ్దాలుగా నెలకొన్న విద్యుత్ సమస్యలపై రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టి సారించారు.140 గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి సర్వే చేపట్టి పక్కా ప్రణాళికలు రచించి అమలుపరిచే కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.గ్రామాలు మండల కేంద్రాలు అన్న భేదం లేక గతంలో ఎక్కడ చూసిన లోలెవల్ విద్యుత్ స్తంభాలు, లో ఓల్టేజ్ , కాలం చెల్లిన ట్రాన్స్ఫార్మర్లు వంటి ఎన్నో ఇబ్బందులు ఉండేవి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మంత్రి లక్ష్మణ్ కుమార్ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి తెరతీశారు. ఇందులో భాగంగా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె అంబేద్కర్ కాలనీలో ఇండ్ల పైనుండి వెళ్లుతున్న విద్యుత్ లైన్ల పునరుద్ధరణ పనుల కోసం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలో విద్యుత్ పరంగా నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి 4.03 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ప్రజల భద్రత, సౌకర్యాల కోసమే ప్రజాప్రభుత్వం పనిచేస్తుందన్న నమ్మకం ప్రజల్లో కలిగేలా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. 4.03 కోట్ల నిధులతో ధర్మపురి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఇళ్లపై నుండి వెళ్లే 33KV, 11KV,LT విద్యుత్ లైన్లను మార్చడం ,కొత్త స్తంభాలు,తీగలు వేయటం, లో ఓల్టేజ్ లేకుండా వ్యవసాయ రైతులకు ఇబ్బంది కలగకుండా కొత్త హెవీ లోడ్ ట్రాన్స్ఫార్మర్లు బిగించడం వంటి పనులు చేయనున్నారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో ఇదివరకే విద్యుత్ పనులు చేపట్టి ప్రధాన రహదారి పక్కన వేలాడే తీగలు తొలగించి నూతన స్తంభాలు తీగలను ఏర్పాటు చేశారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నుండి దేవుని ఉత్సవమూర్తుల సేవ తిరిగే ప్రధాన మాడవీధుల్లో, పక్కన గల చిన్న చిన్న వీధుల్లో త్రీఫేస్ విద్యుత్ కనెక్షన్లు కేటాయించారు. పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్న సమస్యల పరిష్కార దిశగా మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ధర్మపురి నుండి కమలాపూర్ గ్రామానికి వెళ్ళే రహదారిలో నూతన స్తంభాలు వేసి త్రీఫేస్ కనెక్షన్ ఇచ్చారు. ధర్మపురి పట్టణంలో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం ప్రతిపాదనలు పంపగా కొంతమొత్తం నిధులు మంజూరు అవడంతో అదనపు 33/11 సబ్ స్టేషన్ పనులు ప్రారంభించగా అవి పురోగమనంలో ఉన్నాయి.ఈ సబ్ స్టేషన్ పనులు పూర్తి ఐతే ధర్మపురి పట్టణంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవతో నిధులు మంజూరు అవటం, అధికారులు పనులు వేగవంతం చేయటం మూలాన దశాబ్దాల నాటి స్తంభాలు లైన్ల మార్పు , ఇతర విద్యుత్ పరికరాలు అమర్చడం ద్వారా గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా ప్రజల భద్రత, సౌకర్యం మరింత మెరుగు పడుతుందని ధర్మపురి పట్టణ -నియోజకవర్గ ప్రజలు ఆశాభావంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నినాదం
గురువారం, తెలంగాణ
27 నవంబర్ 2025
ninadam.in

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

## కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం






**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం):** జిల్లాలో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున అన్ని మండలాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి తో కలిసి ఎన్నికల నోడల్ అధికారులు, ఎంపీడీవోలు తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్ల ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా 1977 ఎన్నికల యాక్టు ప్రకారం మొదటి 24, 48, 72 గంటల్లో అమలు చేయాల్సిన నియమాలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.వనపర్తి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడుతల్లో నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో పెద్దమందడి, ఘనపూర్, గోపాల్ పేట, రేవల్లి, ఏదుల మండలాల్లోని 86 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు గాను గురువారం ఉదయం10 లోపు ఫార్మా1 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఆర్.ఒ కార్యాలయంతో పాటు సంబంధిత 87 గ్రామ పంచాయతీలలో అతికించాల్సి ఉంటుందని ఆదేశించారు.నవంబర్ 27న ఉదయం10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్లు వేసేందుకు చివరి తేదీ నవంబర్ 29న సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందన్నారు. నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, నామినేషన్లు తిరస్కరణకు గురైన వారు డిసెంబర్ 1న ఆర్డీఓ కార్యాలయంలో అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని, అభ్యర్థిత్వం ఉపసంహరణ డిసెంబర్ 3న మధ్యాహ్నం 3.00 గంటల లోపు ఉంటుందని, మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11న ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అదేరోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించడం జరుగుతుందని చెప్పారు.నామినేషన్లు క్లస్టర్ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మాత్రమే నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ప్రచారం నిర్వహించుకోవడానికి ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అవకాశం ఉంటుందని, లౌడ్ స్పీకర్లు మాత్రం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.లౌడ్ స్పీకర్లు, ఇతర సభలు సమావేశాలకు అభ్యర్థులు తహసిల్దార్ నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని, మొదటి విడత ఎన్నికలు నిర్వహించే 780 పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ లు ముందుగానే పరిశీలించి వాటిలో కనీస మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ రోజు నుంచే ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలను ఏర్పాటు చేసి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. అధికారులు చాలా జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వహించాలని, లేని పక్షంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ డి.సునీత రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 4 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఈరోజు నుంచే నిఘా పెట్టడం జరిగిందని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.ఎస్.టి బృందాల్లో అనుభవజ్ఞులైన పోలీస్ అధికారులను నియమించినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రంలో వంద మీటర్ల లోపు ఎవరిని అనుమతించబడదని, నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు మరో ఇద్దరు మాత్రమే ఆర్.ఓ కార్యాలయంలో వెళ్లేందుకు అనుమతి ఉంటుందన్నారు. పోలింగ్ రోజున సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి పోలీస్ భద్రత చేయడం జరుగుతుందని, ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిపిఓ తరుణ్ చక్రవర్తి, అందరూ నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**మహాముత్తారం, నవంబర్ 26(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పీక కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బారత రాజ్యాంగ దినోత్సవం ఒక చరిత్రాత్మకమైన ఘడియ అని, నవంబర్ 26 భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజుగా స్మరించుకోవడం జరుగుతుందని. రాజ్యాంగ దినోత్సవం దేశానికి దిక్సూచి చూపిన రోజ అని పలువురు వివరించారు. ఈ వేడుకల్లో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు లింగమళ్ళ సడవలి రావ్, మండల అధ్యక్షులు రామగిరి రాజు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య సలహాదారు గంధం రాజేష్ మండల ప్రధాన కార్యదర్శి లింగమల్ల శంకర్, భూతం మధుకర్, ఉపాధ్యక్షులు పంగ సురేష్, కార్యదర్శి రెవెల్లి లక్ష్మణ్, కోశాధికారి వేల్పుల రావణ్, కార్యవర్గ సభ్యులు రామిళ్ల సురేష్, పోడెం దామోదర్, తాళ్లపల్లి లక్ష్మణ్, పంగ సురేందర్, పుట్టల పోచయ్య, రమేష్, ఉదయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## రాజ్యాంగంతోనే ప్రతిపౌరుడికి సమానహక్కులు

### కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప గ్రంథమని, రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ విలువలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి, భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మొదటి విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 ఉదయం 10.30 గంటల లోపు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్లు ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29 వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30న నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1న అప్పీళ్లు, 2న డిస్పోజల్, 3న ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్లు స్వీకరణకు 25 మంది 25 రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. మొదటి విడతలో 4 మండలాల్లోని 82 గ్రామపంచాయతీల పరిధిలోని 712 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారి విధులు చాలా కీలకమని ఎన్నికలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విదులపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి , డిపిఓ శ్రీలత ఎంపీడీవోలు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి నూతన ఎస్పీని కలిసిన రాచాల




**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం):** వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సునీత రెడ్డి ని వనపర్తిలోని ఆమె కార్యాలయంలో బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, బీచుపల్లి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావుకు జాతీయస్థాయిలో అవార్డు అభినందనీయం

### నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి



**మిర్యాలగూడ నవంబర్ 26 (నినాదం):** మిర్యాలగూడ వాసి ఫోటో జర్నలిస్ట్ పుట్ల నాగేశ్వరరావుకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం అరుదైన గౌరవమని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తన స్వగృహంలో, పుట్ల నాగేశ్వరరావును శాలువా, పూలదండ, మెమోంటోలతో సన్మానించారు. జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన కృషికి తగిన గుర్తింపు అభించినట్లు అయిందని, ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన నగదు రివార్డ్ కొరకు సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ అవార్డుతో నాగేశ్వరరావుకు మరింత భాధ్యత పెరిందని భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేసి మరెన్నో అవార్డులు పొందాలని కోరారు.

# సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకనిఘా



**నూతనకల్, నవంబర్ 25 (నినాదం):** సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున బుధవారం రోజు సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్,ఎస్సై నాగరాజు మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో ఎన్నికల పోలింగ్ బూతులను పరిశీలించారు.మండల పరిధిలోని మిర్యాల,చిల్పకుంట్ల,నూతనకల్, తాళ్లసింగారం గ్రామ పరిస్థితులను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఎన్నికల నియమావళి పట్ల పౌరుల ప్రవర్తన పట్ల అవగాహన కల్పించారు.డీఎస్పీ ప్రసన్న మాట్లాడుతూ ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్య సమాజంలో పండుగలు నిర్వహించుకునే కార్యక్రమము అని ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని ఎలాంటి గొడవలు విభేదాలు పెట్టుకోకుండా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని కోరారు.

## ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్స్‌పై అవగాహన సదస్సు



**మహబూబాబాద్ నవంబర్ 26 (నినాదం):** బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ రఘుపతి అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం5వ తరగతి నుండి 8 వ తరగతి S C విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతున్న ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ 5వ తరగతి నుండి 8వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న S C బాలురకు సంవత్సరానికి 1000/- బాలికలకు 1500 /- మరియు 9 వ తరగతి మరియు 10 వ తరగతి ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు డేస్కాలర్లకు 3500 /- హాస్టలర్స్ కు 7000 /- రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని. ఈ స్కీమ్ కి సంబంధించిన అర్హతలు 1. ఆదాయం ధృవీకరణ పత్రం 5 నుండి 8 తరగతుల వారికి 2,00,000/- మరియు 9 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 2,50,000 /- ఆదాయం లోపు ఉండవలెనని 2. ఆధార్ కార్డు 3. కుల ధ్రువీకరణ పత్రం 4. బ్యాంక్ అకౌంట్.ఈ ధ్రువపత్రములతో విద్యార్థులు చదువుతున్న స్కూలుకు కేటాయించిన లాగిన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ప్రత్యేక అధికారి తెలిపారు. ఇతర వివరములకు %ట్టీజుఽ:వశ్రీఖఅస్త్రుఅఖ జుఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% సందర్శించవలెనని అన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమలపై జిల్లా వైద్యాధికారి సమీక్ష




**మహబూబాబాద్, నవంబర్ 26(నినాదం):** బుధవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ గూగుల్ మీట్ ద్వారా జిల్లా పరిధిలో పని చేస్తున్న మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, నర్సింగ్ అధికారులు, సబ్ సెంటర్ సిబ్బంది తో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆరోగ్య విభాగం అమలు చేస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, లక్ష్యసాధన, సేవల నాణ్యత పై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ తల్లి–శిశు ఆరోగ్య సంరక్షణ,టీకాకరణ,క్షయ నియంత్రణ,%చీజణ% కార్యక్రమం, ఆర్‌బిఎస్‌కే, యన్ సి వి బి డి సి తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలని, సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో సాదారణ ప్రసవాలా పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవం వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిపించాలని, ఇందుకోరకై జిల్లాలో బయ్యారం, కొత్తగూడ, గూడూర్, డోర్నకల్, తొర్రూర్, దంతాలపల్లి, నెల్లికుదురు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాదారణ ప్రసవాల ప్రోత్సాహక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంధి పైన తెల్పిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గర్భిణీలను తరలించి ప్రసవాలను చేయించాలని, గర్భిణి ల ప్రసవ%శీ% కోసం అంచనా వేసిన తేదీ పట్టికలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సిబ్బంది వద్ద వుండాలని అన్నారు. అన్ని PHCలు లక్ష్య సాధనలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.లక్ష్యాలను చేరుకోలేక పనితీరు బలహీనంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు హెచ్చరికలు జారీ చేశారు. భవిష్యత్తులో పని తీరు లోపిస్తే కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు చేరేలా ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, సేవల నాణ్యత పెంపుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. డేటా నమోదులో ఖచ్చితత, ఫీల్డ్ విజిట్‌లు, సేవల అందుబాటు విషయంలో జాప్యం లేకుండా కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, సూపర్ వైజర్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరో ఆడబిడ్డకు నగదు డిపాజిట్...



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో నూతన సంవత్సరం కానుకగా గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే మన ఊరు మహాలక్ష్మి కార్యక్రమం లో భాగంగా ఎంతోకొంత నగదును ఆడబిడ్డ తల్లిదండ్రుల తల్లి పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు... గ్రామస్తులు. దానిలో భాగంగా గురువారం మూడవ ఆడబిడ వద్దెబోయిన గోపి- లక్ష్మి ప్రసన్న కుమార్తె వద్దెబోయిన శ్రీ ఆయన్శిక 89,450 రూపాయలుపోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ను అంగన్వాడి సూపర్వైజర్ రజిని అందజేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ... గొండ్రియల గ్రామంలో ఆడపిల్లగా పుట్టటం అదృష్టంగా భావించి, ఆడపిల్లకు మంచి భవిష్యత్తును అందజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం నిజంగా అభినందనీయమన్నారు. పాపకు తల్లిదండ్రుల ఆశీర్వాదంతో పాటు గ్రామం మొత్తం ఆశీర్వదించడం చాలా గొప్ప పరిణామాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మా ఊరు మహాలక్ష్మి వాలంటీర్లు, మరియు గ్రామ పెద్దలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# పైప్‌లైన్ లీకేజీలతో బురదమయంగా రోడ్డు

## ఇబ్బందులు పడుతున్న రైతులు

## పట్టించుకోని అధికారులు



**మల్హర్, నవంబర్ 26 (నినాదం):** మండలంలోని మానేరు నది నుండి వల్లెంకుంట వరకు ఉన్న మంచినీటి పైప్ లైన్ కి బారీ స్థాయిలో లీకేజి లతో ఏర్పడటం తో నీరు వృథాగా రోడ్ పైకి చేరడంతో మానేరు నుండి వల్లెంకుంట వరకు గల మట్టి రోడ్ బురద మయంగా మారడంతో స్థానికులు ,రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లీకేజి వాటర్ రోడ్ పైకి చేరడంతో రోడ్ మొత్తం కనీసం నడవడానికి వీలు లేకుండా మారింది అని , వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళే ట్రాక్టర్ లు బురద రోడ్ లో దిగబడి పోతున్నాయి అని వరి కోతల సమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్ లైన్ లీకేజి ల వల్ల తాగు నీరు సైతం కలుషితం అవుతుంది అని ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్ లైన్‌కి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

# పేకాటకు బానిసై దొంగతనాలు

## 3 తులాల బంగారం రికవరీ





**మిర్యాలగూడ నవంబర్ 24(నినాదం):** పేకాటకు బానిస కావడంతో మహిళల మెడలో బంగారు గొలుసు లాక్కెల్లిన చైన్ స్నాచింగ్ దొంగని అలవాటు పడుతున్నట్లు రాజశేఖర్ రాజు తెలిపారు .బుధవారం మిర్యాలగూడ డీ ఎస్పీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వెల్లడించిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మందడి వినోద్ తాగుడు పేకాట ఆడుతూ జల్సాలకు అలవాటు పడి అప్పులు చేశాడు. అప్పులు ఇచ్చిన వారి వత్తిడి పెరగడంతో అప్పులు తీర్చేందుకు దొంగ తనాలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నాడు.ఈ నెల 14న మిర్యాలగూడలోని బంగారుగడ్డ కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను బైక్ పై అనుసరించి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కొని వెళ్ళాడు. దొంగిలించిన బంగారాన్ని హుజూర్ నగర్ కి చెందిన తన స్నేహితురాలు షేక్ నజ్మా కి ఇవ్వగా ఆమె శ్రీ రాం ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి రూ. 2లక్షల 30 వేలు లోన్ తీసుకొచ్చింది. ఆ సొమ్ములో 80 వేలు అప్పులు తీర్చి మిగతాది పేకాట లో నష్ట పోయాడు.అయితే మళ్ళీ దొంగతనం చేసేందుకు బుధవారం మిర్యాలగూడ కి వచ్చిన వినోద్ వాహనాన్ని పోలీసులు రౌండ్ దగ్గర నిలిపి విచారించగా పారి పోయందుకు యత్నించగా అదుపులోకి తీసుకొని విచారించగ నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. వినోద్ వద్ద నుంచి 3తులాల 2గ్రాముల బంగారం సెల్ ఫోన్ బైక్ స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆతని స్నేహితురాలు నజ్మా ని అదుపులోకి తీసుకొని కోర్టు కు రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు. కేసు చేదనలో ప్రతిభ చాటిన సీఐ సోమనర్సయ్య, ఎస్సై రాంబాబు, ఏ ఎస్సై చంద్రయ్య, స్వర్ణ, అక్బర్, లక్ష్మయ్య, రామకృష్ణ లను డీ ఎస్పీ అభినందించారు.

# బాల్య దశలోనే క్రమశిక్షణ పెంపొందించాలి



**చింతపల్లి, నవంబర్ 26 (నినాదం):** బాల్య దశలోనే ఉపాధ్యాయులు విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించడానికి కృషి చేయాలని స్థానిక ఎస్ ఐ. ముత్యాల రామ్మూర్తి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రకారుడు, కవి, సంకినేని జీవ చిత్రలేఖనంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు అందించిన బహుమతులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులను ప్రధానంగా క్రమశిక్షణ పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. చిన్నారులలో చిత్రలేఖనం పట్ల ఆసక్తి పెరిగేలా పోటీలు నిర్వహించడం పట్ల కళాకారుడు జీవను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కంచర్ల బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్ , జగన్ ,జోత్స్న , బుచ్చి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుగులోతు కిషన్ నాయక్



**వరంగల్, నవంబర్ 26 ( నినాదం):** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీడబ్ల్యూజేయు) రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాదులోని గిరిజన విద్యుత్ భవన్ లో కోర్ కమిటీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గుగులోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నియమించినందుకు గాను యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో అల్ ఇండియా బంజార సేవా సంఘం నేషనల్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి తిలావత్ అమర్ సింగ్ , టీడబ్ల్యూజేయు రాష్ట్ర అధ్యక్షుడు బాధవత్ బాలాజీ నాయక్ ,గౌరవ అధ్యక్షుడు లావుడ్య రామునాయక్ , వర్కింగ్ ప్రెసిడెంట్ తేజావత్ రవినాయక్ ,రాష్ట్ర మహిళ కన్వీనర్ కళ్యాణి నాయక్ , ప్రధానకార్యదర్శి భీముడు నాయక్ ,కోశాధికారి గుగులోతు హుస్సేన్ నాయక్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 26(నినాదం):** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా మొదటి విడత మండలాలు అయిన లింగాపూర్, సిర్పూర్-యు, జైనూర్, కెరమెరి, వాంకిడి మండలాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జిల్లాలోని తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎస్.ఐ.లు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాల సభ్యులతో నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో 5 మండలాలలో గల సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కొరకు 27 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి నామినేషన్ స్వీకరణ కేంద్రానికి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారి ఉంటారని తెలిపారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 10.30 గంటలకు ముందే ఫారం 1 నోటీసు, ఫోటో ఓటర్ల జాబితా, స్థానాల వివరాలను నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ప్రదర్శించాలని తెలిపారు. ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. నామినేషన్ పరిశీలన, తుది అభ్యర్థుల జాబితా, గుర్తుల కేటాయింపు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. స్టాటిస్టిక్, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మూడు విడతల ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, వివాదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేజ్ - 1 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి

**భక్తి శ్రద్ధలతో సుబ్రహ్మణ్య స్వామికి పూజలు**



**మంథని టౌన్ నవంబర్ 26 (నినాదం):** సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా బుధవారం మంథని పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సుబ్రహ్మణ్య స్వామి దర్శించుకునేందుకు ఉదయం నుండే శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్మించిన సుబ్రహ్మణ్య స్వామి ఆలయం భక్తులతో సందడి నెలకొంది. తెల్లవారు. జామునుండే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. సుబ్రహ్మణ్య స్వామిని ఆరాధిస్తే జ్ఞానం, తేజస్సు, పాపకర్మల నుండి విముక్తి కలుగుతుందని ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో వర్ధిల్లుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు



**మంథని టౌన్ నవంబర్ 26 (నినాదం):** మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోనున్నారు. షష్టి తిథి నుండి పౌర్ణమి వరకు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు హెూమగుండం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు 9 రోజుల పాటు ప్రత్యేకంగా భజన కార్యక్రమం నిర్వహిస్తారు. పట్టణంలోని అన్ని వాడల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా పట్టణం లోని పురవీధుల గుండా నవరాత్రుల చివరి రోజున శ్రీ దత్తాత్రేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తారు. నవరాత్రి ఉత్సవాల అనంతరం అష్టమి తిథి రోజు అనగా దేవి వ్రత కార్యక్రమం నిర్వహిస్తా మని ఆలయ పూజారి కొల్లారపు వెంకట రాజం తెలిపారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలి

**సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా**



**గోదావరిఖని, నవంబరు25 (నినాదం):** దేశంలోని కార్మికులను కట్టు బానిసలుగా మార్చేలా, పెద్ద కంపెనీలకు పూర్తి అధికారం ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోయే నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆర్.జీ.వన్ జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ధర్నా నిర్వహించారు. అనంతరం నాయకులు ఎస్.ఓ. టు.జి.ఎం. వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలు యూనియన్ నాయకులు హెచ్.ఎం.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్?అహ్మద్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, ఎస్‌జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు జీ.రాములు, టిఎన్‌టియూసీ నాయకుడు దామోదర్?రెడ్డి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు కే.విశ్వనాథ్ మాట్లాడుతూ..కొత్త చట్టాలు కార్మిక వర్గానికి రక్షణ కవచం కాకుండా, హక్కులను దెబ్బతీసేలా ఉన్నాయని, పెద్ద కంపెనీలకు అనుకూలంగా వీటిని తీసుకు వచ్చారని విమర్శించారు. అనేక సంవత్సరాల పోరాటంతో సంపాదించుకున్న కార్మిక హక్కులను ప్రభుత్వం ఒక్క రోజులో కాలరాస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాలు 8 గంటల పనిదినం కోసం పోరాడుతుంటే, ప్రభుత్వం 12 గంటల పని చేయించేలా నిబంధనలు పెడుతుండటం కార్మిక వర్గాన్ని రెచ్చగొట్టే చర్య అని పేర్కొన్నారు. ఇకనైనా కేంద్రం కార్మిక ప్రయోజనాలను గుర్తించి నాలుగు చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మిక వర్గాన్ని ఏకం చేసి భారీ పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ధర్నాలో ఐక్య వేదిక నాయకులు సారయ్య, దావూ రమేష్, ఈ.నరేష్, రత్న కుమార్, కొండి శ్రీనివాస్, గుండేటి మల్లేశం, ఎం.కొమరయ్య, ఎస్.ప్రసాద్, రామచందర్, రాయపోచం, సంతోష్, మల్లేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రిలో భారత రాజ్యాంగ దినోత్సవం

**రాజ్యాంగ విలువలను ఆచరించాలి**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 26(నినాదం):** గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్‌లో బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయశాఖ అతిథుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తులు విద్యార్థులకు భారత రాజ్యాంగం ప్రాముఖ్యత, న్యాయవ్యవస్థ పాత్ర,పౌరుల హక్కులు,బాధ్యతలు గురించి ప్రేరణాత్మక సందేశాలు అందించారు. జాతీయ రాజ్యాంగ దినోతవం సందర్భంగా రాజ్యాంగ విలువలను ఆచరించాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా కుంచాల సునీత,ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, కుంచం స్వప్న రాణి,అదనపు జిల్లా జడ్జి విచ్చేశారు. అదేవిధంగా ఎన్. శ్రీనివాస్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,కె.శ్రీధర్,లోక్ అదాలత్ సభ్యులు, అలాగే న్యాయవాదులు ఝాన్సీ,జె.హనుమాన్ సింగ్,శరత్,బర్ల రమేష్,గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరస్పాండెంట్ రజని దేవి,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాస రచన పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు అమృత వర్షిణి 9వ తరగతి,ఆదిబా అంజుమ్9వ తరగతి,సాయి తనీష్ 8వ తరగతి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్,వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే వెంటనే క్షమాపణ చెప్పాలి

**జిల్లా కేంద్రంలోనే కోర్టు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి**



**పెద్దపల్లి. ప్రతినిధి, నవంబర్26(నినాదం) :** స్థానిక ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కేంద్రంలో బుధవారం బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, సభ్యుడు మామిడిపల్లి శరత్ మాట్లాడుతూ, జిల్లాకేంద్రంలోనే అందరికీ అందుబాటులో ఉండేవిధంగా జిల్లా కోర్టును నిర్మించాలన్నారు. కొంతమంది వ్యక్తులు తమవ్యక్తిగత స్వార్థం కోసం రాఘవాపూర్ గుట్టలవద్దకు తరలించాలని చూస్తున్నారని, వారి ఆటలు కొనసాగనివ్వమని స్పష్టం చేశారు. న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఎమ్మెల్యే వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా బైక్ ర్యాలీ అమర్ నగర్, మెయిన్ రోడ్, జెండా, కమాన్ చౌరస్తామీదుగా కలెక్టరేటుకు చేరుకుంది. అనంతరం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసనలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్, బొంకూరి శంకర్, రెడ్డి శంకర్, రెడ్డి నర్సింగం, మేరుగు కుమారస్వామి, ఆసరి రమేష్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతి సింగ్, ఎండి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్26.(నినాదం):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని అధికారులకు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కులను కాపాడే మహత్తర పత్రంగా నిలిచిందన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగం మార్గదర్శకమని పేర్కొన్నారు. పౌరులందరూ రాజ్యాంగంలో ప్రతిపాదించిన మౌలిక హక్కులు, కర్తవ్యాలు తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఉద్యోగి రాజ్యాంగ విలువలను పాటిస్తూ పారదర్శకత, నిబద్ధతతో పనిచేస్తేనే మంచి పాలన సాధ్యమ వుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా నిర్మించేందుకు ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం





**గోదావరిఖని, నవంబరు26 (నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కోరు కంతి చందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజ నరసయ్య, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పులి మోహన్, హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ బి.రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ బొంకూరి మధు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షత వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు దేశానికి రాజ్యాంగాన్ని అందించి సమానత్వం, న్యా యం, స్వేచ్ఛ సూత్రాలను స్థాపించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్ని వర్గాలకు రక్షణ కల్పిస్తోందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కూడా ఆర్టికల్ 3 ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు ఇరుగురాల కిష్టయ్య, ఆకునూరి బాల అంకుష్, గద్దల శశి భూషణ్, బొచ్చు శంకర్, శనిగరపు పోచయ్య, మహంకాళి శంకర్, మాలెం మధు, బొట్ల స్వామి, బూడిద మహేందర్, పంజా అశోక్, గొర్రె నర్సింగరావు, యాసర్ల చిరంజీవి, పుల్లూరి మహేందర్, పొన్నగంటి రాజనర్సు, దాసరి రామస్వామి, పోగుల రంగయ్య, ఇండిపెల్లి రవీంద్ర, పెగడపల్లి నారాయణ, బూడిద సమ్మయ్య, మేకల సురేష్, పానుగంటి రాజలింగం, బాదేవెంకటేశం, దొమ్మటి శేఖర్, కలువల మహేందర్, జిలకర రామస్వామి, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు శ్రీకాంత్, కనుక గణేష్, మహిళా నాయకురాళ్లు ఇరుగురాల భాగ్యలక్ష్మి, దేవ భారతి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తి సాధన

# దిశగా అడుగులు వేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**
**413 ఆర్టికల్స్,13 షెడ్యూల్‌లతో రాజ్యాంగం**
**రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 26(నినాదం):** రాజ్యాంగ స్ఫూర్తి సాధన దిశగా మనమంతా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. 76వ రాజ్యాంగ దినోత్సవమును పురస్కరించుకొని బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగానికి సంబంధించిన ప్రతిజ్ఞను అందరితో కలెక్టర్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి డాక్టర్. బీఆర్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగం అందించారని అన్నారు. ప్రస్తుతం మన రాజ్యాంగంలో 413 ఆర్టికల్స్,13 షెడ్యులు ఉన్నాయని అన్నారు. బ్రిటీష్ వారు 200 కు పైగా సంవత్సరాలు మనల్ని పాలించిన తరువాత మనకు స్వాతంత్ర్యం లభించిందని, మన రాజ్యాంగం రచించడానికి కమిటీ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాల పాటు చర్చించి 1949 నవంబర్ 26న తుది రాజ్యాంగం ఆమోదించబడిందని తెలిపారు. 2015 సంవత్సరం నుంచి రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటున్నామని, దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారని, రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాశ్ .కలెక్టరేట్ సిబ్బంది,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడల్లో కరీంనగర్ బాలురు 3 విద్యార్థికి 3వ స్థానం

**అభినందించిన ప్రిన్సిపల్ పోరండ్ల చంద్రమోహన్**




**సుల్తానాబాద్, నవంబర్ 26(నినాదం):** సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి గ్రామ శివారు లోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బా లురు 3లో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎ మ్ సుశాంత్ యాదాద్రి భువనగిరి జిల్లా పంతం గిలో జరిగిన ఎస్.జి. ఎఫ్ అండర్ 17 రాష్ట్ర స్థా యి ఖో ఖో పోటీలో కరీంనగర్ జిల్లా టీం తరుపున పాల్గొని రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం పొందాడని పాఠశాల ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ తెలి పారు. కరీంనగర్ బాలురు 3 పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలలో కూడా అత్యు త్తమ శిక్షణ అందజేస్తు న్నామని తెలియజేసారు. ఈ సందర్భం గా విద్యార్థి సుశాంత్ ను , పీడీ అశో క్, పి ఈ టీ మమత లను ప్రిన్సిపాల్ ఉపాధ్యా యులు అభినందించారు.

ఆక్రమణలకు గురవుతున్న భీమన్న

# గుట్టను ముదిరాజుల కేటాయించాలి

**రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 26.(నినాదం):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని భీమన్న గుట్ట భూ ఆక్రమణలకు గురవుతుందని జిల్లాలోని ముదిరాజులు ఆర్డీవో కార్యాలయం ముందర సేవ్ భీమన్న గుట్ట అని శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బుధవారం రోజు ముదిరాజులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 2వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ముదిరాజ్ కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ సమీపంలో గల దాదాపు 63 ఎకరాల భీమన్న గుట్ట ప్రాంతం భూ అక్రమణాలకు గురవుతుందని పేర్కొన్నారు. కొన్ని వందల సంవత్సరాలుగా కొలుస్తున్న ముదిరాజుల ఆరాధ్య దైవం భీమన్న దేవుడికి కొలిచే ప్రాంతం, పండ్ల తోటల పెంపకంతో తమ జీవనాధారంగా ఉన్న భీమన్నగుట్ట ప్రాంత%శీ% భూ కబ్జా గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో హైకోర్టు ఉత్తర్వుల ద్వారా ముదిరాజ్ కులస్తులకు కొన్ని ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. అధికారులకు పాలకులకు విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవడంతో కొందరు వ్యక్తులు భూ కబ్జాలు చేశారని ఆరోపించారు. ముదిరాజులకు కేటాయించిన కొన్ని ఎకరాల భీమన్నగుట్ట స్థలాన్ని తమకు కేటాయించాలని అధికారులకు కోరారు. అధికారులు పట్టించుకోకపోవడంతో వీమల గుట్ట ప్రాంతాన్ని భూకబ్జా చేస్తున్నారని అన్నారు. తమకు కేటాయించిన భూమిని ముదిరాజులకు ఇప్పించాలని జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నామని అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని జిల్లా ముదిరాజులు అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు, జిల్లాలోని ముదిరాజులు, మహిళలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతి ఎన్నికల్లో బహుజనులకు అన్యాయం

**జాతీయ బిసి జాతీయ కోఆర్డినేటర్ స్వామీవివేక్ పటేల్**




**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 26(నినాదం) :** గ్రామపంచాయతి ఎన్నికలకు ఎన్నికల్లో రిజర్వేషన్ల కేటాయింపులో బీసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని బిసి జాతీయ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఆకులస్వామీ వివేక్ పటేల్ మండిపడ్డారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో సామాజిక బిసి ఉద్యమకారుడు కోమటిపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆకుల స్వామీవివేక్ పటేల్ మాట్లాడుతూ,42శాతం నుండి 22శాతానికి తగ్గించడమే కాకుండా, 17శాతం కూడా అమలు చేయడంలేదని ఆరోపించారు. 12,728 స్థానాలకుగాను బిసిలకు కేవలం 2,178 స్థానాలు మాత్రమే కేటాయించి దాదాపు 2,500 స్థానాలను బిసిలకు దక్కకుండా చేశారని ఆగ్రహ వ్యక్తంచేశారు. ఎస్సి, ఎస్టి రిజర్వేషన్ల కంటే కూడా బిసిలకు తక్కువ కేటాయింపు జరపడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బి.సి.ల పట్ల చూపెడుతున్న కపటప్రేమ బహిర్గతం అయ్యిందన్న ఆయన,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి కొంకటి శ్రీనివాస్, బి.సి సంఘర్షణ సమితి నాయకులు బూర్ల ధనుంజయనేత,జిల్లా కోఆర్డినేటర్ నాగులమల్యాల చారి, సామాజిక బిసి ఉద్యమకారుడు భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా క్రికెటర్‌తో కలిసిన కాంగ్రెస్ నాయకులు




**చెన్నూర్ నవంబర్ 24 (నినాదం) :** చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మోహమ్మద్ ఇబ్రహీం షరీఫ్ హైదరాబాద్ లో ప్రముఖ భారత క్రికెట్ స్టార్ ప్లేయర్ తెలంగాణ తేజం తిలక్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజులలో క్రీడాలో ముందుకు సాగి తెలంగాణ కు మంచి పేరు తేవాలని స్టార్ ప్లేయర్ తెలంగాణ తేజ తిలక్ వర్మను కోరారు.

పోలీస్ కళాబృందంచే..

# సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు

**ఎస్సై వేణుగోపాల్**




**సుల్తానాబాద్, నవంబర్ 26(నినాదం):** శ్రీవాణి జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలలో రామ గుండం కమిషనరేట్ కళాబృందం వారిచే ఏర్పా టుచేసిన డ్రగ్స్, షీ టీం,100 డయల్,సైబర్ క్రైమ్, మొదలైన వాటిపై అవగాహన సదస్సు ఆట పాట లతో ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుల్తానాబాద్ ఎస్సై వేణుగోపాల్ హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు డ్రగ్స్ సైబర్ క్రైమ్ మొ దలైన వాటి పట్ల అప్రమత్తంగా ఉండి అలాంటివి ఎక్కడ కనబడ్డా 100 కు డయల్ చేయాలని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో తన పాటలతో వి ద్యార్థులను ఉత్తేజపరిచిన హెడ్ కానిస్టేబుల్ శ్రీని వాస్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్ర మాల వల్ల విద్యార్థులు తమకు సమాజంలో ఏ ర్పడే కష్టాలు ఇబ్బందుల పట్ల ఏ విధంగా అప్రమ త్తంగా ఉండాలో తెలియజే శారు. ఈ కార్యక్రమం లో శ్రీ వాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపా ల్ బాలు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థు లు పాల్గొన్నారు.



# సమాన అవకాశాలు దక్కడం రాజ్యాంగం కల్పించిన గొప్పతనం

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం):** దేశంలో అన్ని వర్గాల వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతతో కలిసి రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అందరూ ఫలాలు అందుకుంటున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏ వో భాను ప్రకాష్, డిపిఆర్ఓ సీతారాం నాయక్, డిఆర్డిఓ ఉమాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు



# నీలకంఠేశ్వర్ ఆలయంలో టీపీసీసీ చీఫ్ పూజలు

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం):** నిజామాబాద్ నగరంలోని కంఠే శ్వర్ సమీపంలోని నీలకంఠేశ్వర్ ఆలయంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం పరిసరాల్లో ఆయన పర్యటించి ఆలయ వైభవం, అభివృద్ధి వివరాలను అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు అర్చకులు టీపీసీసీ చీఫ్‌కి ఆలయ అర్చకులు, దేవాలయాదికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు మహేష్ కుమార్ గౌడ్ ను సత్కారించారు.

# సిసి రెడ్డి పాఠశాలతో నాకు విడదీయలేని అనుబంధం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**కోదాడ నవంబర్ 26 (నినాదం):** కోదాడ పట్టణంలోని సిసి రెడ్డి పాఠశాలతో నాకు విడదీయలేని అనుబంధం ఉందని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు.. సిసి రెడ్డి కాన్వెంట్ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూవిద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి కూడా క్రీడలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు

"వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని క్రీడా పోటీల్లో నియమ నిబంధనల ప్రకారం పాల్గొనడం వల్ల పరస్పర అవగాహన పెరుగుతుంది. పోటీ భావనతో పాటు జట్టు భావన, సహచర్యం, శాసనం వంటి లక్షణాలు స్వయంగా అలవడతాయి. ఇవన్నీ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయి. క్రీడలు విద్య పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గించి, సంపూర్ణ వికాసానికి దోహదపడతాయి" అని అన్నారు. సిసి రెడ్డి కాన్వెంట్ విద్యారంగంలో అర్థ శతాబ్దం పూర్తి చేసుకుని ఈ ప్రాంతంలో అనేక మంచి విద్యార్థులను తీర్చిదిద్దిందని మంత్రి అభినందించారు. విద్యతో పాటు సహవిద్యా కార్యక్రమాలు, క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే ఈ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆయన ప్రశంసించారు. స్వర్ణోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా మహోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను అద్భుతంగా ప్రతిబింబించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ "50 ఏళ్ల ప్రయాణంలో మా పాఠశాల ఎన్నో విజయాలను సాధించింది. భవిష్యత్తులో విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను, శ్రేష్ఠమైన సౌకర్యాలను అందించడానికి కృషి చేస్తాం" అని అన్నారు. ఈ వేడుకలకు స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఎన్నికల్లో శాంతిభద్రతలకు ఎలాంటి రాజీ ఉండదు





## జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 26 (నినాదం):** ఎన్నికల శాంతి భద్రతలో ఎలాంటి రాజీ ఉండదని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి చెప్పారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల నేపథ్యంలో బుధవారం జిల్లా ఎస్పీ సునీత రెడ్డి పెద్దమందడి, ఖిల్లా ఘనపూర్ మండలాల్లో ఉన్న మండల పరిషత్ కార్యాలయాలను, పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ రిసీవింగ్ సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పవిత్రమైనదని, దాన్ని భంగం పెట్టే ప్రయత్నం చేసే ఎవరైనా వ్యక్తి, గుంపు లేదా ఏవైనా రాజకీయ మూలకాలు ఎంత పెద్దవారైనా తక్షణం కఠిన చర్యలు తప్పవని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పూర్తిస్థాయి పోలీసు బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకున్నామని, సెన్సిటివ్, హైసెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సమయంలో బెదిరింపులు, డబ్బు, మద్యం పంపిణీ, అనైతిక ప్రలోభాలు, బలవంతపు ప్రచారం వంటి కార్యకలాపాలు గమనించిన వెంటనే దయచేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల భద్రత, ఎన్నికల శాంతి, చట్టపరమైన క్రమం మూడు అంశాలపై ఎలాంటి రాజీ లేదని, ప్రజలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో నామినేట్ అవ్వాలని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడి, ఎలాంటి జోక్యం సహించమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ నాయక్, కొత్తకోట సిఐ రాంబాబు, పెద్దమందడి ఎస్సై శివకుమార్, ఘనపూర్ ఎస్సై వెంకటేష్, డిసిఆర్బిఎస్సై తిరుపతిరెడ్డి, పెద్దమందడి ఎంపీడీవో పరిణత, ఘనపూర్ ఎంపీడీవో విజసింహారెడ్డి తదితరులు ఉన్నారు.



# దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియో జకవర్గం గండిమైసమ్మలోని తెలంగాణ భవన్‌లో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతంపై మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్ష తన నిర్వహించిన సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌తో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణా రావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ ఇం చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరై దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణపై నాయ కులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షత తొలగాలంటే కేవలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే మార్గమని గుర్తించి తెలంగాణ రాష్ట్ర సాధనకై బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన 29, నవంబర్ 2009 రోజు "దీక్షా దివాస్" అని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న "దీక్షా దివాస్" ప్రాముఖ్యతను నాయకులు, కార్యకర్తలు నేటి తరానికి తెలియ జేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది ఎవరి బిక్షో కాదని, అమరవీరుల త్యాగం, కేసీఆర్ మొక్కవోని దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా, జీహెచ్ ఎంసీకి చెందిన ప్రజా ప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకు రాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# రామ్‌ను లవ్ యూ అనేసిన భాగ్యశ్రీ

ఇక రెండ్రోజుల క్రితం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రా కింగ్ తాలూకా మ్యూజిక్ కాన్సర్ట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. రామ్‌పై ప్రశంసల వర్షం కురిపించింది. మీరు కింగ్ ఆఫ్ హార్ట్స్... ఐ లవ్ యూ అంటూ అందరిముందు ఓపెన్ అయ్యింది. దాంతో భాగ్యశ్రీ - రామ్‌ల మధ్య ఏదో జరుగుతుందని జనాలు ఫిక్స్ అయ్యారు. ఇంత జరుగుతున్నా రామ్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం కూడా అనేక అనుమానాలకు తావిచ్చింది. తాజాగా భాగ్యశ్రీ భోర్సేతో ప్రేమాయణంపై రామ్ పోతినేని స్పందించారు. ఆంధ్రా కింగ్ తాలూకా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఛానెల్‌తో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 16 ఏళ్లకే కెరీర్ ప్రారంభించారు, చాలామంది హీరోయిన్స్‌తో వర్క్ చేశారు. ఇప్పటి వరకు మీ గురించి ఒక్క రూమర్ లేదు.. కానీ ఈ ఫిల్మ్‌కు ఎందుకో రూమర్స్ బయటికొచ్చాయని ఓ విలేకరి ప్రశ్నించారు. దీనికి రామ్ స్పందిస్తూ.. ఈ సినిమాకు పాట రాసినప్పటి నుంచి ఇది స్టార్ట్ అయ్యింది. లేకపోతే ఎందుకు స్టార్ట్ అవుతుంది. ఇప్పటి వరకు పాట రాయలేదు, ఫస్ట్ టైం పాట రాశా. ఈ సాంగ్ రాసేసరికి హీరోయిన్ ఎంపిక కూడా జరగలేదని రామ్ తెలిపారు. దాంతో భాగ్యశ్రీ భోర్సేతో తాను డేటింగ్ చేస్తున్నట్లుగా వస్తున్న ఊహాగానాలకు రామ్ పోతినేని చెక్ పెట్టినట్లయ్యింది. కాగా కెరీర్‌లో చాలా మంది హీరోయిన్లతో వర్క్ చేసినప్పటికీ రామ్ గురించి పెద్దగా ఎలాంటి రూమర్స్ రాలేదు. అలాంటిది భాగ్యశ్రీ భోర్సేతో ఆయన డేటింగ్ చేస్తున్నాడంటూ వార్తలు రావడం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. దీనికి కారణాలు లేకపోలేదు. రామ్, భాగ్యశ్రీలు పోస్ట్ చేసిన ఫోటోలు, వీడియోలలో బ్యాక్‌గ్రౌండ్, వస్తువులు ఒకేలా ఉండటంతో వీరిద్దరి మధ్య ఏదో జరుగుతుందన్న రూమర్స్‌కు బలం చేకూరేలా చేశాయి. ఇక ఎన్నడూ లేని విధంగా రామ్ పోతినేని రచయితా మారి ఈ సినిమా కోసం ఓ సాంగ్ కూడా రాశాడు. ఇది భాగ్యశ్రీని ఉద్దేశించి రాసినదేనని గాసిప్స్ వైరల్ అయ్యాయి.

# ఆస్కార్ రేసులో మహావతార్ నరసింహా!

సినీ ప్రపంచంలో సంచలనాన్ని రేపిన యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహా' విడుదలైన సమయంలో,భారత్‌లో యానిమేషన్ సినిమాలు పెద్దగా ఆదరణ పొందవని భావన ఉండేది. అయితే ఆ అంచనాలను పూర్తిగా తారుమారు చేస్తూ ఈ చిత్రం అద్భుతమైన విజయాన్ని అందుకుంది. అశ్విన్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీని హొంబలే సంస్థ సుమారు రూ.40 కోట్ల బడ్జెట్‌తో నిర్మించింది. థియేటర్లకు వచ్చిన వెంటనే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా, దేశవ్యాప్తంగా భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీర్ఘకాలిక ప్రదర్శనలో రూ.325 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అనేక రికార్డులను తిరగరాసింది. ఇప్పటికే తనదైన మార్క్ వేసుకున్న 'మహావతార్ నరసింహా' ఇప్పుడు మరో అరుదైన ఘనతను అందుకుంది ు అదే ఆస్కార్ రేసులో ప్రవేశించడం.



ఇటీవల ప్రకటించిన ఆస్కార్ ప్రాథమిక జాబితాలో ఈ చిత్రానికి స్థానం దక్కింది. యానిమేషన్ విభాగంలో మొత్తం 35 చిత్రాలు నామినేషన్ కోసం పోటీపడుతున్నాయి. ఆ జాబితాలో 'మహావతార్ నరసింహా' కూడా ఉండటం గర్వకారణం. ఈ 35 చిత్రాల్లోంచి ఒక్కటిని అధికారిక నామినేషన్ కోసం ఎంపిక చేస్తారు. ఆ ఎంపికలో 'మహావతార్' నిలిస్తే, ఇండియా నుంచి ఆస్కార్ నామినేషన్‌కు ఎంపికైన తొలి యానిమేషన్ చిత్రం అనే చరిత్ర సృష్టిస్తుంది. అంతేకాక, నామినేషన్ దశను దాటితే, అవార్డు అందుకునే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఫ్యాన్స్‌కు బాలయ్య 'డబుల్' ట్రీట్..

NINADAM CINEMA

బాలకృష్ణ ప్రస్తుతం హిట్ కాంబినేషన్ ను రిపీట్ చేస్తున్నాడు. తనకు ఇప్పటికే తనకు సింహా, లెజెండ్, అఖండ వంటి హిట్స్ ఇచ్చిన దర్శకుడు బోయపాటి శ్రీనుతో నాల్గోసారి 'అఖండ 2 తాండవం' సినిమాతో పలకరించబోతున్నాడు. ఈ సినిమా డిసెంబర్ 5న ప్యాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ, భోజ్ పురి, అవధ్ భాషల్లో విడుదల కాబోతుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ అఖండ 2 తాండవం పై అంచనాలు పెంచేశాయి. ఈ సినిమా తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీలో భారీ బిజినెస్ చేసినట్టు సమాచారం. అంతేకాదు బాలకృష్ణ కెరీర్ లో తొలి ప్యాన్ ఇండియా చిత్రం ఇదే కావడం గమనార్హం. ఓ హీరో సినిమా 65 యేళ్ల వయసులో ప్యాన్ ఇండియా లెవల్లో విడుదల కావడం అనేది మాములు విషయం కాదు. రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, మోహన్ లాల్ తర్వాత ఈ ఏజ్ లో ప్యాన్ ఇండియా వ్యాప్తంగా తన సినిమాను విడుదల చేసిన సీనియర్ హీరోగా బాలయ్య రికార్డులకు ఎక్కాడు. తాజాగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేస్తోన్న చిత్రంలో చారిత్రక పాత్రలో కనువిందు చేయబోతున్నాడు. ఈ మూవీలో బాలకృష్ణ మరోసారి డ్యూయల్ రోల్లో చేయబోతున్నట్టు తెలుస్తుంది. ఇద్దరు రాజులు కత్తితో పట్టుకున్న ఫోటో ను విడుదల చేశారు. వీరిసింహారెడ్డి తర్వాత మరోసారి గోపీచంద్ మలినేనితో మరోసారి



డ్యూయల్ రోల్ ఫార్ములాతోనే ఆడియన్స్ ముందుకు రాబోతున్నాడు. ఇక బాలయ్య, బోయపాటి శ్రీను విషయానికొస్తే.. వీళ్ల కాంబినేషన్ లో వచ్చిన అన్ని సినిమాల్లో బాలకృష్ణ డ్యూయల్ రోల్స్ చేయడం విశేషం.



# ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం

ప్రముఖ నటి సమంత, మహిళలపై ఆన్‌లైన్‌లో పెరుగుతున్న వేధింపులను ఎదుర్కోవడానికి ముందుకు వచ్చారు. ఈ లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'యూఎన్ విమెన్ ఇండియా'తో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. మహిళలపై డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న హింసను నివారించేందుకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకూ జరగనున్న 16 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు సమంత ఇప్పటికే తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా తన 37 మిలియన్ల అనుచరులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను వెల్లడించారు. "సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, డీప్ ఫేక్ చిత్రాలు వంటి అనేక రూపాల్లో మహిళలు దాడులకు గురవుతున్నారు. గతంలో ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ ప్రపంచానికి మారాయి. ఇవి మనసును దెబ్బతీసేలా, ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా ఉంటాయి," అని సమంత భావోద్వేగంతో తెలిపారు. తాను కూడా ఇలాంటి పరిస్థితులను పలుమార్లు ఎదుర్కొన్నానని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళల్లో ఆన్‌లైన్ హింసపై అవగాహన పెంపొందించడం అని సమంత వివరించారు.



# చిన్న సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది

అఖిల్ రాజ్, తేజస్వినీ ప్రధాన జంటగా నటించిన 'రాజు వెడ్స్ రాంబాయి' విడుదలైన వెంటనే ప్రేక్షకుల ప్రేమను సంపాదించి, థియేటర్లలో విజయవంతంగా దూసుకుపోతోంది. హృదయాన్ని హత్తుకునే ప్రేమకథగా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు అందుకుంటోంది. మొదటి రోజు నుంచే మంచి ఓపెనింగ్స్ నమోదవడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దృఢమైన స్థాయి సాధించింది. తాజాగా బయటకు వచ్చిన వసూళ్ల సమాచారం ప్రకారం, ఈ సినిమా మొదటి మూడ్రోజుల్లో రూ. 7.28 కోట్లు గ్రాస్ రాబట్టింది. ప్రత్యేకత ఏమిటంటే రోజు రోజుకు కలెక్షన్లు పెరుగుతూ వస్తుండటం. తొలి రోజు కంటే రెండో రోజు, రెండో రోజు కంటే మూడో రోజు కలెక్షన్లు మరింత మెరుగ్గా రావడం చిత్ర విజయాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. డా. నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ భారీగా థియేటర్లలో విడుదల చేశారు. ఈ చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్వినీ రావ్‌తో పాటు శివాజి రాజా, చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి, కవిత శ్రీరంగం తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787